శ్రీ

నాచికేతోపాఖ్యానము.

15/5

మిక్కిలి మల్లికార్జునకవి.

1325/12495

ICE OF THE REGISTRAR OF BOOKS
8 OCT 1926
MADRAS

ప్రకాశకులు

వాడ్రేవు వేంకటరత్నము పంతులుగారు.

వెల రు 0-10-0 లు.

17

15
57

శ్రీరామ.

గోదావరిడిస్ట్రిక్టులో చేరిన రామచంద్రపురము తాలూకాలోని
పసలపూడి నివాసులైన శ్రీమదాంధ్రకేవుకుల సలిసీవనీ
హేళియగు చలమయామాత్యమాళి నిదేశంబునఁ
దత్పుత్త్రుండగు వేంకటరాయసూరివర్యుని
కృతిపతిగా నేర్పరించి

మిక్కిలి మల్లికార్జున కవివరేంసునిచే

రచియింపంబడిన

నాచికేతోపాఖ్యానము

అను నీప్రబంధము

కృతినాయకునిపౌత్త్రుండగు

వేంకటరత్నసచివు

యనుమతంబునన్

రెండవ కూర్పు

పిఠాపురము

OFFICE OF THE REGISTRAR OF
8 OCT 1926
MADRAS

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాలయందు
మ॥రా॥శ్రీ నడకుదుటి వీరరాజుపంతులుగారిచే
లేఖకపరిమాదజనితదోషంబులు లేకుండఁగఁ
బరిష్కరింపంబడి ముద్రింపంబడినది.

1926 సం॥

15/57

పీఠిక.

వివేకౌదార్యప్రాభవసౌశీల్యాదిగుణంబుల కాలవాలము లై తామరతంపరగ నిరంతరాభివృద్ధిం గాంచుచుండు నమూత్యవంశములలో వాడ్రేవు (వాడరేవు) వారివంశ మొక్కటియై యలరారుచున్నది. ఈవంశమున నమితకీర్తిశాలు లగు ప్రభువులు, శ్రీమంతులు, మంత్రులు, రాజకీయోద్యోగులు మొదలగుమహాపురుషు లనేకులు గలరు. వారిలో నేతద్గ్రంథమునకు నాయకుఁడైన వేంకటరాయఁడుగారి జ్యేష్ఠపుత్రుఁడును, నేతత్కావ్యప్రకాశకుఁడును, కీర్తిశేషుఁడును నగు వేంకటాచలపతిగా రొకరు. ఈయనకు ‘చలమయ్య’ అను నామాంతరము గలదు. (‘చలమయ్య’ యనియే సంతకము చేయుచుండెడివారు.) ఈయనజన్మస్థానము గోదావరీమండమునలోని రామచంద్రిపురము తాలూకా దుప్పలపూఁడిగ్రామము. ఈయన బాల్యమున సామాన్యపాఠశాలలోనే విద్యాభివృద్ధి నొందించుకొని ప్రాయము వచ్చినపిమ్మట తత్సమీపమున నున్న ‘వసలపూఁడి’ యను గ్రామమునకుఁ గరణమై రాజకార్య నిర్వహణాదివ్యాపారములయందు మిక్కిలి నేర్పరి యను ప్రఖ్యాతిని బొందుచుండెను. కొంతకాల మైనతరువాత నీయన మామగారును, అక్కాలమున సుప్రసిద్ధలౌకికజ్ఞానసంపన్నుఁ

షను, పిఠికాపురసంస్థానముఖ్యమంత్రియు నగు కూచిమంచి గోపాలకృష్ణమంత్రిగారి ప్రేరణమువలన నీయనకు ' కోలంక వీరవరము ' ఎస్టేట్ల జమీందారుగారియొద్ద మంత్రిపదవి లభించెను. ఈపరీక్షాకాలి తనయున్నతపదమును గమంగము సమర్థతతో బరిపాలించెను. అనేకులు మహారాజు లీతనిసామర్థ్యమును మెచ్చుకొనుచుండిరి. సమున్నతసుందరాకారుండగు నీశేముషీమంతుని రాజకార్యనిర్వహణపారీణ్యమును గాంచినవారు, ' ఆకారమునకుఁ దుల్యమైనపరీక్ష ' అని భావించుచుండిరి. ఈతనిపరిభువర్యుఁడీతని కీపదవి నొసగినప్పుడే పిఠికాపురమున నివాసయోగ్యమగు స్థలమునుగూడ దయచేసెను. నాఁటినుండియు నీతనివంశమువారు పిఠికాపురమునఁ నివసించుచున్నారు.

కొంతకాలమిట్లు జరిగినతరువాత చలమయ్యగారికి పిఠికాపురసంస్థానపరిధానమంత్రిత్వము సంప్రాప్తించెను. ఈ గొప్పపదవి నీతఁడు మిక్కిలినేర్పుతో సమర్థించెను. అనంతరము విశాఖపట్టణమండలములోని సాలూరుసంస్థానమునకుఁ గూడ మంత్రియై గొంతకాలముండి శరీరమున కనారోగ్యము గలుగఁగా మరల స్వస్థాన మగు పిఠికాపురమును జేరి క్రీ.శ. 1893వ సంవత్సరమున ననఁగాఁ దనసలువదియేడవయేఁట ఇహలోకమునఁ గీర్తిశరీరముతోపాటు భౌతికశరీరమును విడిచి

యీమహాత్ముడు పరలోకమున కేగెను. ఈయన పరాభవ సంవత్సరము (1846) న జనియించెను.

చలమయ్యగారు నిరన్నప్రదాత. ఈయన తానెంత యున్నతపదమునం దున్నను పండితజనవిధేయుడై భాషాభిమానియై సంగీతసాహిత్యప్రియుడై యుండెను. ఈచలమయ్యగారిపుత్త్రులలో జ్యేష్ఠులగు వేంకటరావుగారును, ద్వితీయపుత్త్రులగు వేంకటరత్నముగారును శ్రీమంతులై యమితప్రభావసంపన్నులై సత్సంతానము గలిగి పీఠికాపురమున వర్ధిల్లుచున్నారు. కృతినాయకుడు మొదలుగ నిప్పటివఱకు నలరారుచున్న వీరివంశావళి యీపొత్తమున వేఱొకచో నచ్చొత్తింపఁబడియున్నది.

నాచికేతూపాఖ్యానము.

ఉపనిషత్ప్రోక్తమై, సనాతనమార్గప్రబోధకమై పితృభక్తిప్రకాశకమై, విచిత్రకథావిలసితమై, హృదయరంజకమై యొప్పుచుండు నాచికేతుమహాముని దివ్యచరిత్రమును కృతినాయకుని జనకుఁడగు వాడరేవు చలమయ్యామాత్యుని యనుమతి ననుసరించి మిక్కిలి మల్లికార్జునకవి యీయాంధ్రపద్యకావ్యముగా రచియించెను. ఇక్కథ నాంధ్రకవు లిద్దఱుమగ్గురు దెలుఁగునకుఁ దెచ్చియుండిరి. శ్రీనాథమహాకవి బావమఱఁది యగు దగ్గుపల్లి దుగ్గనకవి వారిలో నొక్కఁడు. చందలూరి చిక్కయ్యకవి మఱి యొక్కఁడు. వీరుగాక యీధునికకవి వేఱొకఁడు గలఁడు.

మల్లికార్జునకవి పోలిఱుండై నవిద్వత్కవి. ఈతనికవిత్వ
ము పర్వతశృంగనిస్సరన్నిష్ఝరప్రవాహముం బోలి ధారాశుద్ధి
గలిగి మనోహరమై విలసిల్లుచుండును. ఈతఁ డింకను గొన్ని
గ్రంథములను రచియించి వన్నెకెక్కెను. పండితతిలక మగు
మిక్కిలి దుర్గయ్యశాస్త్రులవా రీతనిపుత్త్రుఁడే. గోదావరీమండ
లములోని పెద్దాడ గ్రామము వీరి నివాసస్థలము. ఈతఁడును,
అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి, వెలివెల సోమకవి, మాడభూషి
నరసింహాచార్యకవి మొదలగువారును సమకాలికులు.

ఈగ్రంథములోని ఛందోవ్యాకరణాది ప్రయోగము
లచ్చటచ్చట నాదికవులమతమునకుఁ గొంచెము భిన్నములుగా
నున్నను, తరువాతికవుల ప్రయోగముల నవి యనుసరించియే
యున్నవి. అయినను,

"అన విని కాలుఁ డిట్లను సురర్షివరా!" (గద్యం పు.
కడపటి రెండవపంక్తి.)

"అరయఁగ సకలదేవర్షిభూసు..." (గద్యాది పు.
మొదటి రెండవపంక్తి.)

అను నూతనప్రయోగ మీగ్రంథమునఁ గానవచ్చు
చున్నది. లక్షణగ్రంథములయందు దీని కాధారము గానరా
లేదు. కాని, ఋకారగుణమైన 'అర్' అనుదానిలోని 'అకా
రమున' కికవి విశ్రామమునుసంధించి తనప్రయోగస్వాతం
త్ర్యమును జూపె నని తోఁచుచున్నది.

సనాతనధర్మప్రతిపాదకమును, ఉపనిషత్ప్రోక్తమును, నీతిప్రబోధకమును నగు నిక్కావ్యకథ విశ్వసనీయమే కాని యిందున్న దివ్యమహిమల స్వభావాస్వభావములనుగూర్చిన విషయములుమాత్రము చర్చనీయములుగావు. విధి సంఘటనమువూత్ర మవిలంఘనీయ మని యిందున్న యితివృత్తము దెలుపుచున్నది. మఱియు నాచికేతుమహర్షి పితాజ్ఞా పరిపాలనము శ్రీరామచంద్రుని చారిత్రమును మఱపించుచున్నది. రాజకుమారి యగు చంద్రమతి పాతివ్రత్యమహిమ మసదృశము.

ఈగ్రంథమునం గల నరకలోకవర్ణనము దుష్టాత్ముల హృదయములకు భయంకరమై కలుషమార్గములనుండి వారలను మరలింప సమర్థమై యొప్పారుచున్నది.

ఈనాచికేతూపాఖ్యానమును పరిపర్థమున నేత తృతినాయకుని జ్యేష్ఠపుత్రులైన వాడరేవు చలమయ్యగారు (క్రీ. శ. 1876) ముద్రింపించి తమపితృభక్తి నెఱపి లోకోపకారముంగావించియున్నారు. భాషాభిమానులును, చలమయ్యగారి ద్వితీయపుత్రులును, ఔదార్యాదిసద్గుణవిభూషితులును, శ్రీమంతులును నగు వేంకటరత్నము పంతులుగారి రెండవకూర్పును ముద్రింపించి తమపితృభక్తిని వెల్లడించి నిజవంశమునకు వన్నెను గూర్చిరి. పరమేశ్వరుఁడు వీరికి నితోధికైశ్వర్యాభివృద్ధియు, చిరాయువును గూర్చి రక్షించుఁగాక!

ఈగ్రంథము పూర్వముద్రణమునఁ గానవచ్చిన (లేఖన ముద్రణపరిమాదజనితము లైన) ఛందోవ్యాకరణాదిదోషము లను యథామతిని సవరించి మామిత్రు లగు వేంకటరత్నము పంతులుగారియెడల నాకుం గల యాదరము నీలీతిని వెల్లడించి నాఁడను. ఇందు నాయజ్ఞానమునఁ గలిగిన దోషము లింక నెవ్వియైన నున్నచో విజ్ఞులు క్షమింతు రని వేఁడుచున్నాను.


పిఠాపురము.
25-9-1926.

ఇట్లు విబుధవిధేయుఁడు,
న డ కు ది వీ ర రా జు.

☞ ఈగ్రంథమునం గల "అంతర్ముఖపత్రిము" (Inner Title page) వెనుకటిదాని ననుసరించియే వ్రాయఁబడినది.

ప్ర కా శ కుఁ డు.

కృతిపతి తరువాతి వంశవృక్షము



మౌద్గల్యగోత్రము.

8 OCT 1926
MADRAS

శ్రీవేంకటరమణసహాయః.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

నాచికేతోపాఖ్యానము.

ప్రథమాశ్వాసము.

అవతారిక.

శ్రీరామారమణాది సర్వసుమన♦శ్శ్రీగ్రోల్లసత్సువర్ణకో
టీరస్థాపిత పద్మరాగమణివా♦టీకాంతినీరాజిత
శ్రీరాజీవపదద్వయుం డగకుమా♦రీభర్త రక్షించు ల
క్ష్మీరమ్యాత్మనివాడ రేవుకులజున్♦శ్రీవేంకటామాత్యునిన్.

ఉ. శంకరుఁడొక్కనాఁడు నిజ♦సౌధములోన నితంబవస్త్రమున్
గొంకకలాగ సిగ్గుతమి♦గూడొక్కనఁగొంగొకచేతఁబూని యే
వంకకుఁ బోయినం గనెడు♦పంచముఖుం గని లజ్జఁజెందు న
ప్పంకజగంధి పార్వతి కృ♦పానిధి వేంకటరావుఁ బ్రోవుతన్.

ఉ. శ్రీవనజాయతాక్షి కముఁ♦జెల్వగు నీయమృతంపుబావియా
మోవియొసంగి యార్పు తను♦భూపరితాపమటంచువేఁడుల

ఱిమ్మవరుఁ డీవుతన్ గుణవి♦శిష్టతనూజధనంబు భూరివా
డేర్చివుకులాబ్ధిపాంసురమ♦రీచికి వేంకటరాయమంత్రికిన్.

గీ. పద్మవై రిసహోదరి ♦ పద్మపాణి
పద్మమున వసియించిన ♦ పద్మగంధి
పద్మ వేంకటరాయని ♦ పద్మమునను
నిలిచి కరుణార్ద్రిదృష్టి మ♦న్నించుఁగాత.

చ. సనకసనందనాదిమునీ♦సంఘము గొల్వఁగ వారిజాసనం[బెం
బునఁగొలువుండి నిండుముద♦ముంగడుఁజెందుచులోకసృష్టిఁ
బెనయ రచించుజాణ దివి♦జేశుఁడు వేంకటరాయమంత్రిచం
ద్రునకు నిరామయంబగున♦నూనచిరాయువొసంగుఁగావుతన్.

సీ. జంభారిమదకుంభి♦కుంభసన్నిభకుచ
కుంభ యేయుత్పల్ల♦కువలయాక్షి
సర్వసుపర్వసు♦పర్వచంద్రాననా
సేవ్య యేవికచరా♦జీవగంధి
రమ్యబింబాధర♦రక్తిమవిజితప్ర
వాళ యేరాజమ♦రాళయాన
శారదనీరద♦హారనీహారగౌ
రాకార యేపూర్ణ♦మాబ్జవదన

యమ్మహావాణి చారునీ♦లాంబుదాభ
వేణి కళ్యాణి సైకత♦శ్రోణి మంజు

వాణి వేంకటరాయజి♦హ్వాగ్రీసీమ
నింపు దళుకొత్తఁగా వసి♦యించుఁగాత.

ఉ. పంకజసంభవాదిసుర♦వర్గము లెవ్వనిఁ బూజఁజేసి ని
శ్శంకమనస్కులై సఫల♦సర్వమనోరథసిద్ధు లైరొ యా
శంకరసూతి విఘ్నఘన♦సామజకేసరి సత్కృపాబ్ధియై
వేంకటరాయసత్కృతికి♦విఘ్నములందొలఁగించుఁగావుత.

సీ. ఎవ్వనిసత్కృతి ♦ యించుక పఠియించు
వారల కిహపర♦ఫలము లొసఁగు
నెవ్వనికృతిఁ బఠి♦యించువారలకు ధ
ర్మార్థధర్మవిజ్ఞాన ♦ మవనిఁ గలుగు
నెవనికావ్యత్రీయం ♦ బెలమిఁ బఠింప శ
బ్దాపశబ్దజ్ఞాన ♦ మతిశయిల్లు
నెవ్వనికృతిఁ బఠి♦యింపంగ మృదుశబ్ద
సరసకవిత్వంబు ♦ సంఘటించు

నట్టిశ్రీశారదానుగ్రీ♦హానులబ్ధ
సరసకవితారఘురీధురం♦ధరులఁ బూర్వ
కవులఁ బ్రీచేతసవ్యాస♦కాళిదాస
భోజులఁ దలంతు మానసాం♦భోజమందు.

గీ. ఘనులు మెచ్చఁగ లోకోప♦కారలీల
భారతపురాణము త్రీలింగ♦భాషచే ఁ

చించినట్టిమహాకవి♦శ్రేష్ఠు నన్న
పార్యఁ దిక్కనయజ్ఞ నే ♦ సభినుతింతు.

ఉ. పాకటలీలచే సుకవి♦రాజులవాక్కుల వేడ్కసేతురే
కాక ధరిత్రి నెవ్వరును ♦ గాకవివాక్యము లిచ్చగింతురే
కాకవిరావము ల్వినుట♦కై మతి గల్గునె సన్మరందధా
రాకరధోరణీశుకవి♦రాజిరవంబులు విన్నవారికిన్.

వ. ఇవ్విధంబున నిష్టదేవతాప్రార్థనంబును, సుకవిజననమస్కా
రంబునుం, గుకవిజనతిరస్కారంబునుం గావించి నే నొక్క
ప్రబంధంబు నిర్మింపం దలంచి యున్నసమయంబున.

సీ. ఎవనివిగ్రహకాంతి ♦ యినశశిపావక
తేజంబులకు బహు♦దీప్తి నొసఁగు
నెవ్వనివరరూప ♦ మిందిరాసుందరీ
తనయలావణ్యంబుఁ ♦ దరలఁజేయు
నెవ్వనిసత్కీర్తి ♦ యిందేభదరచంద్ర
చంద్రికాసాంద్రమై ♦ జగతిఁ బరగు
నెవ్వనియౌదార్య ♦ మిలను రాధాసుత
కల్పభూజఖ్యాతి♦గరిమ నణఁచు
నతఁడు రాజాధిరాజసం♦స్తుతమహాప్ర
తాపదీపితుఁ డరిజన♦తాపకారి
యధికతరవాడరేవువం♦శాబ్ధిహేళి
మహితగుణపాళి చెల్మయా♦మాత్యమౌళి.

వ. మఱియు నిరుపమగుణగణాకీర్ణాంతదశదిశాంగనాపయోధర
ఫాలపరిదేశ విరాజమానహార సిందూరాయమాణపుండరీక
భవాండజరాజ హరిహయకృపీటజపాంసుపాండురారుణకీర్తి
పరితాపవంతుండును, బాదయుగానమన్నిసకలసామంతుండు
ను, సామదానభేదాది నానోపాయకృతకర్షకనిశ్శేష కరగ్రి
హణపూరితభూవరార్థాపిత దర్శివ్యసముచ్చయ ప్రేషణకుతూ
హలాయమాన మానవనాథకృతబహుమానసకలవ్యావహా
రికసార్వభౌముండును, దీనజనపరిసారితాక్షీణదాక్షిణ్యకటా
క్షుండును, దానధారావర్ధితవిబుధకవివాగ్రితచాతకథారాథ
రుండును, వార్ధిగంభీరుండును, శ్రీమద్వంశదేశిక పరిబోధా
నందతీర్థగురుస్వామి భజనానులబ్ధశాశ్వతైశ్వర్యధారేయుం
డును, ధర్మగుణపాండవేయుండును, వితరణరాధేయుండును,
శ్రీవాడరేవుకుల కలశాంభోరాశి రాకాచందుండును నగ్ర
చెలమయామాత్య సురేందుండు విబుధకవిగురుపరివేష్టిత
యై సుధర్మ ననుకరించుసుధర్మసభయం దత్యంతవిభవసాం
దుండై.

సీ. తర్కాదిసకలశా♦స్త్రప్రవీణులయిన
యుత్తమవిద్వాంసు♦లొక్కవంక
గద్యపద్యాత్మక♦కావ్యప్రబంధంబు
లొనరించు కవిరాజు♦లొక్కవంక

నఖలపుకాణేతి♦హాసంబులను జెప్ప
నోపుపౌరాణికు ♦ లొక్కవంక
మెఱుఁగుఁదీగెలభంగి ♦ మెఱయుమేనులు గల
చక్కనిసామాన్య ♦ లొక్కవంక

లెక్కయిడరానిగాయకు ♦ లొక్కవంకఁ
బెక్కులగు వందిమాగధు ♦ లొక్కవంకఁ
గొలుచుచుండంగఁ గుశలియై ♦ కొలువుఁదీర్చె
విబుధపరివృతుఁ డగుదేవ♦విభుఁడువోలె.

గీ. కొలువు దీరిచి సత్కవి♦కులవరేణ్యు
శారదానుగ్రహకటాక్ష ♦ సారలబ్ధ
సరసకవితాధురీధురం♦ధరుని రామ
పాదసరసీరుహధ్యాన♦పరుని నన్ను.

క. పిలిపించి యిట్టు లనియెను
సలలిత మగుశబ్దనిచయ♦చాతురి గలవా
క్కుల నిరుపమానయై యిం
పలరును నీకవిత మల్లి♦కార్జునసుకవీ !

గీ. ధరణి నారామ భూసుర♦స్థాపనాది
షట్క మొక్కసుకృతికిని ♦ సాటిరాదు
వానికిని విశ్వవిఖ్యాతి ♦ వచ్చుఁగానఁ
గృతియె ముఖ్యంబు సప్తసం♦తతులలోన.

క. కావున నీ వొకసత్కృతి
మావేంకటరావుపేర ♦ మధురవచశ్శ్రీ
భావానుమోదమతివై
కావింపు మటంచుఁ దెల్పె ♦ ఘనులు నుతింపన్.

క. అని తెల్పి వీటికాధన
కనకాంబరభూషణాది♦కము గానుకగా
ననువుగ నొసఁగినఁ గైకొని
ఘనహర్షాంభోధివీచి♦కామగ్నుఁడనై.

క. కృతిపతివంశజులను స
న్మతి వర్ణించెదను మౌని ♦ మౌద్గల్యుఁ డనన్
జితపంచేంద్రియుఁ డతినియ
మితఫలమూలాశనుండు ♦ మేదిని నొప్పన్.

క. ఆమునివంశంబున శో
భామహనీయపరితాప♦భానుఁడు విలస
త్సోమాంఘ్రిభక్తియుక్తుఁడు
సోమాస్యుఁడు సోమమంత్రి ♦ శోభిల్లెఁ గనున్.

సీ. ఎవ్వనియూదార్య♦వృత్తి సంతతమును
విబుధసంఘంబుల ♦ వేడ్కఁ బెనుచు
నెవ్వనిసత్కళ ♦ లివ్వసుధాస్థలి
నిర్మలస్ఫూర్తులై ♦ నివ్వటిల్లు

నెవ్వనితాజత్వ ♦ మెల్లలోకములకుఁ
జల్లనై తమమెల్ల ♦ సంహరించు
నేనయశీలున ♦ దీనజన్మత్వంబు
గువలయపిీయలీలఁ ♦ గొమరుమిగులు

నెవఁడు బుధవత్సలతఁ దాల్చి ♦ యేపుమీఱు
నతఁడు దనసోమనామధే ♦ యంబు సార్థ
కంబయి తనర్ప విశ్వవి♦ఖ్యాతిఁ గాంచె
మహితగుణహారి సోమయా♦మాత్యశౌరి.

ఉ. సోముఁడు భూరికీర్తిజిత ♦ సోముఁడు భాస్వదగణ్యసద్గుణ
స్తోముఁడు నిత్యకర్మపరి♦తోషితసోముఁడు భాస్కరోజ్జ్వల
ద్ధాముఁడు పుణ్యకర్మఫల♦ధాముఁడు పంకజలోచనామణీ
కాముఁడు వాడరేవుకుల♦కాండభవాహిమధాముఁడెన్నఁగన్.

గీ. మున్న సోమునంకు దాఁ బుర♦ములను గూల్చి
యధికదక్షాధ్వరధ్వంసి ♦ యయ్యె నహహా
యనుచుఁ బురములు నేలి ద♦క్షాధ్వరములఁ
బ్రేమఁ గావించె వాడ్రేవు ♦ సోమమంత్రి.

గీ. సోమమంత్రికి నిరువురు ♦ సుతులు గల్గి
రిందుమౌళికి గణపతి ♦ స్కందు లట్ల
వార లురుమోదకప్రియా♦వార్యశౌర్య
లగుచుఁ బ్రబలిరి లింగశా♦జాహ్వీయముల.

గీ. వార లిరువురలో నుష్ణ♦భానుతేజుఁ
డమితధైర్యరమామహి♦మాదిరాజు
భోగసురరాజు విద్యల♦భోజరాజు
సాంగరతిరాజు భువిఁ బెద♦లింగరాజు.

గీ. నలినకైరవసఖ నయ♦సత్త్వమునను
రాజశేఖరవిబుధవ♦రత్త్వమునను
లింగనామంబు సార్థమై ♦ చెంగలింప
రాజిలె ధరిత్రిఁ బెదలింగ♦రాజమంత్రి.

క. ఆతని కనుసంభవుఁడై
భూతలవిఖ్యాతదాన♦మున ఖేచరరా
ధాతనయకల్పభూజ
ఖ్యాతిని జినలింగరాజు ♦ గాంచె ధరిత్రిన్.

క. పెదలింగరాజసచివున
కుదయించిరి సుతులు నల్వ ♦ రుద్యల్లీలా
స్పదు లుడయభానుతేజులు
సదయులు మృగరాజతుల్య♦శౌర్యావార్యుల్.

క. కొండనమంత్రి జగన్నా
థుండును మారొక్కండరాజు ♦ భూతసమస్తా
ఘుం డగుపర్వతచయను ల
ఖండగుణులు మంత్రివరులు ♦ గరుణాభరణుల్.

ఉ. కొండనమంత్రికిర్తిరుచి ♦ కుండలిరాజ విరాజితేందిరా
దండతుషారహారవర ♦ దండసుపుస్తకవల్లకీకరా
జ్జాండజకాండకాండశర ♦ దంబుదపాంసురమై పయోజజా
తాండమునిండియుండెను మ ♦ హాకవిసత్తమవర్ణనీయమై.

సీ. దశరథరాముఁడై ♦ ధాత్రీస్థలిని బుణ్య
జనవధ గావించి ♦ ఘనతమెఱసె
భార్గవరాముఁడై ♦ పరమసాధ్వీమణి
జననిని గూల్చె ను ♦ త్సాహలీల
శ్రీకృష్ణమూర్తియై ♦ ప్రాకటంబుగ బంధు
జనముఁ జంపించె న ♦ ర్జునునిచేత
బౌద్ధరూపంబున ♦ భవ్యదై త్యాంగనా
విపులపాతివ్రత్య ♦ మపహరించె

భువి జగన్నాథుఁ డని రోసి ♦ పుణ్యజనులఁ
బ్రోచుఁ దల్లిని గను భక్తిఁ ♦ జూచు బంధు
జనములను గాచుఁ గనుఁ బరాం ♦ గనలఁ జూచు
మాతలనుగా జగన్నాథ ♦ మంత్రిరాజు.

శా. చండాదిత్యసమానతేజుఁడు మహా ♦ సౌందర్యపుష్పాస్త్రుఁడు
దండారాతిబలాంబుదానిలుఁడు ని ♦ స్తంద్రుండు కాప్యాదిరా
డ్దిండీరాంశజపుండరీకశశభృ ♦ ద్దీప్యన్మహాకీర్తి మా [గన్.
ర్తాండామాత్యుఁడు దానధిక్కృతసుర ♦ క్ష్మీరుహుం డెన్నఁ

సీ. సురలోకపురనివా♦సులకుఁ దృష్టి నొసంగు
కల్పభూజఖ్యాతి♦గరిమ యెంత
సురలకుఁ గళ లిచ్చి ♦ మరలఁ దాఁ గైకొన్న
*నలినశాత్రిపువదా♦న్యత యదెంత
వేఁడుచో నాదిత్య♦విభున కంగం బిడు
తపనాత్మభవునియా♦దార్య మెంత
శరణుఁ జొందినపట్టి♦వరునకై నిజమాంస
మిచ్చినశిబియావి ♦ యెంతయనుచు

దివి భువిని గల్గువారికిఁ ♦ దృష్టి నొసఁగు
నిడినవస్తువుఁ గొనుట లే ♦ దెపుడు వేఁడ
కున్న నర్థుల కిడు శర ♦ ణొందకున్న
జనులఁ బాలించుఁ బర్వత♦చయను లహహా.

సీ. పూజ్యభతుండని ♦ భాజ్యధారాపూర్వ
మొకచోట భూసుర♦నికరవేద
ఘోష మొక్కొకచోట ♦ గురుశాకసూపాజ్య
పాయసదధ్యపూ♦పాదిపూర్ణ
శాల్యన్నభోజక♦సాహస్రిభూసుర
గోవిందకీర్తనా♦రావ మొక్క

---

* నలినశాత్రివితీర్ణిమ మదెంత—అని పూర్వముద్రణము.

చోట మహారాజ♦కోటి దత్తోపాయ
* నదర్ఘివ్యమణిభూష♦ణములరాసు
లొక్క-చోటఁ దలిర్పంగ ♦ లెక్కలేని
ధనవిభూషణగోభూమి♦దానములను
విప్రుల కొసంగి విబుధులు ♦ వేడ్క నొందఁ
జలిపెఁ జయనంబుఁ బర్వత♦చయను లహహా.
గీ. వనజబాంధవతేజులౌ♦వారిలోన
మహితగుణుఁ డైనమాకొండ♦మంత్రిమణికి
సుతులు నల్వురు గలిగిరి ♦ హితులు రూప
యుతులు కులగోత్రధృతులు పూ♦జితసుమతులు.
గీ. అమర సింగజగ్గ♦యాఖ్య లయ్యపరాజు
భావభవనిభుండు ♦ భద్రిరాజు
చయను లనెసుపేర ♦ సదమలకీర్తులై
వసుధ మంత్రిచక్ర♦వర్తు లైరి.
సీ. వరవై భవంబున ♦ వాసవుతో సాటి
ధర్మగుణంబున ♦ ధర్మసాటి
దాతృత్వమునను రా♦ధాసూనుతో సాటి
భూరివిద్యాప్రౌఢి ♦ భోజుసాటి
బాహుబలఁబున ♦ బాహులేయునిసాటి
మంత్రితత్వమున సుర♦మంత్రిసాటి

---

* సద్ది వ్యమణిభూష♦ణముల — అని పూర్వముద్రణము.

ధైర్యమునఁ గౌర♦వేశ్వరుతోసాటి
ధైర్యలక్ష్మిని ధరా♦ధరముసాటి

జెప్ప నగు నని విబుధులు ♦ మెప్పసేయ
నెప్పమును సత్యవచనంబు ♦ దప్పనీక
గొప్పగొనములఁ బ్రో వయి ♦ యొప్పె జగతి
జలజబాంధవతేజుఁ డా♦జగ్గరాజు.

సీ. రా జని బుధులు వ♦ర్ణనసేయఁ దగువాఁడు
వరరూపమున భోగ♦వైభవమున
హరి యని కవివర ♦ లనఁగఁ జాలినవాఁడు
శౌర్యంబుచే సుతే♦జంబువలన
మంత్రివరుం డని ♦ మాగధనుతి నొప్ప
వాఁడు వాక్యంబున ♦ వైదికమున
ధరణిధరుం డని ♦ దొరలెన్నఁ దనరువాఁ
డమితవాగ్ధురిని ధై♦ర్యరమచేత

ఘనుఁ డటంచును రాజులు ♦ గణనసేయ
నలరువాఁ డీవిచే వ్యవ♦హారమునను
రాజశేఖరకోటీర♦రత్నభూష
రమ్యసద్గుణుఁ డయ్యప♦రాజమంత్రి.

క. అయ్యపరాజున కగు నీ
డయ్యపరాజులను రిపుల ♦ నణఁచిన పార్థుం

డయ్యపరాజయమునఁ గన
మయ్యపరాజయము దిక్కు♦లం దాతనికిన్.

గీ. రాజ్యలక్ష్మ్మివినిర్జిత♦రాజరాజు
దివ్యవైభవనిర్జిత♦దేవరాజు
అధికధైర్యరమామహి♦మాదిరాజు
భదిరాజున కెన రామ♦భదరాజు.

సీ. రాజశేఖర పాండు♦రాజశేఖరసూను
సమనిజైశ్వర్యవీ♦ర్యములవాఁడు
హంసరాజవిరాజ♦హంసరాజ ద్దేహ
కాంతికీర్తిస్తోమ♦కములవాఁడు
కమలబాంధవసూసు♦కమలబాంధవసూను
మహనీయదానధ♦ర్మములవాఁడు
భోజరాజ వికచాం♦భోజరాజస్ఫుర
త్సకలకళాకులా♦స్యములవాఁడు

నవని మారాకృతికిని మా♦రాకృతి గల
వాఁడు వరబుధకవిరాజ♦వందిమాగ
ధస్తుతాగణ్యసుగుణవి♦తానరాజ
మానుఁ డాభద్రిరాజస♦న్మంత్రిఘనుఁడుఁ.

తే. వసుధాస్థలిని మఘ♦వంతుఁడై విలసిల్లి
ఘనధసంజయుఁ డని ♦ గణన కెక్కి

ధర్మరాజఖ్యాతి ♦ ధర్మంబు చేఁబూని
పుణ్యజనుం డని ♦ పొలుపు మీఱి
రత్నాకరాగార ♦ రాజమానుండయి
సారంగవాహుఁడై ♦ జగతిఁ బరగి
ధననాయకత్వంబు ♦ ఘనతరుండై తాల్చి
రాజశేఖరలీలఁ ♦ దేజరిల్లి
విబుధజనములఁ బాలించె ♦ వెలసెఁ గాంతి
దురితకారుల దండించె ♦ నరుల నణఁచె
భువనపతి యయ్యె ఘనరజం ♦ బును హరించెఁ
నేలె రాజుల శివుఁ డయ్యె ♦ నిలను జయని.

ఉ. భాసురవైదికోక్తవిధి ♦ పద్ధతి కెక్కువ గాఁగ సర్వథా
తీర్చిసురకోటికిఁ వివిధ ♦ రీతుల దక్షిణ లిచ్చి హెచ్చి దే
వాసురదుర్గమాధ్వరము ♦ హాఫల మండెను మేదినీసురా
గ్రేసరుఁడైన యా చయని ♦ కేవలదేవసమానుఁడెన్నఁగన్.

గీ. వరగుణాకరు లైనట్టి ♦ వారిలోన
జలజసఖతేజుఁడై యొప్ప ♦ చయనులకును
విహితవినయులు గురుశాస్త్ర ♦ విదితనయులు
తనయు లుదయంబు నొందిరి ♦ ఘనులు మిగురు.

గీ. భూరిగుణరత్ననిధిరాజు ♦ మూర్తిరాజు
చండరవితేజుఁ డైనమా ♦ కొండరాజు

రాజసచివుండు సూరప♦రా జనంగ
వెలసి రాదిత్యచంద్రివ♦హ్నులవిధమున.

సీ. సహజకళంకియా♦జలరుహారాతిని
నంబుదనిభవేణి♦నజనిరాణి
లలితనీలాంబరు♦బలరామమూర్తిని
నీలగళుండైన♦శూలపాణి
షట్పదయుతసిత♦సరసీరుహంబును
హరినీలనాయక♦హారచయము
శ్రీహరిభాసుర♦క్షీరవారాశిని
ఘనతరేందీవరా♦కాశగంగ

నెంచి పాంచరశోభచే♦ నెచటఁ దనకు
సాటితే దనుమాటలు♦ సాటి చెప్ప
మించి భువనత్రియం బాకి♦మించే ననఁగ
రాజిలె జగంబులను మూర్తి♦రాజుకీర్తి.

గీ. సత్యభామామనోహరి♦సదయహృదయుఁ
డరిదరకరుండు నధికబ♦లానుజుండు
భోగవంతుండు ఘనమంద♦రాగధరుండు
మూర్తిరాజున కెన కృష్ణ♦మూర్తి గాఁడె.

క. ఆమూర్తిరాజుననుజుం
డామాకొండాఖ్యసచివుఁ♦డనుపమకీర్తి

స్తోమజితసోమసోముఁడు
రామాజనకాముఁడై ధరాస్థలి వెలసెన్.

సీ. తనభవ్యసత్కీర్తి ♦ తనపరితాపసూర్తి
ద్విజరాజతేజంబు ♦ ధిక్కరింపఁ
దనదులావణ్యంబు ♦ దనదుకారుణ్యంబు
సరసిజాంబకునితో ♦ సాటి దెల్పఁ
దనదుశుచిత్వంబు ♦ దనదోర్బలత్వంబు
ఘనధనంజయునితో ♦ గణన కెక్కఁ
దనమహాస్థైర్యంబు ♦ దనమహోశ్వర్యంబు
సమరేశసామ్యంబు ♦ ననుకరింప

నలరు నిరుపమసర్వంస♦హృషినాథ
సకలసద్గుణగణమంత్రి♦సార్వభౌమ
రమ్యకాంచనకోటీర♦రత్నభూత
మహితగుణహారి మారొక్కండ♦మంత్రికేసరి.

క. ఆరాజమంత్రి కనుజుం
డై రాజిలె ధరణి సూర♦యాఖ్యఁ డనంగా
కారుఁడు సుగుణాధారుఁడు
ధీరామరభూరుహంబు♦ధీరుం డెన్నన్.

సీ. రవి మిత్రుఁ డయ్యు ధ♦రాస్థలి నేవేళఁ
జెలఁగి తాఁ బగ లెల్ల ♦ వెలయఁజేయు

పద్మానుకూలుఁడై ♦ పరిబలియుఁ గునలయా
ప్రియకరలీలచే ♦ వెలయుచుంఁ
నధికత్రియాసమూర్తి ♦ మై రాజిలుచు నని
శాంతస్థతమమ్మెల్ల ♦ నణఁచఁ డయ్యె
ఘనపదగామియై ♦ తనర్చుచుండి ఘనావ
రోధంబుఁ గనుఁ బాయఁ ♦ దోరియఁ డయ్యె

నహహా యని మిత్రులఁ గూర్చు ♦ నాప్తులకును
కునలయూనగనకాంతయా ♦ ఘోరతమను
నణఁచును ఘనాపరోధంబు ♦ నణఁగఁ జేయు
రమ్యగుణహారి సూరప ♦ రాజశౌరి.

క. ఆసూరమంత్రిమణికిని
భాసురసుగుణాకరుంకు ♦ పరిపాలితధా
త్రిసురుఁ డంతర్వేదియ
నా సూనుఁడు గలిగె హరికి ♦ నలినాస్త్రివలెక్.

సీ. ఈశ్వరుంకు దన క ♦ ట్లైశ్వర్యములు గ్ల
నెట్టివేళల భిక్షు ♦ మెత్తుకొనియె
మాధవుంకును హయ ♦ మవగజంబులు గ్ల
మక్కువచే నొక్క ♦ పక్క నెక్క
అమరరాజ్యాధిప ♦ త్వ్యముఁ బూని పురుహూతుఁ
డర్థియై రాధేయ ♦ నడుగఁబోయెఁ

గాంచనగర్భుండు ♦ గనకాద్రి యుండఁగఁ
జెలఁగి తామరగద్దెఁ ♦ జేసికొనియె
నహహా వారేమి ఘనభోగు ♦ లనుచు నన్నె
దాన మొనరించు హయములఁ ♦ బూని తిరుగు
వేడఁ డన్యులఁ గాంచన ♦ విస్తరోప
విష్టుఁ డగుచుండు నంతర ♦ వేదమంత్రి.

క. అంతర్వేదినృసింహుని
కంతర్వేదినరసింహుఁ ♦ డనఁదగునీ డా
శాంతాంతరంగుఁడై ని
శ్చింతతఁ బుణ్యజనపీడ ♦ చేయక యున్నన్.

క. ఆతని కిర్వురు గల్గిరి
చేతోజసమానులు సుర ♦ చక్రితిభానూ
జాతకరుణానదీనులు
ఖ్యాతలసత్కృతవిశేష ♦ మానులు సూనుల్.

గీ. సత్యవాక్యంబు వేంకటా ♦ మాత్యుఁ డచ్చ
యుపధానంబు నన నొప్పె ♦ రవనియందు
వారిలో నగ్రజుఁడు గుణ ♦ వారిరాశి
రాజమాన్యుండు వేంకట ♦ రాజమంత్రి.

సీ. ఏమహామహుమహో ♦ ధామంబు ధామంబొ
వలోలోకచకోరము శో ♦ భిలఁగఁ జేసె

నేరాజమంత్రియ♦శోరుచి రుచిరీతి
నఖిలదిగంగనా♦హార మయ్యె
నేవిభూత్తము సద్గు♦ణావళి వళిభంగి
ఘనపద్యపవర్గ♦కలిత మయ్యె
నేనాథుదానంబు ♦ దానంబుకై వడి
సరసాళి కానంద♦జనక మయ్యె

నతఁడు రాజాధిరాజసం♦స్తుతధరాసు
రావనాదికసద్గుణ♦హారి నిఖిల
బంధుపోషణకారి కృ♦పామురారి
జనవరవిహారి వేంకట♦సచివశౌరి.

ఉ. భూరిగుణాఢ్యకాకరల♦పూఁడికులోద్భవరామచంద్రధా
త్రీరమణపరిసావమున ♦ ధీయుతు లా ననఁ గోటతాలుకా
కూరిమి మీఱఁగా బుధుల♦కోరుకు లెల్ల ఫలింప బల్మిజుం
దారి యొనర్చె నాఘనుఁ డు♦దారత మంత్రికులావతంసమై.

గీ. అమహామహనీసోదరుం ♦ డై తనర్చె
వివిధశాత్రివకైరవ♦కువలయారి
వాడరేపుకులాంభోధి♦వసజనేత్రి
మహితగుణహారి యచ్చయా♦మాత్యశౌరి.

ఉ. సత్యవచోవిశారదుఁడు ♦ సారసబంధుసమానతేజుఁ డౌ
న్నత్యవిరాజమానసుగు♦ణపరిచయుండు మహాకవీంద్రిసం

స్తుత్యుఁడు నిత్యదానపరితోషితభూసురవర్యుఁ డచ్చయా
మాత్యుఁడు ధాత్రిలో సకలమంత్రిశిరోమణిగాక యల్లుఁడే.

వ. ఇట్టిమహాగుణవిశిష్టులగు వేంకటాచ్చయామాత్యులలో
మున్నగా నచ్చయామాత్య సంతతిక్రమం బభివర్ణించెద.

గీ. సత్యసంధుని కచ్చయామాత్యమణికిఁ
బుత్రులిర్వురు గలిగిరి మిత్రులుజిత
శత్రులుత్తమసుగుణపవిత్రులు నుతి
పాత్రులు సరోరుహోపమనేత్రులగుచు.

గీ. జిష్ణుసమతేజుఁ డైనట్టికృష్ణమూర్తి
సోమసూమాత్యుఁ డనుభవ్యనామములను
బిబలి రం దగ్రిజుండు విరాజ రాజ
జిష్ణుకరివర సమకీర్తికృష్ణమూర్తి.

శా. జిష్ణుపాభవు డర్థికల్పతరు వక్షీణప్రతాపప్రకా
శోష్ణాంశుండు సుధాపనిర్జితరమాయోషిత్తనూజుండు వ
రిష్ణుపోర్జితకలమత్కృపాదిగుణధౌరేయుండు వాడ్రేవు శ్రీ
కృష్ణామాత్యుఁడు దేజరిల్లె వరలక్ష్మీనుఁడై ధాత్రిలోన్.

క. ఆతనికి సోదరుండై
భూతలమున సకలసుకవిబుధవినుతగుణ
వ్రాతుఁడయి దానకర్ణ
ఖ్యాతిని భాగుడొరఁడె సోమయామాత్యుండున్.

సీ. భార్య మైనట్టిసం•పత్తిచే రారాజు
రాజు శశిశరమహో•హాశ్రిభావమున
సమధికవరతప•శ్శక్తి నుమాపతి
యుమాపతి కారుణ్య•మహిమచేత
దివ్యతేజఃపుంజ•దీప్తిచే ననలుండు
నలుఁడు సుందరరూప•కలనవలన
భూరిగాంభీర్యంబు•చే రమాజనకుండు
జనకుఁడు దివ్యవి•జ్ఞానమునను
ధర్మగుణమున రెండవ•ధర్మరాజు
ధర్మరాజు మహాపాప•ఖండనమున
నా ననుచు సత్కవీశ్వరు•లభినుతింప
శోభిల ధరిత్రి వాఁడేశ్రు•సోమమంత్రి.

ఉ. సూరసమాన తేజుఁ డగు•సోమనమంత్రికి నేవ్ర ర్థకిన
సౌరకుజంబులట్లు గుణ•శాలికుమారులు గల్గి రందఱున్
మారులు దివ్యదేహసుకు•మారులు శాత్రవకోటిఁ గల్ల బ
లాస్త్రకు లుజ్జ్వలంబుగఁ గు•మారకు లౌక్యనికరంబె నా
సీ. అశాంగనాకుచ•హారాయమాణస [కళ్యాణ.
త్కీర్తిగ్రహ యౌవ్వన•శ్రీమతియగుట
ఘనదయాదాక్షిణ్య•వినయాదిగుణఖని
[illegible]

స్థైర్యగాంభీర్యకా◆దార్యముఖోవీర్య
శాలి వేంకనయుఁ గృ◆ష్ణప్రధానుఁ
డసదృశకాంతిచే◆ నంగనాసూతన
కాముఁడై రాజిలు◆కామరాజు
గుణులు ఘనమంత్రికులశిరో◆మణులు దాన
జితసురమణులు రూపమో◆హితసురమణు
లధికవాడ్రేవు కులజల◆జాభ్రమణులు
వెలయుదురు ధాత్రిపైఁ బాండ◆వేయు లట్లు.

గీ. వారిలోనను రాజిలు◆వాఁడు గాన
ఘనుఁ డటంచును నుతికెక్కెఁ ◆ గామరాజు
ఘనతరధరాధిపాస్థాన◆మున వసించి
విబుధకవిచాతకంబులు ◆ వేడ్కనొంద.

గీ. ఆజ్ఞ కీర్తి ధరాదేవ◆తావనంబు
రమ్యదానంబు మిత్రసం◆త్రాణనంబు
భోగ మనుషడ్గుణాంబులఁ ◆ బూన్కఁగైన
మంత్రిచంద్రుండు భువిఁ గామ◆మంత్రిమౌళి.

గీ. ఘనతరం బయి రాజిలు◆కామరాజు
నామధేయంబు పూని య◆నాథసుతు
లను నిరంతర మేఁచెద ◆ రనుచు నెంచుఁ
గామ రాజుల వాడ్రేవు◆కామరాజు.

శా. కామాసూత్యున కుద్భవించె విలస♦త్కాంజాతనేత్రారమా
రామాసూనుఁడు గాంతిభానుఁడు మహా♦ప్రాణుండు వీరేశలిం
గామాత్యుం డనుపేర రాజిలు సతుం♦డా నేతుశీతాచల
శ్యామధ్వస్థధరాధినాయకమహా♦మంత్రీశ్వకోత్తంస మై.

సీ. పరిహాసమున నైనఁ♦ బలుకరానిది లేదు
కలనైనఁ బరివాదఘూ♦కాంక్ష లేదు
సంతతం బర్థి కొ♦సంగ కుండుట లేదు
ధర్మంబు లేనిప♦ద్ధతియు లేదు
ఋణమైన సద్దోష్టి♦ చాలించుటయు లేదు
బుధరక్షణము మాన్ప♦ బుద్ధి లేదు
రక్షించు మనిన ను♦పేక్ష సేయుట లేదు
న్యాయంబు దప్పిన♦నడక లేదు

సత్యవాక్యంబె కాని య♦సత్యవాక్య
మెయ్యెడను లేదు ధాత్రిపై ♦ నితనిఁ బోలు
ఘనుఁడు గలఁడే యటంచు స♦త్కవులనుతి చె
లంగ రాజిలె వీరేక♦లింగమంత్రి.

సీ. చక్రీశసమధిక♦చక్రీశసమకృపా
ఘసతపశ్శక్తివా♦గ్ధురులవాఁడు
హరిరాజభాకర♦హరిరాజనిభభూరి
శౌర్యపరితాపయ♦శములవాఁడు

సురరాజరాజభా ♦సురరాజరాజవై
భవముఖదివ్యసం ♦పదలవాఁడు
జలజాంబకకుమార ♦జలజాంబకకుమార
కాయుప్యరూపవీ ♦ర్యములవాఁడు
స్నానసంధ్యాద్యనుష్ఠాన ♦సకలవిధి
దేవతారాధనాదిక ♦దివ్యకర్మ
నిచయపరతంత్రిచిత్తుండు ♦ నిరుపమాన
లీల వెలుఁగొండె వీరేశ ♦లింగమంత్రి.

గీ. అమహాత్మసూనుఁ ♦ డై మహి విలసిల్లె
సూరిసుకవిమిత్రి ♦శుభకరుండు
శత్రినాశకరుఁడు ♦ సంతతపూజిత
శంకరుండు భీమ ♦శంకరుండు.

వ. ఇవ్విధంబున నచ్చయామాత్యసంతతికర్తయుం బభివర్ణించి తదగ్రజుం డైన వేంకటమంత్రి సంతతికర్తయం బభివర్ణించెద.

క. దక్షుఁడు వేంకటసచివా
ధ్యక్షునుతులు జోగిరాట్ప్రి ♦ధానుఁడు భగవ
ద్దీక్షితులును సీతేశుం
డక్షీణయశఃపరితాపు ♦ లై పరిబలి రిలన్.

గీ. హంససంఘంబుల ♦ నాక్రమింపఁగఁజాలెఁ
హంపసంఘంబుల ♦ నాక్రమించెఁ

బుండరీకజకాంతి♦గం డణంపఁగఁ జాలెఁ
బుండరీకజకాంతి♦గం డణంచె
ద్విజరాజతేజంబు ♦ ధిక్కరింపఁగఁ జాలె
ద్విజరాజతేజంబు ♦ ధిక్కరించె
మేరుధరచ్ఛాయ ♦ మిగిలివై వఁగఁ జాలె
మేరుధరచ్ఛాయ ♦ మిగిలివై చె
నహహా యీతనిపాండుర♦యశము దుస్న
హారుణమహాపరితాపంబు ♦ ననుచు సుకవి
జనము లభినుతిసేయంగఁ ♦ దనరె వినుత
భోగసురరాజు వాఁడ్రేవు ♦ జోగిరాజా.

క. ఆతనియనుజుఁడు సుగుణ
వ్రాతుండై ధాత్రిని ఖగ♦వర్ధితవి
ఖ్యాతి వహియించెఁ దేజో
తీతుండై క్రతువు సల్పె ♦ దివిజులు మెచ్చన్.

సీ. సురలు సమస్తభూ♦సురులు హర్షింప నా
ధానంబుఁ జేసె నే♦ధర్మశాలి
దుప్పలపూఁడిలో ♦ దొర తెన్న నీశ్వర
స్థాపనఁ జేసె నే♦నదమలాత్మఁ
డవనీసురుల కగ♦ణ్యములైన బహుమాన్య
మాన్యంబు లిచ్చె నే♦ధన్యతముఁడు

పసలపూఁడికిని దు♦ప్పలపూఁడికిని మికా
కీ దెచ్చి హెచ్చె నే♦శ్రీకరుండు

మోదకరము తైన ♦ వేదవేదాంగశా
స్త్రాదివిద్య లెవ్వఁ ♦ డభ్యసించి
పరిబలె నమ్మహాను♦భావుం డగుభగవ
ద్దీక్షితుండు కర్మ♦దీక్షితుండు.

౬. ఆభగవద్దీక్షితునకు
శోభిలు ననుజన్మఁ డగుచు ♦ సూర్యభినుతసూ
ర్యాభానిభాంగశోభుం
డై భువి సీతేశమంత్రి ♦ యభినుతిఁ గాంచెన్.

సీ. వరధర్మమార్గాను♦వర్తియై శివధర్మ
విధ్వంసనంబు గా♦వింపఁడేని
వీరాగ్రగణ్యుఁడై ♦ ధారుణిపైఁ బుణ్య
జనతరుణీహింస ♦ సల్పఁడేని
భూసురరక్షణుం♦డై సంయమీశ్వరు
భోర్వపు నని భంగ♦పఱుపఁడేని
న్యాయానుసారియై ♦ హరిసూను వన్యాయ
సమరంబు గావించి ♦ చంపఁడేని

యీ డనుచుఁ దెల్ప వచ్చు సీ♦తేశుఁ డధిక
ధర్మమార్గానుసారి కాం♦తానురాగ

ధారి మునిజనపాలన♦కారి న్యాయ
సరణిసువిహారి సీతేశ♦శౌరి కెపుడు.

గీ. మహితగుణుఁ డైన సీతేశ♦మంత్రిమౌళి
యమితగుణవతి రమ్యాంగి♦యైన సర్వ
లక్ష్మి యనుకన్యకామణి ♦ రాఘవుండు
జనకరాజతనూజమా♦డ్కిని వరించె.

గీ. భూరిగుణరత్ననిధు లగు♦వీరిలోన
జోగిరాజున కిరువురు ♦ సుతులు విమల
మతు లుదయ మంది వేంకట♦మంత్రి కామ
మంత్రి యనుపేర్లఁ బ్రిబలిరి ♦ మాన్య లగుచు.

ఉ. వేంకటనాయకుండు పృథి♦వీస్థలిపై మనుజాళియొద్ద బ
ల్సొంకములఁ గ్రహించిధన♦శూన్యతచేఁగడుగుందువారలన్
గొంకకఁ మ్రొక్కి ముద్దుసము♦కూర్పకయుండిన బాధచేయు ని
శ్శంకనటించునెంచుమను♦జావళివేంకటమంత్రిప్రోచుచున్.

క. వేంకటమంత్రిమణికి ని
శ్శంకగుణులు జోగిరామ♦చంద్రయసన్నా
మాంకులు రూపవిజితమా
నాంకులు సుతు లిర్వు రుదయ ♦ మందిరి హితులై.

ఉ. రాజులుకాంతియందు వల♦రాజులురూపమునందు వాహినీ
రాజులు శౌర్యలీల మృగ♦రాజులు విక్రమశక్తియందు రా

రాజులులక్ష్మీయందు సుర♦రాజులుభోగమునందు భాస్వదు
త్తేజులు జోగిచందర్యసు♦ధీమణు లెన్నిక కెక్కిరిమ్మహిన్.

శా. రామానూతనకామునం డాశ్రితదయా♦రాజీవనేత్రుండు సు
తామిత్రప్రభవభాసమానుండు మహా♦రాజాధిరాట్సార్వభౌ
మామాత్యప్రకరార్చితుండు గుణర♦త్నాంభోధి వాగ్దేవుశ్రీ
కామామాత్యుండు దేజరిల్లె గవిరా♦ట్కల్పావనీజాతమై.

క. ఆమంత్రిశిరోమణి కా
మామాత్యున కిర్వు రుత్త♦మాత్మజులు మహా
ధామములు విక్రమభీములు
రామాజనకాము లై వె♦లసి రిద్ధాత్రిన్.

గీ. దీప్తితుండు మహాధ్వర♦దీక్షితుండు
వీరయామాత్యు డనుపేర♦ వెలసి రందు
వీరసచివుండు దరశర♦ శారదాభ్ర
శారదావలకీర్తియై♦ జగతిం బరగె.

సీ. సతతంబు తపియింప♦జాలని రుచిగల
తరణి యేపాటిప్ర♦తాపశాలి
యసురుల బాధల♦ననిశంబు నందెడు
పాకాసురారి యే♦పాటిభోగి
వలసినవేళల♦ వర్షింపకుండెడు
పర్జన్యు డవని నే♦పాటిదాత

వృద్ధికుయముల నే♦వేళ రాజిలు నుత్స
లపిర్యుం డేమిక♦ళాప్రపూర్ణుఁ
డనుచు నిరతంబు రాజిలు♦ననన్యబాధ
లెవ్వియును లేక యలరారు♦నెప్పు డెద్ది
గోరిన నొసంగు నర్థుల♦కును బరిపూర్ణ
తరకళల నొప్పు వీరపరి♦ధానుఁ డవని.

క. ఆవీరమంత్రిసుతులు మ
హావీరాగ్రణులు కవికు♦లాబ్జాభ్రిమణుల్
పావనగుణపరతంత్రులు
నై వెలసిరి కామకృష్ణ♦యాఖ్యులధాత్రిక్.

వ. ఇవ్విధంబున జోగిరాజుసంతతిక్రిమం బభివర్ణించి సీతేశ
మంత్రిసంతతిక్రిమం బభివర్ణించెద.

క. సీతేశమంత్రిచందుర్రిం
డాతతమతి సర్వలక్ష్మి♦యందు వరగుణో
పేతుల వేంకటకృష్ణ
ఖ్యాతుల విలసిల్లుసుతులఁ♦గాంచె నిరుపుర్ర.

ఉ. వేంకటమంత్రి సర్వపృథి♦వీవర మాంత్రికచక్రివర్తి కూ
లంకషహారహారదక♦ళానిధిదుగ్ధపయోధివీచికా
శంకరనిష్కళంకరుచి ♦ శారదనీరదశారదాసితా
బ్జాంకితకీర్తి ఖండితజ♦నార్తియుఁ గాక మనుష్యమాత్రుఁడే.

ఉ. వేంకటమంత్రిపుత్త్రికుఁడు ♦ వీరుఁడుమానవతీవినూత్ననీ
నాంకుఁడుసుందరాననమ్మ ♦గాంకుఁడుభూవరమంత్రిసాధ్వభా
మాంకుఁడు శంకరాంఘ్రియుగ ♦శాంబుజసక్తలసన్మనస్కుఁడై
వేంకటరాయుపేరపృథి ♦వీస్థలి నెన్నిక కెక్కినేర్పరిన్.

క. ఆవేంకటసచివానుజు
డై వెలసెను గృష్ణమంత్రి ♦ యనుపమనిజకా
ర్యావళినమాగతాఖిల
భూవల్లభమౌళిమంత్రి ♦పుంగవయుతుఁడై.

సీ. క్షత్త్రికులంబున ♦జనియించి పిమ్మట
నందునింటనువృద్ధిఁ ♦ బొందఁడేని
కడుబాల్యమునఁనుండి ♦ కనుఁగొన్నపడఁతుల
పిండుతోఁ గ్రీడింప ♦ కుండెనేని
పాండవేయులను జే♦పట్టి కౌరవుల న
న్యాయరణంబున ♦ నణఁపఁడేని
మిత్త్రిఁడై యుండి య♦మిత్త్రినివలెఁ బార్థు
భుజవీర్యమును గొని♦పోవఁడేని
యీ డనుచుఁ దెల్పవచ్చు శ్రీ♦కృష్ణమూర్తి
స్వకులవర్తిపరాంగనా♦నికరవిముఖ
మూర్తి శాత్త్రికులసమ♦వర్తి ఖండి
తార్తమనుజార్తి యగు కృష్ణ♦మూర్తి కెపుడు.

క. ఆకృష్ణమంత్రి సుగుణగ
ణాకర యై యొప్పబాప♦మాంబుజవదన
జేకొనియె శివుఁడు గౌరిని
కాకుత్స్థుఁడు జనకరాజ♦కన్యకభంగిన్.

సీ. రమ యేమి సాధ్వి భూ♦రమణగృహంబుల
కేవేళ వచ్చుచు♦నేగుచుండు
భూమి యేమి మహాస♦తీమణి బహురూప
భాసుర యై బహు♦భార్య యయ్యె
వాణి యేగుణవతి♦బహువర్ణరూపయై
పదుగురినోళ్లలో♦బడి మెలంగె
సతి యేపతివ్రత♦పతిమాట వినక ద
క్షాధ్వరంబున కేఁగి♦హానిఁ జెందె

నసుచు శ్రీదేవి భూదేవి♦నజునిదేవి
హరునిదేవిని నిరసించి♦వరపతివ్ర
తాశిరోమణియై యొప్పె♦ధాత్రిపైని
భవ్యసద్గుణనికురుంబ♦బాపమాంబ.

క. ఆసాధ్వియందు గాంచెను
భాసురుఁ డగుకృష్ణమంత్రి♦పరిపాలితధా
త్రిసురుల సుతుల ముప్పిర
వాసవసమవిభుల నై♦భవాన్వితఘనుల్.

క. పెదసీత న్నన సుగుణా
స్పదుఁ డగుచినసీత నవఁగ♦ పదములసుగుణా
భ్యుదయుఁడు చెల్మయ యువఁగా
నుదయార్క-ద్యుతులు వెలయ ♦ నొప్పిరిధాత్రిన్.

క. వారలలో నగ్రిజుఁడై
హారపయోవారిరాశి♦హారదరశరనీ
హారాచలశుభ్రయశ
స్సారుండై పెద్దసీత♦సచివుం డొప్పెన్.

శా. భూతాశేషవిపక్షలోకుఁడు మహా♦దుర్వారగర్వాంబుము
గ్వాతూటుండు మహాకవీంద్రవిబుధా♦బ్జశ్రేణితీవ్రాంశుఁ డా
శీతాద్రీశ్వరసేతుమధ్యవిలస♦చ్ఛ్రీరాజమంత్రీందుఁడై
సీతామాత్యుఁడు దేజరిల్లె వరల♦త్క్షేమస్థానుఁడై ధాత్రిలోన్.

క. పెదసీతనమంత్రీందుని
కుదయించిరి తనయు లిర్వు ♦ రుద్యల్లీలా
స్పదు లుదయభానుతేజులు
సదయులు మృగరాజతుల్య♦శౌర్యావార్యుల్.

గీ. సకలగుణనిధి వేంకట♦స్వామి కృష్ణ
మంత్రి యనుపేరఁ బ్రిబలిరి ♦ మాన్య లగుచు
వారిలో నగ్రిజుఁడు గుణ♦వారిరాశి
జనవినుతకీర్తి వేంకట♦స్వామి దనరు.

ఉ. శంకరదివ్యపాదజల♦జాతలసన్మధుపాయమానచి
త్తాంకుఁడు సుందరాననమ్మృ♦గాంకుఁడు సారసలోచనాలిమా
నాంకుఁడు వాడరేవు సుకు♦లాంబునిధీశ్వరపూర్ణిమాకుటం
గాంకుఁడురాజమాన్యబిరు♦దాంకుఁడు వేంకటసామిరాజిలున్.

క. ఆతనికి సోదరుండై
చేతోజసమానమూ ర్తి♦శృంగారుఁడు వి
ఖ్యాతగుణోదారుం డై
భూతలమునఁ గృష్ణమంత్రి♦ప్రుంగవుఁ డొప్పెన్.

సీ. తననిశాంతము నిశా♦తముభంగి సద్విజ
నిచయవాక్తతులచే ♦ నివ్వటిల్ల
తనభవ్యగుణములు ♦ గుణములపగిది మా
క్తికవిభాకరములై ♦ తేజరిల్ల
తనమహోధామంబు ♦ ధామంబుచాప్పున
రవికాంతరుచి భాసు♦రంబుగాఁగఁ
దనమహాకీర్తిను♦ధారాశి వారాశి
కైవడి భూస్థలి ♦ నావహింప

నలతునిరుపమసర్వం♦హాధినాథ
సచివకులమౌళి సంతత♦సకలవిప్ర
దేవతారాధనాదిక♦ర్మావళిపర
తంత్రచిత్తుండు కృష్ణప్ర♦ధానుఁ డవని.

సీ. ఆకృష్ణసచివున ♦ కాత్మజుశై మువ్వ
రుదయంబు నొందిరి ♦ సదయు లగుచు
ఘనదయాదాక్షిణ్య ♦ వినయాదిసద్గుణ
సహితుఁడై వేంకట ♦ సామినామ
ధేయుండు స్వర్ణగా ♦ త్రిని మనోహరవినూ
తనకాముఁడై నసీ ♦ తన్నమంత్రి
పిత్రమాత్రబాంధవ ♦ ప్రియకరుం డర్చిత
విశ్వేశుఁ డైనవి ♦ శ్వేశ్వరుండు
ఘనులు సద్గుణగణరత్న ♦ ఖనులు మాన
ధనులు ఘనతరబాంధవా ♦ వనులుఁ బాలి
తావనీసురజనులు వా ♦ డ్రేవువంశ
పంకజాభ్రిమణులు నయి ♦ పరిబలి రవని.

వ. ఇవ్విధంబునఁ బెదసీతన్నసంతతిక్రిమం బభివర్ణించి తదను
జుఁ డైన చినసీతన్నసంతతిక్రమం బభివర్ణించెద.

క. శరణాగతరక్షకుఁడై
యరుణసమానాంగదీప్తి ♦ యై సుగుణగణా
భరణుండై భూజితశివ
చరణుం డై చిన్నసీత ♦ సచివుం డొప్పెన్.

సీ. ఆమంత్రికులసార్వ ♦ భౌమున కతిసూక్ష్మ
మతు లుదయించిరి ♦ సుతులు మిగురు

సుగుణసమాజుండు ♦ నగరాజధీరుండు
జలజాప్త తేజుండు ♦ చంద్రరాజు
వార్ధిగంభీరుండు ♦ వధరూపమారుండు
పటుభోగసురిరాజు ♦ పద్మరాజు
డానరాధేయుండు ♦ దాక్షిణ్యహృదయుండు
జిష్ణువిక్రమశాలి ♦ కృష్ణమూర్తి
భూరిగుణరత్ననిధు లగు♦వీరిలోనఁ
బద్మరా జాస్యనిర్జిత♦పద్మరాజు
చంద్రరా జనుసూనుని ♦ సాందర్యికాంతి
భానునిం గనె మదనస♦మానుఁ గొమరు.

వ. ఇవ్విధంబునఁ జినసీతన్నసంతతిక్రమం బభివర్ణించి చెల్మి
యామాత్యసంతతిక్రమం బభివర్ణించెద.

సీ. ఎవ్వరిముందిరం♦బిందిర వసియింప
సుందరవికచార♦విందమయ్యె
నెవనిమానసము న♦గేంద్రపుత్రీభర్త
నివసింపఁ గేళికా♦నిలయ మయ్యె
నెవనిసభాస్థలి ♦ యెల్లవారికి హర్ష
జనకమై నూతన♦స్వర్గ మయ్యె
నెవని తేజోరుచి ♦ నవహేళియుదయాద్రి
పాశ్చాత్యశిలలకుఁ♦బ్రభఘటించె

నతఁడు చతురబ్ధివేష్టిత ♦ క్షితివరాధి
నాథసన్మంత్రిసత్తమ ♦ నవ్యమౌళి
రత్నభూతమహాగుణ ♦ రాజహారి
జనవరవిహారి చల్మయ ♦ సచివశౌరి.

సీ. సురరాజులీలచే ♦ శోభిల్లె నతఁడు భా
సురరాజలీలచేఁ ♦ బరగె నితఁడు
సుధను బాలనచేసి ♦ సొబగొండె నాతండు
వసుధను బాలించి ♦ ప్రబలె నితఁడు
విబుధరక్షకుఁడయి ♦ విలసిల్లె నాతండు
బుధరక్షకుం డయి ♦ పొల్చెనీతఁ
డలరె సుధర్మస ♦ భాధ్యుఁడై యాతండు
ధర్మసభాధ్యుఁడై ♦ తనరె నితఁడు

గానఁ బొకాసురారికి ♦ ఘనతరునకు
నెన్నఁగా నేకవర్ణంబె ♦ హెచ్చుతగ్గు
గాని భూసురరా జని ♦ కవులు వొగడ
మహిని విలసిల్లెఁ జెల్మయా ♦ మాత్యశౌరి.

గీ. ఆమహామవాఁ డధికగు ♦ ణాఢ్య యైన
యచ్చమాంబుజనేత్రను ♦ హరుఁడు గౌరి
నబ్జనాభుండు లక్ష్మిని ♦ నబ్జభవుఁడు
వాక్సతిని వరియించుకై ♦ వడి వరించె.

కీ. తాత యేమిపతివ్ర♦తామణి వాలికి
భానుసూనునకును ♦ భార్య యయ్యె
గౌతమీసతి యేమి ♦ ఘనగుణవతి సుర
నాథుతోఁ గ్రీడించె ♦ నయము లేక
సురగురుసతి యేమి ♦ సుగుణవతి సరోరు
హారితో రతికేళి ♦ ననుభవించె
నేమి సాధ్వీరత్న ♦ మిలను మందోదరి
యిందర్జితోడ భో♦గేచ్ఛఁ జెందె
ననుచుఁ దార నహల్యను ♦ నమరగురుని
సతిని మందోదరిని నెంచి ♦ సకలగుణప
తివ్రతాసార్వభౌమయై ♦ తేజరిల్లె
నాననవిజితశశిబింబ ♦ యచ్చమాంబ.

గీ. ఆమహాసాధ్వి యధికగు♦ణాఢ్య యైన
యచ్చమాంబుజనేత్రయం ♦ దధికగుణులఁ
గృష్ణతుల్యుల వేంకట♦కృష్ణ సుబ్బ
యాత్మజులఁ గాంచెఁ జెల్మయా♦ఖ్యప్రధాని.

క. అం దగ్రిజుండు ధరణీ
బృందారకపాలకుండు ♦ వేంకటరాయం
డిందీవరాయతాక్షీ
సందోహనవాకవింద♦శరుఁడై యొప్పెన్.

చ. సరసిజలోచనాకుసుమ♦సాయకు వేంకటరాయకీర్తియున్
హరిశరజన్మహంసభవ♦హారివిలాపము తద్వితీర్ణయున్
హరిశరజన్మహంసభవ♦హారివిలాసము తత్ప్రితాపయున్
హరిశరజన్మహంసభవ♦హారివిలాసము చిత్రమిద్ధర.

సీ. రాజుతో గీశాధి♦రాజుతో నిగ్గర
రాజుతో వాహినీ♦రాజులోడ
ఈశుతో ధాత్రీధ♦రేశుతో గమలపా
ణీశుతో నుదయది♦నేశులోడ
మారుతో శంభుకు♦మారుతో సూర్యకు
మారుతో బన్నగ♦వీరుతోడ
భోజుతో మృగకుల♦రాజుతో వరధర్మ
రాజుతో ఘనరాజ♦రాజుతోడ

బోల్వదగు కీర్తిశాసన♦భోగ సుగుణ
యోగధైర్య కృపా కాంత్య♦నూనరూప
విక్రమ వితీర్ణ మతి కళా♦వీర్య ధర్మ
సంపదల మీఱు వేంకట♦సచివశౌరి.

గీ. ఆమహామహాడధికగు♦ణాఢ్యయైన
కామమాంబుజనేత్రిను♦గమలనేత్రి
డబ్బికవ్యను శంకరుం♦డద్రికన్య
వాసవుండు శచీదేవి♦వలె వరించె.

సీ. పుణ్యజనారియై ♦ పొలుపొందె ధైర్యాది
పుణ్యజనాళిని ♦ బోలిచె లక్ష్మి
కామారియై యెసఁ్పోఁ ♦ గాలకంఠుఁడు సర్వ
కామదాఖ్యాతినిఁ ♦ గాంచె గౌరి
వనజాసనుం డేక ♦ వర్ణంబుచే నొప్పె
బహువర్ణరూపయై ♦ పరిబలె వాణి
శివధర్మఖండనఁ ♦ జేసెఁ గాకుత్స్థుండు
శివధర్మసహితయై ♦ చెలఁగె సీత
వీర లందఱు బతిధర్మ ♦ వృత్తి విడిచి
యన్యధర్మంబులను బూని ♦ రనుచు నెవుడు
ధవుఁ డొనర్చినకార్యంబె ♦ తా నొనర్చుఁ
గమలసుందరముఖబింబ ♦ కామమాంబ.

గీ. ఇట్టిసాధ్వీమతల్లిఁ జే♦పట్టి నకల
సంపదలఁ జెండె వేంకట♦సచివశౌరి
వారిదాంపత్య మవని నె♦వ్వారికైనఁ
గలడె నగపుత్రికాళంక♦రులకుఁ గాక.

శా. ఆసాధ్వీమణియందు గాంచె సుకుమా ♦ కారుభాస్వత్సుధీ
శ్రీసంపన్ను ని వేంకటాచలపతిఁ ♦ శ్రీశాలి నారాయణా
ఖ్యాసంయుక్తభుజంగరాయసచివుం ♦ గారుణ్యవారాశి ల
క్ష్మీసంపన్నుఁడు వేంకటాఖ్యసచివ♦శ్రేష్ఠుండు ధాత్రీస్థలిఁ.

ఉ. ఆయనతమ్ము లిర్వురు మ♦హాగుణవార్ధులు పోషితార్థులు
ర్వీయువతీమనోజు లల♦విందసఖాయతతేజు లూర్జితో
పాయులు సర్వకార్యనిర♦పాయు లజేయులు భూమిదానధా
ధేయులు బాంధవావళివి♦ధేయులుకృష్ణయసుబ్బయూర్యు
లు౯.

గీ. మహితగుణుఁ డైనవేంకటా♦మాత్యపూర్ణి
సుతులు ముగ్గురిలో నగ్ర♦జుండు భువిని
వేంకటాచలపతికృప ♦ వివిధవైభ
వములచే వేంకట్టాచల♦పతి దనర్చె.

సీ. కువలయాప్తోదృక్చ♦కోరంబులకుఁ దన
వదనంబు చంద్రబిం♦బంబు గాఁగ
గవినిస్పృతామహో♦గ్రివనంబునకుఁ దన
దానంబుభూరిదా♦వానలముగ
దుర్మంత్రిఫణివిత♦తులకు నాత్మీయమం
త్రిబలంబు కేకాస్వ♦నంబుగాఁగ
శంకరపదసరో♦జములకు నిజమాన
సంబు రమ్యసరోవ♦రంబు గాఁగ
నఖిలవిద్వత్కవీంద్ర జి♦హ్వావిశాల
రంగముల నిజకీర్తి న♦ర్తకియుఁ గాఁగ
నలరువాడ్రేవువేంకటా♦చలపతిపర్వ
భానుఁడు రుదానజితభాను♦సూనుఁ డగుచు.

సీ. దివ్యభాస్వత్కులదీపకుం డయ్యాను
బుణ్యాజనాళిని ♦ బ్రోదిసేయు
విబుధరక్షణలీల ♦ వెలయువాఁ డయ్యాను
ఘనశివధర్మసా♦లన మొనర్చు
భూజనావృతి మీఱఁ ♦ బొల్చువాఁడయ్యు వి
శ్వామిత్రివై రియై ♦ యతిశయిల్లు
రామాభిరాముఁడై ♦ రాజిలువాఁ డయ్యు
రాజతనూజమి♦త్రిత నొనర్చు

నహహా యిదియేమి యబ్బుర ♦ మనుచు సుకవు
లభినుతులు సేయ నుజ్జ్వల♦విభవసాంద్రిఁ
డగుచు రాజిలు భువి వేంక♦టాచలపతి
సచివకులమౌళి సజ్జన♦జలజహేళి.

గీ. ఆసచివమౌళి సుగుణగ♦ణాబ్జహేళి
కూచిమంచికులాంబుధి ♦ కువలయారి
జిష్ణుభవ్యుండు గోపాల♦కృష్ణమంత్రి
తనయ సాధ్విని గామేశ్వ♦రిని వరించె.

చ. జలధితనూజ మాధవుఁడు ♦ శంకరుఁ డద్రికులేంద్రకన్యఁబ
ల్కులచెలిఁ బద్మజుండును బు♦లోమజవాసవుఁడైన రానివే
డ్కల విహరించులీల నల♦కామసకోరుహనేత్రి వేంకటా
చలపతియుంబరస్వరము♦సంతసమొప్పవసింతురెంతయున్.

శా. ఆరామామణియందు గాంచె సుకుమా♦రాకారు ధీరున్ మహో
దారు వేంకటరావుసంతతమహో♦దయ్యత్నప్రభావున్ మహా
శ్రీరాజద్గుణవేంకటాచలపతి♦శ్రేష్ఠుం డుదారుండు దా
మారు నిర్జరనాయకుండతులధీ♦మంతుంజయంతుంబలెన్

సీ. ఎంతపర్యంతం బ♦నంత రాజిలుచుండు
నెంతకాలము నభం♦బెసఁగుచుండు
నెంతకాలమ్మ ది♦నేశుండు విలసిల్లు
నెంతకాలము నిశా♦కాంతుఁ డలరు
నెంతకాలం బొప్ప్వ ♦ నిలను వారాసులు
నెంతకాలం బదు♦ లేపుమీఱు
నెంతకాలము విశ్వ♦సృడ్వినిర్మితచతు
ర్దశభువనంబులు ♦ తనరుచుండు
నంతపర్యంత మతివై భ♦వాస్పదంబు
నై రమాపరిపూర్ణమై ♦ యవని దివిజ
రక్షకంబయి వేంకట♦రాయవంశ
మమితనితోత్సవంబుల ♦ నలరుఁగాత....

—*షష్ఠ్యంత్తములు.*—

శ్రీమత్కవివిద్వాబ్జన
భోమణికి మహావితీర్ణ ♦ భూసురమణికిన్

సామంతరాజమంత్రిణి
ఖామణికి విరాజమాన♦కాంతితరణికిక.

క. శరణునకు భూరికరుణా
భరణున కనిశార్చితాది♦పతిజాది♦ధను
శ్శరణునకు బాంధవావన
కరణునకు విరాజమాన♦ఘనశరణునకున్.

క. శాంతునకు విమలపుణ్య
స్వాంతున కంభోజ దృష్టి♦చయ నూత్నరతీ
కాంతునకు గుణాక్రాంతా
శాంతునకును ధైర్యశైల♦జనకాంతునకున్.

క. శారదనీరదనారద
హారదరతుషారహార ♦ హరనారదసా
టీరరుచి స్వీచ్ఛయశో
ధారేయున కఖిలసుకవి♦తతిగేయునకున్.

క. పంకేరుహపాణీశో
భాంకితకాయునకు శాత్రి♦వాజేయునకున్
శంకరభక్తిహృదయునకు
వేంకటరాయునకు వినుత♦వివిధార్యునకున్.....

కథాప్రారంభము.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయెనర్వం బూనిన నాచి
కేతూపాఖ్యానం బనుమహాప్రబంధంబునకుఁ గథాక్రమం
బెట్టి దనిన.

ఉ. శ్రీవసుధాధినాథవర♦శీర్షలసన్మకుటాగ్రిభాగర
త్నావళిరాజితాంఘ్రియుగుఁ♦డై జనమేజయనామధేయధా
త్రీవరవల్లభుండు నిజ♦దీప్తి దిగంతముల న్వెలుంగఁగా
ధైవతరాజుకై వడి సు♦ధర్మసభం గొలువుండె నింపుగన్.

క. ఆవేళ నేఁగుదెంచె మ
హావేలాతీతరుచియు♦తాంగుఁడు వ్యాసా
తేవాసి మౌనిపరివృతుఁ
డై వైశంపాయనుం డ♦హఃపతివోలెన్.

ఉ. వచ్చినమౌనిఁ గాంచి నృప♦వల్లభుఁడర్ఘ్యముపాద్యమాసనం
బిచ్చి కరంబుమొగ్గికుకు్కలిడి ♦ యిట్లనుమౌనికులావతంసమా
మచ్చిక మీఱ వచ్చితిరి ♦ మాభవనంబునకుం బలంపఁగాఁ
బిచ్చుకగుంటమీఁదికిఁ బ♦విత్రిసుతాపగ వచ్చునట్లునిన్.

ఉ. ఓకమలాప్తతేజ! విబుధో♦త్పలసంచయపూర్ణరాజల
శ్లోకరమై పవిత్రమయి ♦ చిత్రితరంబయి భూర్యగణ్యపు
ణ్యాకరమై మహోర్షమయి ♦ హర్షదమై భువనప్రసిద్ధమై
యేకథయొప్పునట్టికథ ♦ యేర్పడమాకెఱుఁగంగఁజెప్పుమా.

నాచికేతూపాఖ్యానము

క. అన విని వైశంపాయన
ముని పారాశర్యుఁ దలఁచి ♦ ముదమున ననియెఁ
జనవరసాయక ! యొకకథ
వినిపించెద వీను లలర ♦ విశదోక్తులతోఁ.

క. ఏకథ విని మనుజుఁ డఘా
నీకంబులవలనఁ దొలఁగి ♦ నిర్మలమతి యౌ
నాకథ నెఱిఁగించెద నీ
వాకర్ణింపుము మనఃపి♦యమ్మున నధిపా.

క. భాసురము సకలసుకృతని
వాసము పౌరాణికము శు♦భప్రద మఘసం
త్రాసకరం బగు నీయితి
హాసము వినుపింతు మాన♦వాధిప! వినుమా.

గీ. రాజసత్తమ! ధర్మప♦రాయణుండు
సకలవేదాంతశాస్త్రవి♦శారదుండు
బ్రహ్మమానసపుత్త్రుండు ♦ పరమమౌని
తిలక ముద్దాలకాఖ్యుండు ♦ గలఁడు ధరణి.

చ. జననుతమై తదాశ్రమము ♦ చందనసాలరసాలతిందుకా
ర్జునఘనసార నింబనికు♦రుంబకదంబతమాలమాలతీ
పనసపలాశవంజులల♦వంగ కురంటకనారికేళభూ
జనికరభాసురంబయి ర♦సాస్థలి నెన్నిక కెక్కఁ భూవరా.

సీ. మందారచంపక ♦ మల్లీలవంగపు
న్నాగ జాజీపరిసూ ♦ నావృతంబు
సంచరత్పికశుక ♦ చక్రవాకమయూర
హంసకారండవా ♦ ద్యండజోంబు
నీరపర్ణానిలా ♦ హరతపశ్సిద్ధ
సిద్ధసంయమిసంఘ ♦ సేవితంబు
సారసలీలఫుల్ల ♦ సారసలలితకా
సారసంచయచర ♦ త్సారసంబు
గరుడగంధర్వకిన్నర ♦ కామినీని
షేవితలతానికుంజంబు ♦ శ్రీకరావ
నీరుహోపహృతశ్రాంత ♦ నిఖిలపాంథ
కశ్రిమంబగు నుద్దాల ♦ కాశ్రమంబు.

క. ఏతాదృగాశ్రమంబున
ఖ్యాతిగ నుద్దాలకుండు ♦ ఘననిష్ఠుండై
వాతాంబుపర్ణ భక్షకుఁ
డై తప మొనరించుచుండు ♦ వనిశము నెమ్మిన్.

ఉ. అంతట నమ్మునీందుశిఁడుని ♦ జాశ్రమభూమికివచ్చుచున్నను
స్వాంతునిఁ బిప్పలాదముని ♦ వారిజబాంధవతుల్యతేజు న
ల్లంతనె చూచియెంతయుర ♦ యంబునఁదోడ్కొనివచ్చిభక్తిచే
సంతస మొప్ప నాసన మొ ♦ సంగి సపర్యలచించియిట్లనున్.

క. స్వాగతమే మునివర! భవ
దాగమనం బేమిటికి మహాధ్వశ్రమమే
లాగునఁ జన వచ్చితి భవ
రాగాదివిహీన పిప్పలాదమహాత్మా.

క. కావున నరుదెంచినపని
యే వినఁగోరెద ముసీంద్ర! యెటీఁగింపు మనం
గా విని యతఁ డిట్లనియెఁ ద
పోవిఘ్న మొసర్పఁ దలఁచి భూవరనాథా.

గీ. అనఘ ని న్నన వచ్చితి నన్యకార్య
మేమియును లేదు గావున భీమరోమ
హర్షణంబు మహాతపం బొచరించి
తివి కళత్రాగ్రహణబుద్ధిఁ దివిరి విడిచి.

చ. మునివర నీవు దక్ష మునిముఖ్యులు పుత్రికళత్రవంతులై
ఘనతరవంశసంగ్రహణకాంక్ష వసించిరి పుణ్యవంశనా
శన మొనరించుకంటె నఘసంచయమెద్దియు లేదు వంశర
క్షణమె పవిత్రధర్మ మటు గావున దారఁబరిగ్రహింపుమా.

క. ఇలలో సురమునిపితరులు
కలకాలము నిర్మలోద కాంజలికాంక్ష
ల్గలిగి వసింతురు గావున
గులము నిలుపవలయు మనుజకోటికి మానీ.

గీ. ఏవ్వానికిఁ బుత్త్రిసంపద ♦ నివ్వటిల్లు
నాతఁ డిహపరలోకసౌ ♦ఖ్యంబుఁ జెందుఁ
బుత్త్రిహీనుఁడు సుగతిని ♦ బొందఁ డనఁగ
నతని కిట్లను ముద్దాల ♦కాఖ్యమాని.

గీ. మౌనికులచంద్రి! ధాత్రి నే ♦మానవుండు
సరవి విధిపూర్వకంబుగ ♦ సన్న్యసించి
మరల గార్హస్థ్యధర్మక ♦ర్మముల నడుచు
నాతఁ డతిఘోరనరకంబు ♦లందుఁ బడును.

క. వాసిగ నే ఁడుపవాసము
జేసెద నని తలఁచి పిదపఁ ♦ జేయనిమనుజుం
డోసంయమివర! నరకా
వాసుండై దుఃఖి యగుచు ♦వర్తిలుచుండున్.

క. ధీమంతు లగుతపోధను
లోమునివర! తపము సేయ ♦ నూహింతురు గా
దే మదిని దపోవిఘ్నము
గామంబునఁ జేయ నాకు ♦ ఘనమే చెపుమా.

వ. అనినం బిప్పలాదుండు వెండియు నిట్లనియె.

క. చిత్తంబున నియమించుని
మిత్తము రిత్త యగునేని ♦ మేదినిఁ బ్రాయ
శ్చిత్తము గల దఘుతతి కిం
చిత్తు ఘటింప దని మనువు ♦ సెప్పఁగ వినవే.

క. అని తెల్పి పిప్పలాదుఁడు
సనియె నిజవాసమునకు ♦ సంరంభమునం
జనుదెంచె బిదప వనజా
సనుఁ డుద్దాలకమునీంద్రు♦సమ్ముఖమునకున్.

ఉ. వచ్చినఁనల్వఁ గాంచి ముని♦వల్లభుఁడర్ఘ్యము పాద్యమాసనం
బిచ్చికరంబుమెచ్చిక్కు-లిడి ♦ యిట్లనిపల్కెఁబ్రజాధినాథమీ
రిచ్చటి కేల వచ్చితిరొ♦యేమిపరీయోజనమో సమస్తముం
మచ్చిక నానతిం డనఁగ ♦ మౌనికిఁ బంకజగర్భ డిట్లనున్.

గీ. అనఘ నిన్నన వచ్చితి ♦ నన్యకార్య
మేమియును లేదు కావునఁ♦గోమలాంగి
వంశకరి శీలవతి పద్మ♦వదన యైన
వనిత నిచ్చెదఁ గైకొమ్ము ♦ మునికులేంద్ర.

క. అన విని మునివరుఁ డబ్జా
సనుఁ గని యిట్లనియె బ్రహ్మ♦చర్యవ్రిత మా
త్మను నాచే నియమిత మై
తనరఁగ నీ కిట్లు వలుకఁ ♦ దగునే దేవా.

క. సన్న్యాసినైన నన్నిటు
లన్యాయోక్తులను బలుక ♦ నర్హమె దేవా
కన్యాగ్రిహణముకఁజెఁ ద
దన్యాదేశం బొనర్తు ♦ నానతి యీవే.

క. అనవిని మునివరుఁ గనుగొని
వనజోదరుఁ డనుఁ ద్వదీయ♦వంశోన్నతికై
గుణశీలవృత్తములు గల
వనితామణి నీకు నొసగ♦వచ్చితి మాసే.

గీ. కావున మదాజ్ఞచే గన్య♦కను బరిగ్రి
హింపు కాకున్న నేను లో♦కేశ్వరుండ
నైతినేనియు నీకు ము♦న్నాత్మజుండు
సంభవించు నతఁడు నీకు ♦ జాయ నొసగు.

గీ. సకలవేదాంతతత్త్వవి♦శారదుండు
గుణగరిష్ఠుండు సుతుఁడు గ♦ల్గును ననంత
రమున గుణవతి రమ్యాంగి♦రాజతనయ
కంబుకంధర పత్నిగాఁగలదు నీకు.

క. అన విని యుద్ధాలకుఁ డి
ట్లనుఁ బంకజగర్భ!యుష్మ♦దాలాపము నేఁ
డన్యథ మగు నారి నెఱుఁగని
మనుజుం డాత్మజునిఁ గనుట ♦ మహిలోఁ గలదే.

గీ. ఆలి లేనివాని ♦ కాత్మజు లెటు సంభ
వింతు రబ్జగర్భ! ♦ విశ్వసింప
రాని దయ్యె నాదు♦మానసమున నీదు
వచన మనిన నల్వ ♦ వాని కనియె.

చ. మునికులనాయకా! వినుమ♦మోఘముగానిమదీయభాషణం
బన్యథముగాదు కావునని♦జాత్మోదలంపునాచికేతుఁడ్డ
తనయుఁడు సంభవించును బ♦దంపడి చేకుఱు ధర్మపత్ని నీ
కనియెఁగించితాఁజనియె♦నంబుజగర్భుఁడుభూవరోత్తమా.

క. వనజభవుఁ డేఁగుపిమ్మట
మునివరుఁడు తదీయవాక్య♦మును మిథ్యముగా
నొనరింపఁ దలఁచి వసియిం
చెను వనమున ఘనతపంబుఁ జేయుచు భక్తిన్.

వ. జననాథాగ్రిణి సంయమీంద్రుఁడు తప♦స్సంతప్యమా
నాంగుఁడై
వనమందుండఁగనొక్కకాలమున♦స్స్వప్నంబుసిద్ధించినం
దున వీర్యస్ఖలనంబు గాఁగఁ గని చే♦తోవిధిఁ జింతించి జీ
వనజాతంబున విందిర్యంబునిచి త♦త్పద్మంబు గావించిసూ
త్రనిబద్ధంబుగ; జాహ్నవీసలిలమ♦ధ్యంబందు వైచెన్.

ధృతి.

వ. ఇవ్విధంబునఁ గావించి నిజాశ్రమంబునకుం జని యుద్ధాల
కుండు మహాతపంబు సేయుచుండె నని వైశంపాయనుం
డెఱింగించిన జనమేజయుం డటమీఁదికథావిధం బెట్టిదని
యడుగుటయు.

మ. తరుణీనూతనకామ కామమదమా♦త్సర్యాదిషడ్వర్గవై
రిరమాభాసురధామ ధామజితహే♦లిపర్యస్ఫురత్కాశ కా

శరమాసోదరహారహీరసుమన ♦ శ్శ్రీవాలినీశారదా
శరదభ్రావళికుందచందస విభా ♦ స్వత్సచ్ఛకీర్తిస్తుతా.

నిరోష్ఠ్యమణిగణనికరము.

కరుణరసజలధి ♦ ఘనశుచికలితా
సరసిజ దళజిత ♦ శయనయనరుచీ
ధరణిధరనుతశీ ♦ తగుణయశస్కా
అరిగహనదహన ♦ యతిజనభక్తా.

గద్య. ఇది శ్రీరఘురామ పదారవింద మరందరసాస్వాద మధుపాయమానమానస శారదానుగ్రహకటాక్షపరిపాదలబ్ధ సరసకవితా ధురంధర మల్లికార్జునపౌత్ర వేంకటనాయక తనూభవ మల్లికార్జున యశోధాత్రేయ మిక్కిలి మల్లికార్జున నామధేయ పరిణీతం బైన నాచికేతూపాఖ్యానం బనుమహా కావ్యంబునందు పరిథమాశ్వాసము సంపూర్ణము.

శ్రీరస్తు.

శుభమస్తు.

నాచికేతూపాఖ్యానము.

ద్వితీయాశ్వాసము

శ్రీవాడకేవుకులపా
రావారాత్రేయ విబుధ♦రాట్టతిగేయా
భావజనిభకాయా పృ
థ్వీవరనుతగుణనికాయ ♦ వేంకటరాయా.

గీ. అవధరింపుము జనమేజ♦యక్షితీశ్వ
రాధినాథున కిట్లను ♦ వ్యాసశిష్యు
డధికజవదానసందాని♦తాశ్వధాని
రాజిలుధరిత్రి సాకేత♦రాజధాని.

ఉ. ఆనగరంబునందు గల♦హర్మ్యములన్ విహరించుచుండుకం
జానన లభ్రిమార్గసరి♦దంబులఁ దోఁచు నిజాననంబు లెం
తే నలినైకభావమునఁ♦దేజరిలం గని తత్పరీక్షకై
ప్రూని చరించుబింబములు ♦ మోము లటించు గ్రిహింతు

రెంతయున్.

ఉ. ఆపురిలో గభీరపరి ♦ ఘాంబు వివృత్సదతు ల్తదంతర
వ్యాపిరసాతలంబున క♦వారణలీలలఁ జొచ్చినాగక
న్యాపతి వత్తరత్నములు ♦ నచ్చటవెల్వడి సాల మెక్కుచో
గోపతిదత్తకల్పసుమ♦గుచ్ఛములుం గొని తాల్తురెప్పుడున్.

మ. ఘనవాతాహతి కోర్వలేక తరళా♦కాశస్థితి న్మాని వా
రణరూపంబులుదాల్చిబృంహితముగ♦ర్జాస్ఫార్తి గాదానవా
ర్ధుని ధారాంబువు గాఁగదంతరుచివి♦ద్యుత్కాంతిగాఁదత్పురిన్
వనరాశిస్థితిఁ బూనుఁగార్మ్మగులనా♦వర్ణ్యంబులయ్యెంగరుల్.

ఉ. పాటవమొప్పఁదెమ్మెరకుఁ♦బాల్పడఁజాలదొకింతయున్నితా
ఘాటజవంబు నెమ్మదికిఁ ♦ గల్గ దహా వినిబద్ధవృత్తి యుం
కేటిరయంబు వాని కని ♦ యొన్నుచుఁ దత్పురరాజవీథులక్
ఘోటకము ల్చరించు ఖుర♦కోటివిఘట్టితభూతలంబులై.

ఉ. అంబుజసంభవుండు చతు♦రాననుఁడై మును దానునాల్గువే
దంబులు నుంబఠించెనుబ♦దం; బొకమోమున మేమునాల్గువే
దంబులఁగల్గుసంహితప♦దక్రమముల్ జటయున్ వచింతుమం
చంబుజగర్భ మెచ్చెరు ధ♦రామరసంఘములప్పురంబునన్.

క. రాజులు భుజబలజితపర
రాజులు పరభీకరాజ♦రాజులు రవిజి
త్తేజులు పావనతమగుణ
రాజులు వెలయుదురు నగర♦రాజమునందున్.

గీ. రాజశేఖరసంతతిఁ ♦ దేజరిల్లి
స్వాధిపత్యంబు గాంచి యా♦శావసత్వ
మునఁ బ్రిబలె నంచు నెంతురు♦ఘనుఁ గుబేరు
నాళ యొక్కింత లేక వై♦శ్యజను లచట.

చ. అలనగరంబునందు గల♦యంఘ్రిజు లుంచినరాజసంపుకు
ప్పలుగగనంబుముట్టఁగని ♦భానుహయంబులుతృప్తి దీఱఁగా
నలతుచు మెక్కినిక్కియప♦రాద్రికి వే చనుచుండుఁగానిచో
నలవమునే దినంబులకు♦నాసమయంబునఁగార్య్యమిమ్మహిన్.

గీ సమరముఖమున హరియైన♦శంభుఁడైన
నింద్రుఁడైనను మమ్మ జ♦యింపఁగలరె
యనుచు వీరోక్తి లాడుచు ♦ ననుదినంబు
వీరభటు లుండు రప్పుర♦వీథులందు.

సీ. నెలనైన బండుచె♦న్నెలనైన నిరసించు
ముద్దునెమ్మోగమును ♦ మొలకనవ్వు
చరమున మేరుమం♦దరముల హసియించుఁ
గోమలకంఠంబు ♦ కుచయుగంబు
సారంగముల మద♦సారంగముల గెల్చు
నలువువేనలిసారు ♦ నడలతీరు
మీలను జీమల♦చాలు నవ్వుఁగఁజాలు
వాలుఁగన్నులబారు♦వన్నెయూరు

గలిగి వెలయించు మధురవా♦క్యముల హొన
భావశృంగారగరిమలఁ♦బ్రిబలి యతుల
నైన విటులనుగాఁ జేయ♦సర్వా లగుచు
వారసతు లుండు రప్పర♦వరమునందు.

సీ. కలికిరో నీయారు♦గంటి నదేకాదు
వాడెను జనుమ్ములఁ♦వనజనయన
పథికేంద్రి ఋతు వేఁగి ♦ పరికింప నెల దప్పె
నటుగాన వాడెఁ బ♦యస్సులేక
పికవాణి యెదపంపు♦టకుఁ గాల మెయ్యది
మా కెఱిఁగింపుము ♦ ప్రీకటముగ
యీనినపిమ్మట నెద♦పంపుటకుఁ గాల
మని యెఱుంగవె నసి♦కాగ్రిగణ్ఠి
యనుచుఁ బొంథజనులతోడ ♦ ననుదినంబు
హేతుగరోభక్తి లాడుచు ♦ నెదలు గరఁగఁ
మధురగానంబుచే యువ♦మనము గొనుచు
శాలిపాలిక లుందు శా♦పోలియందు.

సీ. మామాట లాలించి ♦ రా మోసరసకు ము
దం బొసంగుము విడం♦బంబు లేక
సాకువలయము నీ♦వేకదృష్టి నొసంగు
మన నిత్తురే సత్య ♦ మరసి చూడ

నాచికేతూపాఖ్యానము.

బొలరాజీవంబు ♦ భవదధీనం బగు
నమ్మ మన్మతవచ♦నమ్మ గాదు
పటనాగ్రగణ్య మా♦కసారసము గొని
పొమ్మ నీయాన గ♦రమ్మటంచు

పడసవాక్కోకిపవాక్కర♦చన మనోజ్ఞ
శబ్దములఁ బౌరజనులతో ♦ సంభ్రమమునఁ
జల్పుచు నరేంద్ర మన్మథ♦సాయకములు
వికీయింతురు పుష్పలా♦వికలు వీటి.

గీ. ఆపురంబున కధిపతి♦మై తనర్చె
రఘుపతి యసంగ ధరణీవ♦రాధినాథుఁ
డతఁడు భూలోకదేవేంద్రి♦డసంగ నెగడె
వర్ణనీయమహాశై భ♦వంబువలన.

స్రీ. అవనిదేవతలు వి♦ద్యావిచక్షణు లైరి
సతులు పాతివ్రత్య♦సహిత లైరి
పరిపక్వసస్యమై ♦ పరగెను ధారుణి
నెల మూఁడువానలు ♦ నేలఁ గూరిసె

జారచోరాధుల♦సంచారము లణంగె
నఖిలధర్మంబులు ♦ సధివసించె
మనుజులు సర్వసం♦పత్సౌఖ్యయుతు లైరి
మరితసంఘంబులు ♦ దొలఁగి చనియె

సకలయజ్ఞాదిసత్క్రితు♦సంఘ మవని
వెలసె వర్ణాశ్రమాచార♦విధులు దనరె
నబ్జపాణి వసించె ధరా♦ధినాథ
రఘుపతిప్రభు పాలించు♦రాజ్యమందు.

క. ఆమాసవాధిపతికి సు
ధీమత్సుకృతజ్ఞనామ♦ధేయులు సుతులు
ద్దామములు శాత్రవగర్వవి
రామములు వెలయుదురు రామ♦లక్ష్మణులవలెన్.

గీ. ఆమహామహుపుత్త్రి యై ♦ యవనిఁ బరగె
సజలజలధరనిభవేణి ♦ జలజపాణి
కుందసుందరరదన రా♦కేందువదన
చంద్రిమతి యనుపేరిటి ♦ జలజగంధి.

ఉ. సారతరప్రభాతిశయ♦చంచలవృత్తుల మంచు మాటికిం
దారలు దీవ్ర మాతపము ♦ దద్దయు భక్తి నొనర్చి సుస్థిరా
భారమణీయమై వెలయు♦భామపురర్భవజన్మ మందిశ్రీం
గార మెలర్ప రాజిలెను♦గా తప మున్న నసాధ్యమున్నదే.

చ. రమణివిరాజదూర్ధ్వపద♦రమ్యతకై సరిరాక యోడి కూ
ర్మము మదిఁ జింతఁ బేర్కొన దిరంబుగ నూత మునింగి
సిగ్గునన్
భ్రమత పహించియుండె నట♦నాఁటికినేఁటికిఁజూడధాత్రిను
త్తములు సహింతురేపరకృ♦తంబగుభూరిపరాభవోన్నతిన్.

గీ. కలికిరమణీయజానుయు◆గ్మమ్ముసోయ
గెమ్ము గనుంగొని శాలిగ◆ర్భములు వాడి
యేపొడఁ గాకున్న వానికి◆నుర్వీ జనముఁ
గనఁగఁ దలవంపు రా నేమి◆కారణంబు.

క. అంభోజనేత్రితొడలకు
రంభాస్తంభంబు లీమ◆రా జాలక సం
రంభంబు దనరఁ బోరలు వి
జృంభింపఁగ నుండెఁ జేవ◆చెడి కానలలోన్.

క. ఆనారీమణిపిఱుఁదులు
కోనుం బొక్కిలియు నారు◆గణుతింపంగా
మానుగ ననంతలీలం
భూనెను సాంగత్యగుణము◆పో దెవ్వరికిన్.

క. కరములు రమణీయరమా
కరములు కులిశాబ్జమీన◆కమలజరేఖా
కరములు పల్లవశోభా
కరములు విలసిల్లె నౌర!◆కాంతామణికిన్.

గీ. భాసురస్వర్ణకుం◆భంబు లీడనవచ్చుఁ
బటిక వెట్టుక కాంతి◆పరిబలెనేని
కనుసీయపుష్పగు◆చ్ఛముల నీడనవచ్చు
నుర్వీలో నవి వాడ◆కుండెనేని

పరమై నగజనిమ్మ♦పంపు లీ డనవచ్చు
నిత్యమై సతాకాంతి♦నిలిచెనేని
రమణీయఘనభూధ♦రంబు లీ డనవచ్చు
మృదుతరగుణ మందు♦మెలఁగెనేని

భవ్యవరరాజకృతకర♦స్పర్శ గాఁగ
సైఁచి యుండిన ధాత్రిని ♦ జక్కివాక
పక్షిరాజంబు లీ డని ♦ పలుకవచ్చుఁ
గన్నియలమిన్న బల్వన్నె ♦చన్నుఁగవకు.

క. దరము నలినాక్షి గమనుం
దర మగుకంధరముచారు♦తకు నోడి మహా
దర మమర నకూపారో
దరమునఁ బడి డాఁగి యుండె ♦ ధవళద్యుతియై.

గీ. పద్మసంభవుండు ♦ భాసురరూపంబుఁ
జేసి తనకు రుచి సృ♦జింపఁ డయ్యె
ననుచు బింబ మటుపి ♦ నతితపం బొనరించి
సకియమోవి యగుచు ♦ సంభవించె.

గీ. తిలపుమంబు చూచి ♦ దిద్దెను గాఁబోలు
నలిసభవుఁడు చెలియ♦నాసతీరు
కాక యున్న దాని♦కమనీయగము ధీని
క్కొల్లు సంభవించు♦నిద్ధరిత్రి.

గీ. భువి నవశ్రీలతోఁ ♦ గముఁబొందు నేయు
వీనుఁగవ గల్గి విలసిల్లు ♦ మానసేత్రి
యగుట మానవనాయక ♦ యప్పుడంతి
చ్లోఁ గాంతలలో నవ♦శ్రీ యనంగ.

గీ. కలికిరమణీయముఖమును ♦ గెలువఁ బూని
కమలము సహస్రిదళములు♦గలిగి వదన
చారుతకు నోడఁ గాకున్న ♦ సరసిజమున
కవని యేల లభించు ఘు♦నాప్రీతిష్ఠ.

గీ. రమణిరమ్యావదన ♦ రాజీవమునఁ గల
పరసవచన మధుర♦సంబుఁ గ్రోల
వ్రిలినట్టిషట్పు♦దాలియో యనఁగను
గోపు మీఱు దాని♦చూపు లమరు.

సీ. మధుపానవర్తన ♦ మాని చరించిన
షట్పదప్రకరంబు ♦ సాటివచ్చు
విషరాశిసంగతి ♦ విడిచి వర్తిలె నేని
శై వాలతతి పొంచు ♦ సలుపవచ్చు
జలము వోయినతఱి ♦ వెలిబోఁకున్నను
జలధరవర్గంబు ♦ సమమువచ్చు
దోషగుణంబులఁ♦దొలఁగి వర్తిలెనేని
యిందనీలాశ్మంబు ♦ లీడువచ్చు

ధరణినాయక పొసవుల్లై ♦ నిరుపమాన
నీలపర్ణవిభాసమ♦స్వీతము లయు
మొఱుఁగుల్లై సాందర్శితరముల్లై ♦ మిసిమి వెలయు
చందర్శివదనాశిరోరుహ♦జాలమునకు.

గీ. అంబుదంబు గెల్చు గంబు♦కంధరవేణి
చిలుకఁ జులకఁజేయుఁ ♦ గలికిపలుకు
లంబుజంబు మీఱు ♦ బింబాధరమొగంబు
మీల నేలు బొల ♦ వాలుఁగనులు.

చ. కలువలఱేఁడు రేల్వగలు ♦ కాంతులచే విలస్మ్లుచుండినన్
నలినము లబురాకలకు ♦ నై జవికాసము లందియుండినన్
అళినికరం బహర్నిశము ♦ నార్పులువెట్టక సంచరించినన్
జెలియముఖాలకాముులకుఁ ♦ జెల్వగుసామ్యము వచ్చు భూవరా.

గీ. చందర్శిమతిముఖవేణికా♦జఘనములకు
నబ్జఘనచక్రిగరిమసా♦మ్యంబు నొందె
యువతిలోచనవకోజ♦యుగ్మములకు
నబ్జఘనచక్రిగరిమసా♦మ్యంబు నొందె.

గీ. ఉత్తమాంగమైన♦యువిదకుఁ దగ దని
మధ్యమాంగసృష్టి ♦ మానెనేమొ
కమలజన్మఁ డట్లు ♦ గాకున్న నఖిలాంక
కములయట్లు కాను ♦ కానరాడె.

ఉశ ణ: నాచికేతూపాఖ్యానము.

సీ. కాలైనచీమల♦బారుసారును గేరు
నారియొయారంపు♦టూడుతీరు
బంగరుబొంగరా♦ల్వొంగు గుంగఁగఁ జేయు
నంగనరంగుమె♦ఱుంగుఁజనులు
మే లైనబలుగంపు♦మాల నేలఁగఁ జాలు
బాలికనీలంపు♦వాలుఁగనులు
పెంపుమీఱుఁగఁ బవడంపు♦సొంపు హరించుఁ
జంపకనాస ♦ నిర్దంపుమోవి

యన్నుమిన్నునగపు ♦ చెన్నగువెన్నెల
నెన్నుఁగన్నెమోము ♦ పున్నమనెల
కన్నుఁ దిన్ననగుచు ♦ నున్నది బంగరు
వన్నె నవ్వు మేన ♦ పన్నెలాఁడి.

సీ. అంభోజముల నైన ♦ నంభోదముల నైనఁ
గుంభికుంభముల్లై నఁ ♦ గొంచెపటుంచు
రంభాతరువున్నై నఁ ♦ గుంభినీస్థలి నైన
నంభోజరిపున్నై న ♦ నపహాసించుఁ
దిలసుమంబుల నైనఁ ♦ గలహాంసగతి నైన
పలరాజువిలు నైన ♦ బడలుపటుంచు
వెలరాల నైన వె♦న్నెల నైనఁ బసిఁడివ
న్నెల నైనఁ గినుకచే ♦ నలుగఁజేయు

నఖీకుంతలకుచమిథు♦నాంకయుగ్మ
కటితటాననానాసికా♦గమన భ్రూయు
గనఖహాసాంగకాంతులు ♦ గలిగినటి
బాల భూపాల! యీక వేయి♦పలుకు లేల?

గీ. కమలవైరిపరిసారమా♦తరిమునఁ బంక
జంబు లత్యంతముకుళీకృ♦తంబు లగుచు
జందరిమతి ముఖచండరిపరి♦సారణమునఁ
గన్నుఁదమ్ములు వికసించె ♦ నన్న భళిరె.

క. తరుణి నయనోరునాసలు
హరిణీరంభాతిలోత్త♦మాత్యాకృతిభా
సురలీల నేలుచో న
న్యరమణులీ డనఁగఁ దగునె ♦ యయ్యంగసకున్.

గీ. బోటికొప్పు ఘనంబుతో♦సాటికొప్పు
భామనెన్నుదు రరచంద♦మామ నెన్ను
నింతిగతి నిరసించును ♦ దంతిగతిని
చెలువనెమ్మోమ్ము కలువల♦చెలువు నేలు.

క. ఏతాదృగ్గుణసాంద
ర్యాతివయస్సునఁ దనర్చు♦నయ్యింతికి నో
భూతలనాయక ! సురవర
కాతరలోచనలు సవతు♦గారు తలంపన్.

క. ఆసారసాక్షికనక
ప్రాసాదాగ్రంబునను నిరంతరము మహో
ల్లాసంబున నాత్మ్రేయస
శీసంయుతయై వసించుఁ గిరిడానిరతిన్.

గీ. అంత నక్కాంత యెంతయు సంతసమున
నాదిపుష్పసమాగమం బాత్మఁ దెలిసి
జనకుఁ డైలోక్యవిఖ్యాత ఘనచరిత్ర
జనకుఁ గని యిట్టు లనియె నో జనవరేంద్ర.

క. మానవనాయక ! గంగా
స్నానము గావింప నిపుడ చనియెదవడి నా
కానతి యొసంగుఁడన విని
యాసరనాథుండు దనయ కానతియిచ్చెన్.

సీ. తమ్ములఁ మించుపాదమ్ములఁ గాంచన
రమణీయనూపురారవము సెలఁగఁ
గటిభాగమున నున్న కాంచనోడ్యాణంబు
గంటలు గళుగళ్లఁగళ్లనంగ
మించుసోయగమును మించునెమ్మోనిపై
సిరి మించుచెంగావిచీర దనర
బంగరుబొంగరాల్పస మించుచన్నవ
రంగైనపైఠణీకై మెఱయ

తనదువెనువెంట నిజసఖీ♦జనముగొలువ
వేడుకలు మీఱఁగా జల♦క్రీడ సేయ
నాత్మఁ దలపోసి మదగజ♦యాన మలర
వచ్చె జాహ్నవిచెంత క♦మ్మచ్చెకంటి.

గీ. వచ్చి కమువేడ్క మీఱ న♦వ్వారిజాక్షి
సకియలందఱు కట్టువ♦స్త్రములు విప్పి
పావడలు దాల్చి డిగ్గిరి ♦ భావజాస్త్ర
సంఘమో యన జాహ్నవీ♦జలమునందు.

గీ. ఆతలిరుఁబోండ్లు చన్నంటి♦లోఁతు సొచ్చి
హెచ్చి జలకేళిఁ జేయ న♦య్యిందుముఖుల
మోము లబ్జంబు లని వచ్చి ♦ మొరసి తచ్చి
రోజములఁ జూచి షట్పద♦రాజిమూఁగె.

గీ. కామినీకుచహారిదగ్ధి ♦ కలిత యగుచు
శారదానది కైవడి ♦ జహ్నుతనయ
దేజరిలెఁ దత్కచపరిభ్రా♦భ్రాజమాన
యగుచుఁ బిమ్మటఁ గన నొప్పె ♦ యమునభంగి.

శా. బాలాకర్కశపీనదుర్భరమహా♦వక్షోజఘూతంబులం
గాలుష్యంబువహించిమీఱఁగదుభం♦గంబందిభంగంబులు
ద్వేలాంతర్గతవేగ మొప్పఁ జని త♦ద్వ్యుత్తస్తనాలేపయు
గ్లీలాచందనకుంకుమాగరు రస♦శ్రీలన్ హరించెన్ ధృతిన్.

క. ఒకకాంతామణిబాహువు
నొకకాంత మృణాల మనుచు ♦ నొగిఁ గైకొన వే
ఱొకకాంత యెడిసిపట్టెను
బ్రికటమ్ముగఁ దత్కరంబుఁ ♦ బద్మభ్రాంతిన్.

సీ. జలజంబులను జిమ్మి ♦ చెలి యోర్తు జడిపించు
మరుఁడ నే నని యొక్క♦సరసిజాక్షి
నది దాని బెదరించె ♦ నంగజహరుఁడ నే
నని సితాబ్జము శిరం♦బున ధరించి
తోయ్యలి యోర్తు కు♦త్తుకబంటినుండి యే
శశి నంచు భ్రమియించె ♦ సకియ నోర్తు
నదియు గై వాలావృ♦తాంగియై యట దేలి
యే రూపు వని దాని♦యే పణంచె

నువిద లందఱు నీరీతి ♦ నోర్తు నోర్తు
విపులవేషంబులను జడి♦పించు చుదక
మున మునుంగుచు నట దేలు♦చును సలీల
సలిలకేళి యెసర్చి రు♦త్సాహలీల.

క. ఈరీతిం జలకేళి
న్గారవమునఁ జేయ జలము♦నం జంద్రిమతీ
నారీమణి సూతాన్వృత
సారసరాజంబు గాంచె ♦ సంతసమొప్పన్.

క. కనియప్పుంకేజముఁ గై
కొని జాహ్నవి వెడలె దత్సఁఖులతో హీరాం
బునిధివలన సచ్చర లను
వనితలతో వెడలుపద్మ♦పాణి విధమునన్.

ఉ. కూలముఁ జేరి చంద్రమతి ♦ కుంతలముల్దడియొత్తి వేడ్కచేఁ
జేల ధరించి పంకజము ♦ చేఁ గొని నిల్చినయంతమాత్ర వ
వ్వేళను దన్నివిష్టముని♦వీర్య మమోఘము గాన మేదినీ
పాల! తదీయనాభితల♦వాసతఁ గాంచె నుదంచితంబుగన్.

క. ఆకాలంబునఁ జంద్రిమ
తీకామిని సలిలకేళిఁ ♦ దేలి నిజసఖీ
రాకేందుముఖులు గొల్వఁగ
శ్రీకరమై వెలయు సౌధ♦శిఖరము నెక్కెన్.

సీ. దినదినకాంతిమముచే ♦ దివ్యవిగ్రహ మైన
వెలఁది కంతంత వే♦విల్లు వోడమె
సారసాక్షికి వింత♦చపుల నింపులు గల్గె
మించుల మించునె♦మ్మోయి కృశించె
రాకాసుధాకర ♦ రమణీయపాండుర
కాంతిచేఁ గనుపట్టె ♦ గాంతమోము
కలికినేత్రములు వి♦కసితసితాంభోజ
రాజమానంబులై ♦ తేజరిల్లె

నమము బయలయ్యె నడ లెల్ల♦జడతఁ బడియెఁ
గల్మి తనరారెఁ బొక్కిలి ♦ గాననయ్యె
నలసత దనర్చె నబ్భావ♦రాధినాయ
కాత్మజకు గర్భ మంతంత ♦ యధికమయ్యె.

గీ. పొలుపు మీఱినట్టి ♦ పూవుగుత్తులపైని
వ్రాలినట్టి మధుక♦రములరీతి
చంద్రమతిలసత్కు-♦చద్వయోపరి సీల
చూచుకంబు లపుడు ♦ చూడ నొప్పె.

గీ. కారుక్రమ్మ్మచున్న ♦ కనుఁగవఁ గలనల్ల
దత్కు-చాగ్రిములను ♦ దగిలె ననఁగఁ
దనరునీలకాంతిఁ ♦ దత్కు-చాగ్రంబులఁ
గాక చన్నుఁగవను ♦ గలదె నలుపు.

గీ. చంద్రిముఖి యని కవులెల్ల ♦ సన్నుతింప
వారలయమోఘవచనప్ర♦భావమునకొ
పల్లవాధరమో మెల్ల ♦ వెల్లనయ్యెఁ
గాక కవివాక్యములు వృథా♦కరము లగునె.

గీ. ఘనమునీంద్రునిసంగతి ♦ మనకుఁ గలుగఁ
గార్శ్య మిఁక నేఁటి కని రోసి ♦ ఘనతఁ జెందె
ననఁగఁ గొను ఘనత్వంబు ♦ నాశ్రయించె
ఘనులసన్నిధిఁ గల్గుచో ♦ ఘనులు గారె.

గీ. క్షితిపతీశ్వర! యచ్చంద్ర♦మతికి వివిధ
గతుల నీరీతిఁ దనరారె ♦ సతులితముగ
లలితజనలోచనానంద♦కలితరుచిర
లక్షణము లై నదౌహృద♦లక్షణములు.

క. ఈరీతిఁ దనరుగర్భము
నారీతిలకంబు గాంచి ♦ నయనాశ్రిగ యై
ఘోరతరవ్యథ మనమునఁ
బేరుకొనంగా నిటు విల♦పింపఁదొణంగెన్.

ఉ. అక్కట! యిట్టిరూపున మ♦హాదురితంబు ఘటించెనేఁడునే
నెక్కడ కేఁగు దే మనుదు ♦ నెవ్వరిఁ జేరుదు దృష్టివీథిము
న్నెక్కడ నైన మానవుని ♦ నెన్నఁడుఁ గన్గొనలేదుగాననా
కిక్కడు పెట్లు గల్గెనొకొ ♦ యేమి యెఱుంగఁగరాదు
దైవమా.

క. అని బహురీతుల శోకాం
బునిధినిమగ్నాత్మ యగుచుఁ ♦ బొరలెమువనజా
ననఁ గని డగ్గఱఁ జని యి
ట్లని పల్కిరి కన్యకలు మ♦హాదర మొప్పఁ.

క. ఓమగువా చింతిలఁ బని
యే మేతన్మూల మిప్ప♦డెఱిఁగింపుము మా
తో మర్మము విడిచి యనం
గా మానిని వల్కె శోక♦కలితాత్మికయై.

గీ. ఏమి చెప్పుదు మీచెంత ♦ నింతులార
పురుషుఁ డేరూపువాఁడో నే ♦ నెఱుఁగకున్న
గర్భ మయ్యె మహాద్భుత♦కారణంబు
గాన నింతకుఁ జింతింతు ♦ మానసమున.

గీ. ఏమి సేయుదు మదిని నూ♦హించి తెల్పుఁ
డిందుముఖులార! మీర లా♦నంద మలర
ననినఁ బదాక్య మాలించి ♦ యానతాస్య
లగుచుఁ గన్యలు మరల ని♦ట్లనిరి తలఁచి.

క. ఓమానిని! దీనికి మా
కేమియుపాయంబు దోఁచ♦దెడ నూహింపన్
వేమఱు నేతన్మూలము
నీమదికే తెలియవలయు ♦ నీరేజముఖీ!

క. నరుఁడో కిన్నరుఁడో ఖే
చరుఁడో సాధ్యుండొ రాత్రి♦చరుఁడో యేత
ద్దురుగర్భకారణము మా
కెఱుఁగంగా రాదు పూర్ణ♦మేందునిభాస్యా.

క. కావునఁ దదవ్యాకృతాంతము
నీవే యెఱిఁగింపు మాకు ♦ నిక్కంబుగ శం
కావిరహితమతివై రా
జీవాయతనేత్రి రాజ♦సింహసుపుత్రీ.

చ. అన విని పల్కెఁ జంద్రమతి ♦ యయ్యెడఁ దొయ్యలులార! తొల్లి నే
జనకునిశాసనంబు గొని ♦ జాహ్నవికిం జలకేళి సేయఁగాఁ
జనుసమయంబునం బురుష ♦ సంగమ మేమియు లేకయున్న న
య్యెనపుడు గర్భమింతకుమ ♦ తేమియొఱుంగను నమ్ముఁడీ మదిన్

ఉ. ఇంతయు నిక్కమై యమరు ♦ నిక్కథ నేనెఱిఁగించినట్లు భూ
కాంతునిచెంత కేఁగి కడు ♦ గారవ మొప్పఁగ విన్నవింపుఁడే
కాంతమునందునున్న యెడఁ ♦ గన్నియలార యటంచుఁ దెల్పి యా
క్కాంత ధరాస్థలిం బడియె ♦ గాఢవిషాదనినాదకంఠయై.

గీ. మహిని బడినచంద్ర ♦ మతి లేవనెత్తి క
న్యకలు రాజసన్ని ♦ ధికి రయమున
నరుగుదెంచి మ్రొక్కి ♦ శిరమునఁ గరపుట
మమరఁ జేర్చి పల్కి ♦ రధిపుఁ గూర్చి.

గీ. రాజరాజ! భాను ♦ తేజ! మహారాజ!
యభయ మిమ్ము మనవి ♦ యాదరమునఁ
జిత్తగింపుమా భ ♦ వత్తనూజకు గర్భ
మయ్యె వినఁగ నది మ ♦ హాద్భుతంబు.

క. ఏపురుషువలన గర్భము
ప్రాపించెనొ మాకుఁ దెలియ ♦ రా దింక ధరి
త్రీపాల! యనిన విని రఘు
భూపాలుం డుగ్రకోప ♦ పూరితమతియై.

"ఉ. పిమ్మట భృత్యవర్గమును♦బిల్చి రఘుక్షితిపాలుఁ డుగ్గికో
పమ్మ్ర దలిర్ప నిట్లనియెఁ ♦ బాపి దురాశయ వంశనాశ నీ
కొమ్మ్ర గాధవారివన♦కూపమునం బడవైచి రంచు శీ
ఘ్రమ్మ్రున నంచుఁ దెల్పభట♦రాజిధృతావనినాయకాబ్జయై.

గీ. వసుమతీశ్వర! రాకాబ్జ♦వదనఁ జంద్ర
మతిని మృగరాజశార్దూల♦తతిసమేత
విజనవనమున నసహాయ ♦ విడిచి మరల
వచ్చె నయ్యెడ నాత్మని♦వాసమునకు.

గీ. భీకారణ్యభూమి నే♦కాకిని యయి
చింతఁ దనరఁ జరించు న♦ద్దంతిగమనఁ
జూచి వనదేవతలె కమఁ ♦ జోద్యమందు
చుందు రీవంత దీని కే♦ట్లొండె ననుచు.

క. ఆకాలంబునఁ జంద్రమ
తీకామిని యున్నవనికిఁ ♦ దృణబిందుసమా
ఖ్యాకలితుఁ డగుమునీశ్వరుఁ
డాకస్మికముగను వచ్చె ♦ నవనీనాథా.

గీ. వనమునకు వచ్చి కుశదర్భ♦ఫలసమిచ్చ
యంబు గైకొని యేఁగఁ ద♦దాశ్రమమున
తప్తహాటకనిభగాత్రి ♦ ధవళనేత్రి
రాజవరపుత్రి నమ్మునీ♦రాజు గనియె.

క. కనుఁగొని కపు విస్మితుఁడై
మునిచంద్రమతీసమీప♦మునకుం జని యం
వ్వనితామణివృత్తాంతము
మనమున వినఁ దలఁచి పలికె♦ మానినితోడన్.

క. ఎవ్వరిదానవు బాలా
యివ్వనటకు మూల మేమి♦ యివ్వనమున నీ
వెవ్వనితోఁ జనుదెంచితి
వవ్వా! యీవార్త దెలియ♦నంతయుఁ జెపుమా.

క. ఊర్వశివో మేనకవో గం
ధర్వసతీమణివో యటు♦నాగాంగనవో
పర్వేందువదన నీ కో
ర్వం గలచెలులు సామ్య♦మొందుదురటవే.

సీ. విరిఁబోణి నీమేను♦ విద్యుదాకారంబు
కలికి నీపదములు♦ జలరుహాములు
లలన నీజఘనస్థ♦లంబు భూసామ్యంబు
వనిత నీనాభి యా♦వర్తసమము
కాంత నీకుచములు♦ ఘనభూధరంబులు
సకియ నీనెమ్మోము♦ చంద్రబింబ
మతివ నీముంగురు♦ లళిసమూహాంబులు
తరుణి నీరమ్యకం♦ధరము ధరము

చెలియ నీరూపసంపద ♦ జలజభవుఁడు
సావధావమనస్కుఁ డై ♦ భావమునఁ ద
లంచి ముదమునఁ దా సృజి♦యించె నొక్కొ
కాక యారూపు గలదె లో♦కములయందు.

చ. కటకట! భీకరోరుమృగ♦కాననభూమికి భీతిలేక నీ
వెటువలె వచ్చితమ్మ దిన♦కృద్ధనతీవ్రకరాభితప్తవి
స్ఫుటవిపులాశ్మసంఘమున ♦ సుందరమై తగునీపదాంబుజం
బెటువలె నోర్చెనమ్మ! వెత ♦ నెట్లుసహించితివమ్మకొమ్మరో.

గీ. ఇట్టివరరూపలావణ్య ♦ మిచ్చి నిన్నుఁ
గనకసౌధాగ్రమున నుంచ ♦ కనిశ మిమ్మ
హాటవీస్థలి నుంచెనే ♦ హాటకాంగి
యక్కటా! యెంత నిర్దయుఁ ♦ డబ్జభవుఁడు.

గీ. కోప నిక్కాన నున్కికిఁ ♦ గారణంబు
చెలియ భవదీయనామంబు ♦ చెప్ప మనిన
జంద్రిమతి యిట్లనియె శోక♦జలధిమగ్న
మానసాంబుజ యగుచు ♦ సమ్మానిఁగూర్చి.

క. ఆపన్మాలదురాశయ
పాపదురాచారవంశ ♦ పరిదూషిత మా
తాపిత్రసంత్యక్తను రఘు
భూపాలతనూజ మాని♦పుంగవ వినుమా.

క. నను బహుదోషనుగా నె
మ్మనమున నూహించి యదయ♦మానసుఁడై మ
జ్జనకుం డీవనమునకుఁ
బనిచెఁ జంద్రిమతి యనెడు♦నామము దనరుఁ.

క. అన వీని తాపసుఁ డిట్లని
యెను రమ్మ మదాశ్రిమమున ♦ కింతికొ మాకుం
దనుజాసమాన వీ వన
వనితామణి చనియె మౌని♦వరు వెనువెంటన్.

క. మునివెనువెంటఁ దదాశ్రమ
మునకుం జని చంద్రమతి ప్ర♦మోదమ్మున నుం
డెను బిదపఁ గొంతకాలం
బునకుఁ నవమాసఘ్నులు ప్ర♦పూర్ణము లయ్యెఁ.

గీ. నెలలు నిండినపిదప నా♦నీలవేణి
ఘనశుభగ్రహపుణ్యల♦గ్నంబునందు
వికచసారసనేత్రు హా♦టకసమాన
గాత్రిఁ దనుకాంతిజితమిత్రిఁ ♦ బుత్రిఁ గనియె.

క. కని యేమ్మచుస్న కొమరుం
గని యిట్లను నోరిపుత్రి♦కా శోకింపం
బనియేమి నీనిమిత్తము
ఘనతరశోకంబు నాకుఁ ♦ గల్గెనుగదరా.

క. ఏవేళ నాదుకడుపున
నీవయితివో నాఁటనుండి ♦ నెలవు వదలి నా
నావిధశోకము నొందుచు
జీవనశేషమయి కముఁ గృ♦శించితిఁ బుత్త్రి.

మ. అనియారీతి బహుప్రకారములదు♦ర్వ్యధింగముంజెందున
వ్వనజాతానన యొక్క-వత్సరము వో♦వంజూచిఖిన్నాత్మయై
ఘనమంజూష సృజించి వేగయదిలా♦తొలిప్తయై యొప్పుగా
మన సింపొంద రచించి యుంచె సుతుఁ ద♦న్మధ్యంబునం
దత్తర్క.

గీ. అట్టియెడ రాచపట్టి తా ♦ గట్టిలక్క-
పెట్టెలోపలఁ దనముద్దు♦పట్టిఁ బెట్టి
గట్టుదొరపట్టిగట్టు క♦ప్పెట్టుఁ జేర్చి
దిట్టయై పట్టి కిటు లాజ్ఞ♦వెట్టె నపుడు.

గీ. ఓకుమారక! వినుము నీ ♦ పుర్వి నెవని :
వలన జనియించితివో నాకుఁ♦దెలియరాదు
కాన నీతండ్రి యెవ్వఁడో ♦ కాంచి వేగ
రమ్మటంచు నెఱింగించి ♦ రాజతనయ.

ఉ. సారససంభవేశ ముర♦శాసనులార మహాత్ములార జం
భారిధనంజయాంతకసు♦రాంతకపాశ్యనిలాలకాధిపాం
బారపణాఖ్యులార ఖర♦భానుసమాను మదీయసూనునిం
గారవ మొప్పుఁ గావుఁ డని♦గాంగజలంబున వైచెనత్తర్క.

గీ. కమలనయన తనయు♦గాంగజలంబుల
నై చి చనియె నిజని♦వాసమునకు
మానవేంద్రి యపుడు ♦ మానినీతిప్తక
రండ మొప్పెఁ డజ్జ♦లంబునందు.

గీ. అంత నుద్దాలకుఁడు గడు♦సంతసమున
స్నాన మొనరింప వచ్చి త♦జ్జావ్నావీజ
లంబులను గ్రుంకఁ దత్క్ర♦రండంబు దాఁకె
నధిప! తాపసనాథోత్త♦మాంగమునకు.

క. శిరమునఁ దాఁకుకరండము
గరయుగ్మముచే గ్రహించి ♦ కడువేడ్క ధరా
వర తర్పణాదికర్మము
నిరతిం గావించె నమ్మ్ర♦నిప్రవరుండున్.

గీ. స్నానసంధ్యాదివిధులను ♦ జల్పి తత్క్ర
రండ మయ్యెడఁ గొని ముని♦రాజు నిజని
వాసమును జొచ్చి తన్మధ్య♦భాసమానుఁ
సకలలక్షణపూర్ణు బో♦లకునిఁ గనియె.

గీ. మునికులేంద్రుఁ డబ్బాలకుఁ ♦ గని ప్రమోద
సాగరాంతర్నిమగ్నుఁడై ♦ రాగమహిమ
నితఁడు పుత్త్రుఁడు గాఁ గలఁ ♦ డింతనుండి
యనుచుఁ బుత్త్రిత్వమొ రచించి ♦ పెనుచుచుండె.

గీ. మునికులేంద్రుఁ డాత్మ♦తనయున కనుదిన
మాదరంబు మీఱ ♦ నతిముదమున
నీళ్లు చాలు వోసి ♦ నిదురవోఁగొట్టెను
బర్ణశయ్యఁ దనరు ♦ పక్కపైని.

గీ. నియమ మలరంగ నిచట ము♦నిప్రవరులు
తపము సేయుచు నుందురు ♦ ధన్య లగుచుఁ
గాన నిమ్మునివాటి దొ♦క్కింగ నగునె
పాదముల నంచు చాలుండు ♦ ప్రాఁకఁజొచ్చె.

క. విద్దెములు సేసి తండ్రికి
ముద్దులు చూపించుచుండె ♦ మునితనయుం డ
మ్మద్దులకొమరునిఁ గని ముని
తద్దయు నానందపూరి♦తాత్ముం డయ్యెన్.

సీ. తమ్మిఁ జేరినషట్ప♦దంబులకై వడి
మురువై నముంగురు♦లొమ్మ గప్ప
చంద్రమండలమునఁ ♦ జంద్రికారుచిభంగి
నాననమున మంద♦హాస మమరఁ
జిగురుపొట్లంబును నగు♦చిన్ని మోవిలోఁ,
గుండములోఁలుబ♦ల్కుదురు దనరఁ
జిలుకపల్కులఁగేరు ♦ జిలిబిలిపల్కులు
వీనుంగవకు బలు♦విందు సేయ

రసము గుల్కెడునడలు మీ♦ఱంగవచ్చి
హెచ్చి యొకసారి ముద్దిడి ♦ యేగవోయి
యనుచుఁ బిలువంగ మునిసుతుఁ♦డనుపమాన
లీల నరుదెంచుఁ దండ్రిపా♦లికి ముదమున.

గీ. సంతసము మీఱ మునితనూ♦జన్ముఁ డెపుడు
మునివరాశ్రమవాటి స♦మ్మునితనయులఁ
గూడి క్రీడింప నుద్దాల♦కుండు చూచి
నెమ్మనమ్మున విపులహ♦ర్షమ్ము నొందు.

క. ఈరీతి జనకుచెంతం
గారవమున నాడుచుండెఁ ♦ గడు బాలక్రీ
డారతుఁడై మునిరాజకు
మారుఁడు స్వేచ్ఛావిహార♦మానుం డగుచున్.

ఉ. పిమ్మట రాజపుత్త్రి కడుఁ ♦ బ్రీతిఁ దనూభవదర్శనార్థమై
నెమ్మది సంతకంతకు జ♦నింప రయమ్మున వచ్చి గాంగలీ
రమ్మున కచ్చటచ్చట వి♦రాజిలుసూనునిఁగానలేక మో
హమ్మున నేడ్వఁజొచ్చె విపు♦లాత్మజశోకపరీతచిత్తయై.

ఉ. హాసుకుమార రూపమ్మహి♦మాతిశయాతిరమాకుమార హా
భాసురసూర్యధామ వర♦భవ్యమనోజ్ఞగుణాభిరామ హా
వాసవనీలతుల్యవిభ♦వాలకజాల విశాలఫాల హా
నీదురసోక్తి మీఱ జని♦నీ యనిపిల్వ వదేమి పుత్త్రకా.

ఉ. రా యను నిందసీతచికు♦రా యను మోహనరూపమా
కుమా
రా యను నేమి సేతుఁగద♦రాయను నెంతదలంచెదై వమా
రా యనునాదుగుండెబలు♦రాయనునెచ్చటనుంటిహాకుమా
రాయనునాకుదిక్కఁకస♦రాయనునెయ్యదితోడురాయనుఁ

సీ. నరులార యడుకి♦న్నరులార కనరె ర
మాకుమారునిఁబోలు♦మాకుమారు
హరులార శౌద్రూల♦కరులారి గనరె ర
మాకుమారునిఁ బోలు♦మాకుమారు
సతులార యాప్టది♦క్పతులార కనరె ర
మాకుమారునిఁబోలు♦మాకుమారు
గిరులార పున్నాగ♦తరులార కనరె ర
మాకుమారునిఁబోలు♦మాకుమారు
నమచు బహువిధములఁ బుత్తి♦నడవియందు
వెదకుచును గానలేక నె♦మ్మదిని జాల
నలసి మోహంబుఁ జెంది ధై♦ర్యంబు విడిచి
హాకుమాతా యటంచు న♦య్యతివ యుండె.

సీ. జనకాజ్ఞ గొని మున్ను ♦ జలకేళి సేయంగ
నే జాహ్నవీనది♦కేల సనితిఁ
జని యూర కుండక ♦ జలరుహాఘ్రిణం
బదేల సల్పితిఁ దెలి♦వింత లేక

సల్పినంతనె గర్భ♦సంభవ మేలయ్యె
నైనఁ బుత్త్రికుఁ డేల♦యవతరించె
నవతరించిన నేమి ♦ యతిగారవంబునఁ
బెంపక నది నేల ♦ విడిచినై చి
తహహా విడిచిన పిమ్మట ♦ నాత్మపుత్త్రి
మోహ మేల జనించె న♦మోఘమైన
దైవయోగము గెలువ రా♦జీవసంభ
వేశులకు నైన శక్యమె ♦ యెంచిచూడ.

క. అని బహురీతుల శోకాం
బునిధినిమగ్నాత్మ యగుచుఁ♦బొరలుచు వనజా
నన పత్రివనంబుఁ జూచుచుఁ
జని చని నిజపూర్వపుణ్య♦సంపన్మహిమన్.

క. కనుఁగొనె నొకయాశ్రమమున
మునితనయులఁ గూడి కడుఁ బ్రి♦మోదంబునఁ దా
ననువుగ నాడెడు బాలకు
ఘననీలాలకు మనోజ్ఞ♦ఘనలీలకునిన్.

క. ఆరామామణి గాంచెను
సారసదళరమ్యనేత్రి ♦ సన్నుతిపాత్రిన్
ధీరచరిత్రిం బుత్త్రిన్
గారుణ్యనదీకళత్రుఁ ♦ గాంచసగాత్రున్.

చ. కనిముదమందిచందమతి♦కొఁగిటఁజేర్చిప్రియంబుమీఱనో
తనుభవ యీవరాశ్రమము ♦ తాపసవిపరీసమాకులంబుపా
వన మతిరమ్య మెవ్వనిది ♦ వర్ణనసేయఁగలేఁడు దీని న
వ్వీనరుహాసంభవుం డయిన♦వత్స యెఱుంగఁగ నాకుఁ దె
ల్పుమా.

చ. అన విని నాచికేతుఁ డపు♦డానతుఁడై కడు దోసిలొగ్గియి
ట్లనుఁ జననీ మదీయజన♦కాశ్రమ మిచ్చట నుండుమద్గురుం
డనిశము నగ్నిహోత్రిపరుఁడై యిదెయిధ్మసమిత్కుశాదికం
బునుగొనిశాఁగఁగావలకుఁ♦బోయెనురాగలఁడీక్షణంబునఁ.

క. అని తనయుఁడు చెప్పిన విని
వనజాయతనేత్రి మౌని♦వరవాసము మా
ర్జన పుష్పరచనచే శో
భనముగ రచియించి చనియె ♦ వసుధాధీశా.

గీ. మునివరాశ్రిమంబు ననువుగ ♦ రచియించి
రాజపుత్రి యేఁగ ♦ రయము మీఱ
వచ్చె దర్భకుశస♦మిచ్చయంబును గొని
నిజగృహంబునకు ము♦నిపరివరుఁడు.

గీ. అంత ముని వచ్చి విపులశో♦భావిరాజ
మాన మై భాసిలునిజాశ్ర♦మంబు గాంచి
డెందమున నరుదంది యం♦దంద నాడు
నాచికేతుకుమారునిఁ ♦ జూచి పలికె.

క. ఈరీతి నాశ్రమము శ్రీం
గారాకాంతంబు గాదు♦గద మహనీయ
శ్రీరంగవల్లికలను గు
మారా మున్నన నతండు ♦ మౌనికి ననియెన్.

గీ. ఓమునిశ్రేష్ఠ వినుము మ♦హోత్సవమున
నేఁడు భవదాశ్రమంబున ♦ నిరుపమాన
రంగవల్లీముఖాశేష♦రచన లొనర
ననువుగ నలంకరించి మా♦జనని చనియె.

క. అని యెఱిఁగించినతనతన
యునివాక్యం బాలకించి ♦ యుద్ధాలకస
న్మునివరుఁడు మహానందాం
బునిధినిమగ్నాత్మఁ డగుచుఁ ♦ బుత్త్రినితోడన్.

క. నీతల్లి యెచటనుండెనురా
తనయ యెఱుంగఁ దెల్ప♦రా నాకడ కో
వాతతగతిఁ జని తోడ్కొని
యాతలిరుంబోఁడి వేగ♦మరిగి కుమారా.

గీ. నీలవేణి విడిచి ♦ నిమిషమైనను దాళఁ
జాల భూరిసుగుణ♦శీల యనిన
నాచికేతుఁ డపుడు ♦ నయ మలరఁగఁ దల్లి
పాలి కరిగి యిట్లు♦వలుకఁజొచ్చె.

క. జననీ వడి రమ్మా మ
జ్జనకునిపాలికి నతండు ♦ ఋణమైన నినుం
గనుఁగొనక నిలువఁజాలక
పనిచెఁ నన్ననఁగ నాన్న ♦పాత్మజ యనియెన్.

గీ. తల్లిదండ్రు అన్న ♦దమ్ములు బంధులు
గన్య నొసఁగు టవనిఁ ♦ గలదుగాక
కొమరుఁ డంబ నియ్యఁ♦గూడునే యొరునిన్కై
కలదె యియ్యయుక్త ♦కార్య మిలను.

చ. అనఘ మహామునీశ్వరవ♦రాశ్రమవాటికలందు రోమహా
ర్షణమఘయుక్తమద్భుతము♦శాస్త్రవిరోధమధర్మసంయుతం
బు నపయశంబువిద్వదభి♦పూతమభూతమునీదువాక్యమున్
వినఁదగ దంచుఁ దెల్పి సుతు ♦ వీడ్కొలిపెఁ మునివర్య
చెంతకున్.

ఉ. అయ్యెడనాచికేతుఁడుమ♦హాగ్రహమొప్పఁగఁదండ్రిపాలికిన్
జయ్యన నేఁగి యిట్లనియె ♦ సంయమి మీకిటులాడఁజెల్లునే
నెయ్యము లేక పావనము♦నిప్రవరాశ్రమవాటియందు నే
డయ్యెయొయిట్టిదుర్వచన♦మాడఁగనోరెటులాడెఁదెల్పుమా

గీ. పాపమూల మయుక్తమ♦పావనంబు
ధర్మశాస్త్రవిరుద్ధమై ♦ తనరునీదు
పలుకు నాతల్లిసన్నిధిఁ ♦ బలికివచ్చి
తహహ థారుణి నెంతదు♦ర్ణయుఁడ నేను.

గీ. తల్లిదండ్రు లన్న ♦దమ్ములు బంధులు
గన్య నొసఁగు టవనిఁ ♦ గలదుఁగాక
కొమరుఁ డంబ నియ్యఁ♦గూడ దన్యున కని
తెలిపె జనని మౌని ♦ కులవరేణ్య.

చ. అన విని మౌనివర్యుఁ డఖి♦లాగమకోవిదుఁ డాతనూజుఁజి
ల్కనుక నెటింగియిట్లనియెఁ ♦ గేవలనింద్యమశౌ త్రసమ్మతం
బయనము దుర్గుణోద్భవము♦నై తనరారుమదీయవాక్యము
న్వినఁదగ దన్న మాటయది♦నిక్క మెనెమ్మదినెంచుపుత్త్రికా.

శా. ఏవంశంబున సంభవించెనో గురుం♦డెవ్వాఁడొ నిర్భీతిమై
యీవన్యాటన మాచరింపఁ గతమే♦మేపేర నొప్పారె నో
నీ వేరీతిని సంభవించితివొ యీ♦నీరేజపత్త్రాక్షికిన్
వేవేగం జనిసర్వమున్ దెలియుమీ♦వృత్తాంతముఁబుత్త్రికా.

క. అని తెల్పిన మునివాక్యము
విని బొలుఁచు తల్లికడకు ♦ వేఁడుకమీఱఁ
జనుదెంచి కృతాంజలియై
వినయంబున నిటుల విన్న♦వింపఁదొడంగెన్.

క. ఏవంశమున జనించితి
వీవనమున కేమి రాక♦యెయ్యది నామం
బేవిధమున నేఁ గలిగితి
నీవార్తను దెలియఁజెప్ప♦మీ యెడఁదల్లీ.

చ. అన విని రాజపుత్రిక నిఁజాత్మజుఁగన్గొని యిట్లువల్కెఁనో
తనయ మదీయవార్త విదితంబుగఁ దెల్పెదనాలకింపుమా
వని యెఱిగింపఁజొచ్చె చతురబ్ధిపరీతమహామహీతలా
వననిరతాత్మఁడై రఘున్నృపాలుఁ డొకండు కలండు భూ
స్థలిన్.

గీ. ధర్మనిరతుండు నిత్యస త్యవ్రతుండు
రాజవర్యుఁ డవార్యశౌర్యాభిరాముఁ
డనుపమానవిలాసవిఖ్యాతయశుఁడు
పావనగుణుండు రఘుపతిభూవరుండు.

క. ఆరఘుపతిభూపతికిఁ గు
మారి నయి జనించి చంద్రమతి యనుపేరం
ధారుణిఁ బెరుఁగుచునుంటిఁ గు
మారా సౌధాగ్రవీథి మగువలు గొలువఁ.

క. ఏ నొక్కనాఁడు గంగా
స్నానము గావింపఁదలఁచి జనకాజ్ఞను శ
స్త్యానికరముతోఁ జని గం
గానదిలో సూత్రబద్ధకమలము గంటిన్.

క. కనుఁగొని ముద మలరఁగ న
వ్వీనజముఁ గొని క్రౌము విప్పి వాసనఁజూడన్
దనయా వినుతత్కాలం
బునఁ గల్గెను గర్భచిహ్నములు రుచిరములై.

గీ. అంత రఘుపతి యివ్వార్త ♦ నాలకించి
కుపితుఁడై నిజపరిచార♦కులను బిలిచి
విజనవనమున నిక్కాంత ♦ విడిచి వేగ
రండటంచు నెఱిఁగించె ♦ రాకుమార.

గీ. రాజవాక్యము విని భట♦రాజి నన్ను
విజనవనభూతలంబున ♦ విడిచి చనియె
నంత నసహాయనై గహ♦నాంతరమున
నెన్నఁగా రాని కమువంత ♦ నున్న వేళ.

గీ. ఓతనయ యచ్చటికి దైవ♦యోగమునను
వచ్చి తృణబిందుఁ డనుముని♦వర్యుఁ డొక్కఁ
డమ్మహాగహనంబున ♦ నధికశోక
ఖిన్న నై చరియించెడు♦ననుఁ గాంచి.

గీ. మూచి మానసమునఁ గమఁ ♦ జోద్య మంది
యమ్మునిఁ మదీయవృత్తాంత ♦ మాలకించి
విపులకరుణార్ద్రిహృదయా♦రవిందుఁడై ని
జాశ్రిమమునకుఁ గొనిపోయె ♦ నపుడు ననును.

గీ. అమ్మునీశ్వరుపెంటఁ ద♦దాశ్రిమమున
కరిగి కము సౌఖ్యమున నున్న ♦ యవసరమునఁ
గొంతకాలమునకు నాదు♦కోర్కి- దీఱి
ధీరుఁడవు నీవు జనియించి♦తివి కుమార.

గ. పుట్టినట్టినిన్నుఁ ♦ బొడఁగని యొకలక్క
పెట్టెలోనఁ బెట్టి ♦ పట్టి వేగ
కాంచి రమ్మ నిన్నుఁ ♦ గన్నతండ్రి నటంచు
గంగయందు విడిచి♦తిం గుమారా.

క. నీను గంగయందుఁ బడ్డనై
చినకొన్నిదినంబులకు వి♦శేషతరత్వ
జ్ఞినితాదరమ్మునను ని
న్ననఁ దిరుగుచునుంటిఁ బ్రీతివ♦నంబునఁబుత్త్రీ.

గీ. ఓతనూజ నిను వ♦నోర్వని వెదకుచుఁ
గంటి నిమ్మునీంద్రు♦ఘనతరాశ్రీ
మమున ననుచుఁ దెల్ప ♦ మాతృవాక్యము విని
నాచికేతుఁ డేఁగె ♦ నరవరేణ్య.

క. జనకునిపాలికిఁ జని యి
ట్లని పల్కెను నాచికేతుఁ ♦ డనఘా వినుమ
జ్జనని రఘుపతితనూభవ
యనఁదగుఁ జంద్రమతి దాని♦యూహ్యాయ మెన్నన్.

శ. గంగాస్నానముకై య
య్యంగన చనుదెంచి పంక♦జాక్షూర్ణిము నే
యంగ నపుడు గరోద్భవ
ముం గాంచె నటంచుఁ దెల్పె ♦ మునికులనాథా.

క. అనఁ దనయునివాక్యము విని
మనమున విస్మయము నొంది ♦ మాసేంద్రుఁము హా
పనజభవుఁ డెంతచతురుం
డని తలఁచి కుమారుఁ జూచి ♦ యపు డి ట్లనియెఁ.

ఉ. ఓరి కుమార నీ విచట ♦ నుండుము నింపుముదం బెలర్పఁగా
ధీరుఁ ద్రిలోకవిశ్రుతు సు♦ధీవరసన్నుతసచ్చరిత్రు ధా
తీరమణాధిపుఁ రఘుప♦తిప్రభుఁ గన్గొని వేగ వత్తు నేఁ
డారయ నంచుఁ జెల్వి చనె ♦ నయ్యెడ మౌనివరుం
డయోధ్యకుఁ.

క. అరుదెంచినమునిఁ గనుఁగొని
నరవరుఁ డెదురేఁగి తెచ్చి ♦ నర్ఘ్యుండై భా
సురకనకాసనవర మిడి
వరభక్తిఁ బూజసేసెఁ ♦ బాద్యాద్యర్ఘ్యములఁ.

గీ. రాజసత్తముఁ డీరీతిఁ ♦ బూజసేసి
సకలబుధపుంగవామాత్య♦నికరయుక్తుఁ
డై కరంబుల నిటలత♦టాంతమున న
మర్చి యిట్లనిపల్కె న♦మ్మౌనిఁగూర్చి.

గీ. సంయమీ! నాదుజన్మంబు ♦ సఫల మయ్యె
ఫలిత మయ్యెను మత్క్రియా♦పరికరంబు
నేఁడు భవదీయపదనలి♦నీరజంబు
వలనఁ బావన మయ్యె మ♦న్నిలయ మహహా.

క. ఏదేశంబున నీరలు
సాదరముగ నుంటిరో మ♦హాత్మా దేశం
బాదేశము గావున భవ
దాదేశం బిపు డొనర్తు ♦ నానతియావే.

క. నానామణిగణకాంచన
గోనిచయమహాకరీంద్ర♦ఘోటకకోటిం
గానుక నిచ్చెదఁ గైకొని
మానేందాగ్రి ననుఁ బ్రోవు♦మా యన మునియుక్.

క. రాజోపమతేజ మహా
రాజ విరాజత్కిరీట♦రత్నవిభానీ
రాజితనిజపదయుగళాం
భోజా బుధకల్పభూజ ♦ భోగబిడౌజాం.

క. నీ వొనరించుసపర్యకు
భూవరవర! చాలఁబ్రీతిఁ ♦ బొందెగదా మ
ద్భావము నే నొకటడిగెద
నీవే తదాన్వించితము మ♦హీపతిమౌళీ.

గీ. మానవేంద్రి వినుము ♦ మద్వంశరక్షార్థ
మై భవత్సుపుత్రి♦యైన కనక
గాత్రి వికచకమల♦నేత్రి నాకు నొసంగు
మా ప్రియమున మాఱు♦మాట లేక.

సీ. అని యివ్విధంబున ♦ నజుఁ డొకింగింపఁ ద
ద్వాక్యంబు నెమ్మది ♦ దలఁపకున్న
ననుఁ గని పంకజా ♦సనుఁడు మునిశ్రేష్ఠ
ధృతిని మదాజ్ఞ మీ ♦తితివి గాన
శీలవంతుఁడు గుణ ♦శ్రేష్ఠుండు సర్వల
క్షణపరిపూర్ణుండు ♦ సకలశాస్త్ర
వేదవేదాంగాది ♦వివిధార్థకోవిదుం
డనుపమానుండగు ♦తనయుఁడొకఁడు

మున్ను గల్గును బిమ్మట ♦ సన్నతాంగి
రమ్యగుణవతి యతిపతి ♦వ్రత నరేంద్రి
పుత్రి రాజీవదళనిభ ♦నేత్రి ధర్మ
పత్ని యగా నని నాకు శా ♦పం బొసంగె.

క. అని శపియించిన వసజా
ననుఁ గని యే నిట్టు లంటి ♦ జలజోద్భవ మ్మే
దినిపై నాలి నెఱుంగక
తనయుం బుదయించు ననుట ♦ తథ్యం బగునే.

చ. అన విని నన్నుఁ జూచి వన ♦జాసనుఁ డిట్లనుఁదాపసోత్తమా
మును నమ్మృతోపమంబును ♦మోదకరంబుఁ దనూభవా
స్యముం
గనియెద వీవు పిమ్మటను ♦ గల్గును దారపరిగ్రహంబు నీ
కనియెఱిఁగించితాఁజనియె ♦నంబుజగర్భుండు భూవరోత్తమా.

చ. అనవినియిట్లువల్కెమను ♦ జాధిపుఁడమ్మునినాథుఁగూర్చియే
నన్యతము వల్కఁగోదలఁప ♦ నాత్మతనూజలులేరునాకుము
న్యనయ యొకర్తు గల్గె దురి ♦ తాశయ దుష్టచరిత్రి దానికా
తనమున కేఁగఁ బంచితి న ♦ నంగ మునీంద్రిఁడువల్కె
వెండియున్.

క. మానవనాయక వినుమ
మ్మానవతీమణి మదాశ్రి ♦ మమ్మున నుండెక్
సూనునిఁ గూడి ముదంబున
దాని వరింపంగఁ గోరె ♦ దను మదిలోనన్.

గీ. మాఱుమాట లేక ♦ మగువ నిమ్మన విని
రాజశేఖరుఁడు గ ♦ రంబు విస్మ
యంబు నొంది యిట్లు ♦ లనియె నేతదార్య్రా
నెఱుఁగ జెప్పవే ము ♦ నీంద్రిచంద్రి.

క. అన విని మునివరుఁ డిట్లని
యెను భూవరుఁ జూచి మేది ♦ నీశ్వర చతురా
ననశాపమహిమ నింతయుఁ
దనరెను దాఁటంగ వశమె ♦ ద్దైవకృతంబున్.

గీ. సావధానుఁడ వగుచుఁ ద ♦ ద్దేవతంత్రి
మంత యొఱిఁగింతు వినుము ము ♦ దాశ్రిమమున
కజుఁడు వచ్చి మదీయవం ♦ శాభివృద్ధి
కై యొసఁగించెఁ గొను మొక ♦ కన్య ననుచుం.

క. వనజభవుఁ డేఁగుపిమ్మట
ననఘా యుగ్రంబు జనభ ♦ యంకరము నిరా
శనతపము సల్పుచుండితి
వనదేవత లంత భీతి ♦ వడఁకుచునుండన్.

క. సురవరగరుడోరగఖే
చరకిన్నరయక్షసిద్ధ ♦ సాధ్యులు నతిభీ
కర మగుమదీయతపమున
కరు దందిరి మానసముల ♦ నవసీనాథా.

క. ఈరీతి ఘోరతపము మ
హారణ్యమునందుఁ జేయు ♦ నవసరమున ధా
త్రీరమణా స్వప్నమునం
దారూఢిగ నయ్యె నింద్రి ♦ యవతన మంతన్.

క. నైజం బగుబీజముఁ గని
రాజీవములోన నునిచి ♦ రాజేంద్రా గం
గాజలమున నైచి తదం
భోజము; నిజవానమునకుఁ ♦ బోయితిఁ బిదపన్.

క. గంగాస్నానం బొనరిం
పంగ భవత్తనయ వచ్చి ♦ పంకేరుహా ముం
ప్రాంగుచు నాఘ్రాణముఁ జే
యంగఁ దదింద్రియము నాభి ♦ యం దలరారెన్.

గీ. బీజ మపుసు తదీయనా ♦ భీప్రవిష్ట
మైనఁ బిమ్మట నయ్యంతి ♦ కస్మదీయ
వీర్యకారణగర్భంబు ♦ వెలసె ననఁగ
నవనినాథుండు గడు విస్మ ♦ యంబు నొంది.

క. మునికులనాయకుఁ గని యి
ట్లనియె మహాభాగ విను మ ♦ హోదరమున మ
త్తనయ నొసంగెద నిక్కం
బనభిజ్ఞత మీఱఁ బంచి ♦ తడవికి దానిక్.

వ. అని యివ్విధంబునం బ్రతిజ్ఞచేసి చారుల రప్పించి వనంబు
నకుం జని మదీయతనయం దోడ్కొని రండని నియోగింప
వార లుద్దాలకాశ్రమంబునకుం జని ధూమజాలస్థగితవై
శ్వానరజ్వాలపోలికఁ గృష్ణపక్షంబునఁ గృశీయించునిందు
రేఖవై వడి విలసిల్లు చంద్రమతియువతీమణిం గనుంగొని
రాజశాసనం బెఱింగించి పుత్త్రీసహితంబుగాఁ దోడ్కొని
పురంబునకు పచ్చి రాజసన్నిధికిం గొనిపోయిన నతండమను
నిజతనూజం గని మహానందసాగరంబున మునింగి నిజాం
తఃపురంబువం దుండ నియమించి పౌరుల రప్పించి పురం
బాద్యంతంబుగా నలంకరింపుఁ డని యాజ్ఞాపించిన నగుం
గాక యని రాజాజ్ఞావహులై నగిరజను లనంతరంబ.

సీ. కాంచనమయమణిఖచితగృహద్వార
ములఁ గల్పతోరణములు నమర్చి
యిళ్ళ వాకిళ్ళ నంగళ్ళ రచ్చల వట్టి
వేళ్ళపందిళ్ళు భాసిల్ల నైచి
మేడల రతనంపుగోడల మించిగం
ధంబు లేఁబూఁత లందఁదముగ సలఁది
తటుచైన వజ్రింపుటరఁగుల రంగైన
రంగవల్లికలు చెలంగ నునిచి

పౌరజను లివ్విధంబునఁ బట్టణంబు
నవరసురపురమో యన నతిశయిల్ల
వేడ్క మీఱంగ బొగుగాలించి విస్త
రించి రధిపునిచెంత కేతెంచి యిటులఁ

గీ. ఓనరాధిప భవదాజ్ఞఁ జే నగరము
గరము రమణీయలక్ష్మీ కాకరముగా ర
చించితిమి గాన వేగ వేంచేసి చిత్త
గింపుఁ డన విని ముదము జనింప నపుడు

గీ. పెడలి పురలక్ష్మీ గాంచియు ర్వీవిభుండు
విస్మయము నొంది మతిఁ గడు వేడ్క మీఱి
శుభముహూర్తంబు మేదినీసురులవలన
నోనరఁ బెట్టించి సుఖలీల నున్న వేళ

గీ. మిత్రుఁడై యుండి కువలయా♦మిత్రుఁడైన
కతన జనియించు దత్పాత♦కము హరింపఁ
దలఁచి యపరాంబురాశిలో♦దానమాడ
నరిగెనో యనఁ బద్మినీ♦వరుఁడు గ్రుంకె.

సీ. రవికరసంతప్త♦రాజమానాస్యై
లప్రభోకరశిలా♦ప్రభ యనంగ
రేఖానిరాకరు♦రేచాన దాల్చిన
సిరిమించు చెంగావి♦చీర యనఁగ
నస్తాద్రిమధ్యవ♦నాంతనితాంతవి
భ్రాజజ్జపాసూన♦రాజియనఁగ
రాజు వచ్చును మత్పు♦రంబున కని తెచ్చి
వరుణుఁ డుంచినరత్న♦వర్గ మనఁగ
గగనవీథిని విపులరా♦గమునఁ దనరె
సంశయాకరమై సర్వ జనుల కమల
రక్తసారసకల్హార♦రక్తబిందు
రక్తమృత్పద్మరాగసాం♦ద్రరుచిసంధ్యం

సీ. పాకాసురాంతక♦పార్శ్వసాదవీథిపై
భాసిల్లునగరుధూ♦పం బనంగ
శమనపట్టణవర♦సౌధకుడ్యములపై
బొలుపొందుకస్తూరి♦ప్రూఁత యనఁగ

వరుణమహాపురీ♦వరహర్మ్యరాజులఁ
గనుపట్టుహారినీల♦కాంతి యనఁగ
రాజరాజపురస్థ♦రాజవీథులయందుఁ
బరగినచలువపం♦దిలి యనంగ

కలితహరినీలహరినీల♦కంఠకంఠ
వనదవనరాశివనరాశి♦వనజబంధు
కన్యకాసాందరుచినిభా♦కార మగుచు
నంధకారంబు దిశ లెల్ల ♦ నాకర్షించె.

సీ. గగనభాగవినీల♦కాసారమున విల
సిల్లుబేడినమాల♦పిల్ల లనఁగ
మెట్టరావిలుదాల్పు♦మినుసికప్పె బలు
సొబగొందు మల్లికా♦సుమము లనఁగ
కమలబాంధవతప్త♦ఘనవీథిపైఁ దోఁచు
నవిరళస్వేదబిం♦దువు లనంగ
విబుధు లందఱుఁ గూడి ♦ విష్ణుపదంబునఁ
బూజసేసినవెండి♦పూ లనంగఁ

గూర్మి తేరేని వరియింపఁ ♦ గోరి ముదము
మీఱ రేచాన మినుగొప్ప♦మోఁదఁ దాల్చి
నట్టిముత్తైపుసజ్జ ల♦నంగ దివిని
దారకలు విలసిల్లె ని♦తాంతకాంతి.

సీ. పాశ్చీదిగంగనా ♦ ఫాలఫాగంబునఁ
బొలుపొందుకుంకుమ ♦ బొట్టనంగ
ఖిరహిణోజనతాప ♦ కరమత చిత్తసం
భవమూర్ధిపత్పీతా ♦ పాగ్ని యనఁగ
నుదయాద్రిభూనాయ ♦ కోత్తమాంగంబున
మణిరత్నమయహేమ ♦ మకుట మనఁగ
జక్రివాకధ్వజ ♦ చయము నోకింప నం
గజుఁ డేయులసదనో ♦ కాస్త్ర మనఁగ
సగధనుశ్శీర్ష నిలయుంచు ♦ మృగధరుంచు
నూర్మ్నికై రవలక్ష్మ్మ ♦ నోహాతుంచు
జలరుహావిహారచో రుంచు ♦ చండురుంచు
గావసమ్మె నుదయతాగ ♦ కలితుఁ డగుచు.

గీ. అంత కంతకు నుదయరా ♦ గాంకురంబు
చనిసఁ గమలారి గనుపట్టె ♦ శారదాభ్ర
శారదాభ్రసరోజినీ ♦ హారహార
హారనారదపాంసురా ♦ కారుఁ డగుచు.

శ. ఆసమయమున మహార్ణం
బాసన్నంబైన రఘున ♦ రాధిపుఁడు మహా
ల్లాసంబునఁ బరిణయపీ
కాసీనుఁ జేసె నమ్మ ♦ హాక్షుని భక్తిఁ.

సీ. జలజాక్షి యొక్కతె ♦ సంయమీశ్వరునకుఁ
ధలయంబె సంపంగి ♦ తెలమునసకు
తరళాక్షి యొక్కతె ♦ తాపసోత్తమునకు
నలువైనగంధపు ♦ నలువు దెచ్చె
ధనితామణి యొకర్తు ♦ మునిసార్వభౌమని
జలకమాడించె నుష్ణ ♦ జలమువలన
నంగన యొకతె మ ♦ హర్షికులేంద్రుని
ధడియొత్తె ధవళ ♦ స్త్రుములవలన
రమణి యొక్కతె పీతాంబ ♦ రముల నిచ్చెఁ
గలికి యొక్కతె గంధాక్ష ♦ తల నొసంగె
లలన యొక్కతె నెమ్మేన ♦ లంకరించె
భోగిభూషణనిభ ముహా ♦ యోగి కపుడు.

చ. అతివయొకర్తువచ్చి తల ♦ యుంచెను సర్వికభామయోర్తు దా
నతిముదమొప్పఁగా జలక ♦ మూరిచి వేతడియొత్తె రామయో
ర్తు తిలక ముంచె నెన్నుదుటఁ ♦ దొయ్యలియోర్తు విభూష
లుంచెఁ దాఁ
బతికడ కోర్తు తోమకొని ♦ వచ్చెను జుంజరిమతీసతీమణిన్.

సీ. భీకారవభూరి ♦ భేరిఢక్కాపాటు
క్కాదినాదములు మి ♦ న్నంది చెలగ
ధదనన్నములు బహు ♦ పద్యగీతంబు లిం
పుగ వేశ్య లభినయిం ♦ పుచును బాడ

దశదిశాభాసుర♦విశదపరిభాయుత
కర్పూరదీపికా♦కాంతి దనర
దేశాంతరానీత♦దివ్యసృష్టాన్నమో
పాయసంబులు మేట్లు♦పగిది నమర

నిటుకచ్చిన రాలక♦పొసఁగుచున్న
చూపటిజనంబు నల్గడల్♦సూచుకొనఁగ
రఘుపతికీర్తిపతిమంది♦రము దనర్చె
నపరసురరాజపురవరం♦బనఁగ నపుడు.

గీ. నరవరోత్తముఁ డభ్యంజ♦నం బొనర్చి
రమ్యమైనట్టిపీఠాంబ♦రంబు దాల్చి
మౌనికులచంద్రిపాదప♦ద్మములు భక్తి
దనర బంగరుపళ్లెర♦మున ను గడిగి.

గీ. పూచ్చి విప్రులు మత్రంబు♦లుచ్చరింప
నిజతనూజను మునికిఁ బా♦ణిగ్రహణము
చేసె విద్వత్సమూహ మా♦శీర్వచింప
గనకభూషలఁ గానుక♦గా నొసంగి.

క. మానవపతి యీరీతిం
బాణిగ్రహణంబుఁ జేసి♦బ్రాహ్మణతతికిన్
నానావణిగణకాంచన
గోనిచయకరీంద్రితురగ♦కోటి నొసంగెన్.

గీ. ధరణినాయకుఁ డీరీతి♦బరివ్య మిచ్చి
భక్ష్యభోజ్యాజ్యగుడదుగ్ధ♦పాయసాన్న
మోదకాపూపసూపపూ♦ర్ణోదనంబు
భోజనం బిడఁగ దృప్తిగా ♦ భూసురులకు.

వ. ఇవ్విధంబున భూవరుండు భూసురుల ద్రవ్యాన్నదానసంతు
ష్టులం గావించి చంద్రమతీమునిచంద్రుల కనేదానదానీజన
ధనకనకవస్తువాహనాదివివిధోపాయనంబు లొసంగి కొంత
దవ్వు వీడ్కొలిపి మునియానతి మరల నిజపురంబునకుం
జనియెఁ నంత నుద్దాలకుండు పుత్త్రికళత్రసహితుండై నా
వామృగసమాకీర్ణంబును మానిజననిషేవితంబు నగు నిజా
శ్రమంబునకుం జని సుఖంబున నుండె నని వైశంపాయనుం
డెఱింగించిన జనమేజయుం డవ్వలికథావిధానం బెట్టి దని
యడుగుటయును.

చ. తరుణగుణప్రపూర్ణ ఘన♦దానవినిర్జితకర్ణ కోటిభా
స్కరనిభభూరిధామ జల♦జాతముఖీమణినూత్నకామ భా
సురవశీల హారదర♦సుందరపాండురకీర్తిజాల వి
స్ఫురదురువిద్వదంబుజన♦భోమణి వేంకటరాయధీమణీ.

మాలిని.

శ్రీవనితామణి♦సేవితపుందిర♦భావజసుందర♦భాసురదే
హా వనజారిని♦భానన భూరిగు♦ణావళి దివ్యవి♦భాకరతే

జావికచాంబుజ♦సన్నిభనేత్రయు♦గా వరసతక్వి♦కల్పకవా
క్రీవుకులాబ్ధిహ♦రీ విలసజ్జయ♦మా వరవేంకట♦మంత్రిమణీ.

గద్య: ఇది శ్రీరఘురామపదారవిందమరందరసపానమధుపాయ
మానసమానస శారదానుగ్రహకటాక్షప్రసాదలబ్ధ సరసకవితా
ధురంధర మల్లికార్జునపౌత్త్రి వేంకటనాయక తనూభవ
మల్లికార్జున యశోధారేయ మిక్కిలి మల్లికార్జున
నామధేయప్రణీతంబైన నాచికేతూపాఖ్యానం
బను మహా కావ్యంబునందు ద్వితీయా
శ్వాసము సంపూర్ణము.

శ్రీరస్తు.

శుభమస్తు.

నాచికేతూపాఖ్యానము.

తృతీయాశ్వాసము.

శ్రీవనరుహపాణీసం
సేవితనిజనిలయ దాన♦జితఘనరాధే
యా వితరణపాలితపృ
థ్వీవిబుధోత్తమనికాయ ♦ వేంకటరాయా.

గీ. అవధరింపు మయ్య♦నంతరమున జన
మేజయాభిధాన ♦ రాజసార్వ
భౌముఁగూర్చి యిట్లు ♦ వలికె వైశంపాయ
నాఖ్యమౌనివర్యుఁ ♦ డతిదృశుండు.

గీ. అవనినాయక వేదమ♦యంబు లగ్ను
లంబుజాతాండు శంకరుం♦డంబుజోద
రుండు నిందాద్యశేషామ♦రులు వసింతు
రనిశ మప్పావకముల ధ♦రాధినాథ.

గీ. కాన భూమీసురులు సర్వ♦కాలముల మ
హాగ్ని కార్యంబు లెంతయు♦నాచరింతు
రగ్ని సేవించువారల ♦ కఖిలలోక
సౌఖ్య మబ్బక యుండునే ♦ జనవరేణ్య.

మ. అని యీరీతిఁదలంచినెమ్మనమునం♦దనొ్మని స్నానార్థియై
చని భాగీరథిలో మునింగి విధిచే ♦ సంధ్యాదిసత్కర్మము
ల్మన సింపొంద రచించి వచ్చి సుతుఁ బ్రే♦మం జూచి యి
ట్లాడెనో
తనయా కానల కేఁగి తేరఁగుశలి♦ధ్మంబుల్వడింబోవుమా.

క. అని యిటుజనకుం డెఱిఁగిం
చిన మునితనయుండు వనముఁ♦జేరి యచటఁ గ
నొని కుశసమిచ్చయంబున్
గనఁజాలక చనియె జనకు♦కడకు నరేంద్రా.

క. చని నాచికేతుఁ డిట్లని
యెను దోసిలి పట్టి యోము♦నీంద్రా భవదా
జ్ఞను గాన కేఁగి వేఁడుక
గన రాదు సమిత్కుశోది♦కం బొకటైనన్.

క. అని యెఱిఁగించినతనయుం
గని మునినాథుండు గోప♦కలితారుణలో
చనుఁడై యిట్లనుఁ దనుజా
వినుమా నామాట మదికి ♦ వేడ్క దలిర్పన్.

గీ. అగ్నిసేవకంబె ♦ నన్యార్థ మిహపర
సాధకంబు లేదు ♦ జగమునందు
కాన నీవనన్య♦కార్యుఁడవై ప్రహ్ణ
సేవ భక్తి మీఱఁ ♦ జేయు మిలను.

గీ. అనిన విని నాచికేతుఁ డి♦ట్లనియెఁ దండ్రి
యగ్నిహోత్రి మవశ్యకా♦ర్యం బటంచుఁ
దెల్పెదపు కామ్యకర్మ గా♦దే తలంప
నట్టిపని కాన నుంచుసం♦యముల కేల.

క. కావున యోగాభ్యాసము
గావించుటకంబె నన్య♦కార్యము గలదే
భావింప మునులు తత్పా
భావము వల్కుదురు దూర్ల♦భం బని తండ్రి.

గీ. కాన నిట్టివిశేషయో♦గంబు విడిచి
యగ్నికార్యంబు సేయంగ ♦ నగునె దాని
వలన నేమిఫలంబులు ♦ గలుగనేర
వగ్నిహోత్రంబు మునికిఁ గా♦ర్యంబు గాదు.

చ. అన విని మౌనివర్యుఁడు మునిజాత్మజుఁగన్గొనిపల్కుబుత్రికా
మునులు మహానుభావులు ద♦బోధను లందఱు నగ్నిసేవస
య్యనఁ జలుపంగ నీ వతిమ♦దాంధత నాకెదురాడితౌరకా
వున నిను శిక్షసేతు ననిభూరితరాగ్రహపూరితాత్ముఁడై.

గీ. అంత నుద్దాలకుండు మహాగ్నిహాంబు
వలన నతిదీప్తి దనరుపా♦వకునిభంగిఁ
దేజరిల్లుచుఁ బుత్త్రికుఁ ♦ దేతిచూచి
తనయ శమనునిఁ జూతుమా ♦ యని శపించె.

గీ. తనయు దండధరుఁ జూతు ♦ మని శపించి
యమ్మనీశ్వరుఁ దుగాగ్రి♦హామున నుండ
నాచికేతుండు తత్పాద♦నలినములను
గావవే యని పడియెను ♦ గౌరవేండ్రి.

క. దీనుండై శాపాహత
మానసుఁడై పడిననిజకు♦మారుం గని య
మ్మానీంద్రుఁడు కరుణాపా
థోనిధి యై నాచికేతు♦తో ని ట్లనియెన్.

ఉ. ఓరికుమార యేఁ దెలియ ♦ కూరక నిన్ను శపించితిందురా
చారుఁడ మందభాగ్యుఁడ న♦సహ్యమనస్కుఁడనయ్యయో మహా
ఘోరయమాలయంబునకుఁ ♦ గొంకకయేగతినేఁగువాఁడవీ
వారయఁ గాలదూతనిర♦యంబుల నేగతిఁ జూతు వర్భకా.

క. దారుణనరకనివాసము
భూరిమహాపాతకాతి♦భూయిష్ఠము వి
స్తారార్తిపూర్తికరము గు
మారా యెట్లేఁగెదవు య♦మాలయమునకున్.

క. అని యివ్విధమునఁ జింతిలు
మునిఁ గన్గొని తత్సుతుండు ♦ మూర్ఛితుఁడై యు
ల్లనియెను గతసంజ్ఞుండై
జనకా డెందమున నిట్టి ♦ సంశయ మేలా.

క. ఎన్నఁ డసత్యము నీయం
దెన్నఁబడుట లేదు గాన ♦ యిప్పుడు సత్యో
క్తి న్నడుపు మఖిలవిశ్వం
బున్నది సత్యోక్తియందు ♦ మూహింపంగన్.

క. సత్యమున నుండె ధారుణి
సత్యంబునఁ వెలసి రర్క ♦ చంద్రు లనిలుఁడున్
సత్యమున నుండె ననలుఁడు
సత్యంబునఁ దేజరిల్లె ♦ సంయమివర్యా.

క. ఘనతరశతశృంగంబులఁ
గనుపట్టునగంబు దనరుఁ ♦ గడుసత్యోక్తిన్
మునివర హయమేధశతం
బును సత్యమునఁ దోడ సాటి ♦ పోల్పఁగఁ దగునే.

క. సత్యమున నుండె సర్వము
సత్యము పాలింపవలయు ♦ సర్వజ్ఞులకున్
నిత్యము గావున శాప
వ్యత్యయయత్నంబు సేయ ♦ వలదు మునీంద్రా.

గీ. అని యెఱింగించి యుద్ధాల♦కామితప్ర
భావమున నాచికేతుండు ♦ పటురయమున
నరిగె నిర్బాధుఁడై పయో♦జాప్తతనయ
భువనమున కభ్రిచారు ల♦బ్బురముఁ జెంద.

చ. చని యమరాజధానికిని ♦ సంయమినూనుఁడు వారిజాప్తనం
దనుదురితాత్మసంహరణ♦దక్షుని రక్షితదక్షిణాశు ధ
ర్మనిలయు మాహిషధ్వజు స్సు♦రదర్వితేజుని ధర్మరాజుని
స్గనుఁగొని హస్తయుగ్మ మలి♦కంబునఁ జేరిచిభక్తినిట్లనున్.

దండకము. శ్రీదక్షిణాధ్యక్ష భీమాక్ష పాపేభ హార్యక్ష భూరి
క్షమాపేక్షి తాక్షీణవీక్షా సదాధర్మరక్షా మహాధర్మశిక్షా
హరీ సర్గితాకార సర్వాత్మకా దర్మకా పేక్షితనాథా భవా
తోద్భవా బీజకర్తా యమా సర్వజి త్సర్వకర్తా మహాయక్ష
రక్షోజ నాభీల దైత్యాది విధ్వంసనా లోకకర్తా మహాభాగ
సర్వజ్ఞ సంభావకా భూతసృష్టిస్థితివ్యత్యయాధీన సర్వాత్మకా
యక్ష రక్షో మునిశ్రేష్ఠ చక్రున్నిభ సిద్ధ సాధ్యాది సంస్తూ
యమానా మహారాజ ధర్మిష్ఠ సత్యప్రధానా భవచ్చర్య
లెన్నఁగ శేషాదు లైనఁ సమర్థాత్మకు ల్గారుగానీచుఁడఁట
నిర్వికారుండ బాలుండ నే నెంతవాఁడన్ మిముం గంటి
పాపంబులం బాసి పుణ్యుండ నైతిన్ దయాదృష్టి నఁట
గావుమా దేవదేవా స్ఫురద్వహ్నితుల్యప్రభావా మహో
ద్యచ్చరిత్రా మునిస్తోత్రపాత్రా సరోజాప్తపుత్త్రా లసద్భాను

తేజా సుధీకల్పభూజా మహాధర్మరాజా నమస్తే నమస్తే నమః.

క. అని వినుతిసేయు మునినం
దనుఁ గని యిట్లనియె సూర్య♦తనయుఁడు పేర్మిన్
ననుఁ గనుఁగొన నేమిటికై
చనుదెంచితి వెఱుఁగఁ దెల్పు♦ సంయమితనయా.

గీ. ఇపుడు భవదీప్సితము సేయ♦ నెదఁ దలంచి
నాఁడ నెఱిఁగింపు మన విని♦ నాచికేతుఁ
డపుడు గరపుట మలికభా♦గాంతరమునఁ
జేర్చి యముఁగూర్చి నిజవార్తఁ♦ జెప్పఁదొడఁగె.

చ. ననుఁ గని యొక్కకాలమున♦ నాజనకుండు మహాగ్రంబున
ననుఁగవఁ గెంపునిప్పు లొలు♦కంగ దురాత్మ! కృతాంతుఁ
[జూడుమా
యనిశపియింప నేను జన♦కాజ్ఞ శిరంబునఁ దాల్చి హర్షినై
దినకరపుత్ర! వేగ భవ♦దీయపురంబున కేఁగుదెంచితిన్.

గీ. కాన నాయెడ నీ కను♦గ్రహము గలిగె
నేని భవదీయనగరంబు♦ నిరుపమాన
చిత్రికము చిత్రిగుప్తని♦షేవితంబు
దయ దలిర్పఁగఁ జూపుమా♦ ధర్మరాజ.

క. అని ప్రార్థించిన మునినం
దనుఁ గని యిట్లనియె భానుఁ♦నందనుఁ డపుడు

ఘనతరమద్రేశముఁ గనుఁ
గొనుమా నీ విభుము చిత్రి♦గుప్తుఁడు సూపఁ.

చ. అనిమునిపుత్త్రుఁగూర్చిజల♦జాప్తతనూజుఁడు దెల్పి దూతలం
గని యిటులానతిచ్చె మని♦నాథతనూజు మహోగ్రతేజు మ
ద్ఘనసగరీవిచిత్రిములు♦ తద్దయుఁజూప రయంబుమీఱఁ దో
ష్మానిని వడి జిత్రిగుప్తకడ♦కుం జని వానికి నప్పగింపుఁడీ.

చ. అనవినికాలుదూతలు ర♦యంబునసంయమిరాజసూనుఁదో
ష్మానిని వడి జిత్రగుప్తకడ♦కుం జని యిట్లని రోమహాత్మ యీ
మునితనుజన్మమీకడకు♦మోదమెలర్పఁగవేగ*తోష్మాపాం
డని యమఁ డానతిచ్చెనన♦నాతనిఁగన్గొని చిత్రగుప్తుఁడు.

క. ఓసంయమివరనందన
వాసిగ నీ వేమి కోరి♦వచ్చితి చెపుమా
నాసన్నిధి కీక్రతి నేఁ
జ్ఞానదవ భవదీప్సితంబు♦ నేమ మెలర్పన్.

చ. అనవినినాచికేతుఁడు ము♦హోత్సుఁమభానుజుఁడాత్మలోకముం
గనుఁగొన నీదుసన్నిధికి♦ గౌరవ మొప్పగ నంప వచ్చితిన్
దినకరపుత్త్రతుల్య మహా♦నీయబలుండవు సర్వభూతర
క్షణ మొనరింప దక్షుఁడవు♦ శాశ్వతకీర్తివి చిత్రిగుప్తకా.

క. అని యీవిధిఁ బ్రార్థించిన
మునిసుతునకుఁ జిత్రిగుప్త♦భూతాధీశుం

---

* తోడుక=తోడ్క(పొందు)—అని కవి ప్రయోగించి యుండును.

డనుపమవిచిత్రమణిమయ
మనఁ బగి విలసిల్లుచున్న ♦ యమనగరంబుల్.

గీ. కరతలాంతస్థితామల ♦ కంబురీతి
సర్వమును జూపి యర్కజు ♦ సన్నిధాన
మునకుఁ గొనిపోవ నపుడు య ♦ ముండు మునిత
నూజుఁ గని యిట్టు లనియె వి ♦ నోద మలర.

ఉ. ఓమునిపుత్ర పావనత ♦ మోరుచరిత్ర విచిత్రమై మహో
ద్దామమణిప్రభావళియు ♦ తంబయి శోభిలుమత్పురంబుశో
భామహనీయముంగనుల ♦ పండువుగాఁగనుగొంచె తెల్పువా
నీమదిఁగల్గువాంఛితము ♦ నిక్కముగా నొనరింతు నే ననఘ.

గీ. ధర్మరాజ భవత్ప్రసా ♦ దంబువలనఁ
గంటి భవదీయనగరము ♦ గరము విస్మ
యంబు గైకొంటి నానతి ♦ మ్మనవనిలోక
మునకుఁ జనియెద ననిమున ♦ తనయుఁ డనఁగ.

క. నీ వజరామరణుఁడ వై
భూవలయమునందు వృద్ధిఁ ♦ బొందు మనుచు రా
జీవాప్తసుతుఁడు మౌనికి
దీవన లిడి పన్నఁగా న ♦ తిప్రియదమునఘ.

ఉ. పిమ్మట నాచికేతుమని ♦ ప్రీతిదలిర్ప యమాజ్ఞ నై జగ
ద్ధర్మమునఁ దాల్చి వేగమె ధ ♦ రాస్థలికిం జనుదెంచి పుత్త్రులో

కమ్మునఁ గుందుతండ్రిఁ గని♦ కొఁగిటఁ జేర్చి తదీయపాదప
ద్మమ్ములనానియుండినకు♦మారునిఁగన్గొని మౌనియిట్లనున్.

గీ. ఓకుమార నీవు ♦ భీకరయమలోక
ముసకు నెవ్విధమునఁ ♦ జనితి వచట
నున్నినరకసంఘ ♦ మెన్నఁగా శక్యంబె
వాని నెటులు చూచి ♦ వచ్చి తహహా.

వ. అనిన నాచికేతుం డిట్లనియె.

ఉ. ఏను భవత్పితృపాదమున ♦ నేఁగితి నంతకరాజధానికిన్
మౌనికులేంద్ర కాంచితియ♦మాలయమంత తదీయదేశముం
గానఁగ నయ్యె నయ్యెడను♦ గాంచితి ధీరునిఁ జిత్రగుప్తునిన్
భానుతనూజు మద్వినుత♦పాత్రునిఁగా రచియించి వచ్చితిన్.

చ. అని యెఱుఁగించుచున్న సమ♦యంబున నచ్చటనున్న సత్తపో
ధనులు మహానుభావు లగు♦తాపసులందఱు నంతకాలయం
బునకు రయంబుమీఱఁ జని♦ భూమికి వచ్చిన నాచికేతునిం
గనుఁగొనువేడ్క నెమ్మదిని♦గల్గఁగ వచ్చిరి విస్మయాత్ములై.

సీ. మౌనులు గొందఱు ♦ మాసపక్షోపవా
సులు గొంద ఱనిలభో♦జులును సలిల
పంకలగ్నులు నేక♦పాదస్థు లర్కా-భి
ముఖులు నిరుచ్ఛ్వాస♦ముఖులు నూర్ధ్వ
ముఖు లధోముఖులును ♦ ముఖ్యవర్తిస్థులు
పంచాగ్నిమధ్యత♦పస్సమేతు

లూర్ధ్వహస్తులు పవ♦నోదకభోజను
లర్క-దర్శకులు ప♦ర్ణాశనులును
పంచకూర్చసమేతులు ♦ పరమమౌను
లగ్ని హోత్రిపరాయణు ♦ లగుమునీంద్రి
లరుగుదెంచిరి యుద్ధాల♦కాశ్రిమమున
కమితవిస్మయులై దండ♦హస్తు లగుచు.

గీ. అరుగుదెంచి మౌని♦వరుని నుద్ధాలకుఁ
జూచి యిట్లు లనిరి ♦ నాచికేతుఁ
డాత్మజన్మఁ డయ్యె ♦ నహహా! నీ కీథాతి
నిన్నుఁ బోలుమౌని ♦ యెన్నఁ గలఁడె?

గీ. అని ప్రశంసఁ జేసి ♦ మునిసుతునల్గడ
లను వసించి రపుడు ♦ మునులనఘమ
నాచికేతుఁ డొప్పె ♦ నతిత్రిమధ్యవి
రాజమానుఁ డైన♦రాజుభంగి.

సీ. అయ్యెడ మునులు సం♦యమిసూనుఁ గని యిట్లు
లనిరి మా కొకసంశ♦యంబు వొడమె
భీకరం బగుయమ♦లోకంబునకు నేఁగు
చనితివి పిమ్మట ♦ శమనునఁరి
వలన నేలాగున ♦ వచ్చితి విచటికి
యమరూప మెట్టిది ♦ శమనులోక

మొట్టిది ద్వారంబు ♦ లెట్టివి ధర్మసం
స్థాపనం బొట్టిది ♦ శమనుదండ
మొట్టిది యగణ్యనరకంబు ♦ లెట్టి విన్ని
వినఁగ మునులకు నెమ్మది ♦ వేడ్క యొదవెఁ
గాన నెఱిఁగింపు మనుచు న♦మ్మానుఁ లపుడు
వేఁడఁగా నాచికేతుండు ♦ వేడ్కఁ జెంది.

గీ. మౌనివరులార యేను య♦మాలయంబుఁ
గనిన తెఱఁగెల్ల మీ కెఱుఁ♦గంగఁ దెల్పె
దను వినుం డని యెఱిఁగించి ♦ ధర్మరాజు
పదములకు మ్రొక్కి యిట్లని ♦ పలుకఁదొడఁగె.

ఉ. ఏ యమపట్టణంబునకు ♦ నేఁగితి మజ్జనకాజ్ఞచే మహా
కాయనిధర్మరాజుఁ బొడఁ♦గంటిఁ దదాజ్ఞను జిత్రగుప్తుఁ డా
యాయమలోకచిత్రముల♦నన్ని యుఁజూపఁగఁజూచిభానుపు
త్రాయతనంబుఁ గాంచితి య♦మాజ్ఞఁదనర్చితి మృత్యుహీ
[నతఁ.

క. పిమ్మట మజ్జనకుపసా
దమ్మున వచ్చితిని భువికి ♦ ధర్మపురౌన్న
త్య మ్మెఱిఁగించెద వినుఁడీ
నెమ్మది మీద మొదవఁగా ము♦నిపరిభులారా.

సీ. అనఘాత్మలార స♦హస్రయోజనవిపు
లాయతవిస్తీర్ణ ♦ మనుపమంబు

మహనీయమణిమయ♦మందిరరాజంబు
భర్మనిర్మితసౌధ♦భాసురంబు
గంభీరతరపరి♦ఘాభాసమానంబు
సముదగ్రిసాలాది♦సంకులంబు
జితవాయువేగవా♦జివిరాజమానంబు
భద్రేభదానాంబు♦షంకిలంబు

చామరచ్ఛత్రిఘున కేతు♦సంవృతంబు
గురుతరవిచిత్రిమణిమయ♦గోపురంబు
కలితనిజభాగ్యవిజితాల♦కాపురంబు
గాపురం బిందిరాదేవి ♦ కాపురంబు.

గీ. ఆపురోత్తమమున ♦ నమరుపూర్వద్వార
మింద్రినీలఖచిత ♦ మినసమప్ర
కాశకంబు రౌప్య♦కమనీయ మురుకవా
టార్గళంబు గుజన♦దుర్గమంబు.

క. ఆరాజతమయపూర్వ
ద్వారంబున నుండెదరు కృ♦తజ్ఞులు గురుసే
వారతు లగణ్యపుణ్యా
చారులు శిక్షితపాలకులును ♦ సంయములారా.

ఉ. ధీరులు సంశిక్షితవ్రతులు ♦ ధీరజనావను లగ్నిహోత్రసే
వారతు లాత్మశిష్యులకు ♦ వాంఛితవిద్య లొసంగువార లా

శారహితు ల్ధరాదివిజ♦సంఘముఁ బ్రోచెదువారు పూర్వది
గ్ద్వారమున వసింతురుని♦తాంతసుఖాస్పదులై విరాగులై.

ఢీ. ఆపురంబున నమరు♦కృష్ణాజినప్ర
భావదం బగుదక్షిణ♦ద్వార మచట
ఘోరయాతననాశక♦కోటి దనరు
నట వసింపుదు రఘువంతు♦ లనఘులార.

సీ. ఎవ్వరు వివిధధ♦ర్మైచ్ఛచే వెలయుదు
రుపవాసనిరతులై ♦ యుందు రెవ్వ
రుదకదానంబు చే♦యుదురు వేసవి నెవ్వ
రెవరు సీతున వస్త్ర♦ మిడుదు రర్థి
నెవరు దూరసమాగ♦తేలాసురుల కెదు
రేఁగి తోడ్కొనివచ్చి ♦ స్వాగతంబు
దెలిసి భోజన మతి♦తృప్తిగా నొసఁగెద
రెవ్వ రహింసకు ♦ లెవరు లోభ
మోహరహితమనస్కులు ♦ ముఖ్యదాన
ధర్మనిరతులు శూరు లి♦ద్ధరణి నెవరు
వార లందఱు పశ్చిమ♦ద్వారసీమ
నమితసుఖభోగు లై యుందు ♦ రనఘులార.

గీ. ఆమహాయమపురమునం ♦ దమరుచున్న
యుత్తరద్వారమున నెవ్వ ♦ రుందు రట్టి

వారి నెఱిఁగింతు మునికుల♦వర్యులాత
సావధానై కచిత్తుల ♦ రై వినుండు.

సీ. ఏపుణ్యజనులు మా♦తాపితృభక్తులు
భూసురాభ్యాగత♦పూజకులు మ
హేశకేశవవాక్య♦తీశభక్తులు బ్రహ్మ
చర్యవ్రతస్థులు ♦ సదయహృదయు
లనశనమృతులు మ♦హాధ్వరకర్తలు
సకలకర్మాచార♦నికరపరులు
ద్రివ్యాన్నసలిలభూ♦దానపరాయణు
లానందమానసు ♦ లనఘమతులు
యతులు పరధననిరపేక్షు ♦ లనుపమాన
సత్యవాదులు దాంతు లి♦జ్జగతి నెన్న
వార లందఱు నుత్తర♦ద్వారమున వ
సింతురు సుఖంబునను ముని♦శ్రేష్ఠులార.

వ. మఱియు రోమహర్షణంబును, సుజనదుర్గమంబును, నగు దక్షిణద్వారంబున ఘోరగంభీరశకటంబును, హాహారవం బును, కౌరవంబును, గుంభీపాకంబును, దప్తజంతుచయంబు, నంగారరాశిభవంబును, దగ్ధపుసీసమయనదియును, పూయ శోణితకుంభంబును, మలపర్వతంబును, శైలయంత్రంబు ను, క్షారసేచనంబును, పాషాణయంత్రంబును, నసిపత్ర

వనంబును, శస్త్రచ్ఛేదనంబును, కాష్ఠనిర్మితయంత్రంబును, పాశబంధంబును, శూలవీడనంబు,నంగారశయ్యాభ్రమణంబును, దశనమర్దనంబును, దప్తపాషాణభుక్తియు, దప్తసూచీభక్షణము, నుత్తప్తతిలతైలపానంబు, నధఃశిరశ్శోషణంబును,బురీషభోజనంబును, రేతఃపానంబును, ముసలమర్దనంబును, పతనోత్పతనంబును, గదాదండనిపీడనంబును, క్షారాంబుపానంబును, క్షారోదకబిలప్రవేశంబును, మేహనభోజనంబును; స్నాయుచ్ఛేదనంబును, వస్తిచ్ఛేదనంబును, పిత్తపానంబు, నుష్ణసికతాస్నానంబును, దప్తాయశ్శయనంబును, సంతప్తాంబుసేవనంబును, నేత్రనఖసంధిసూచీప్రక్షేపంబును, తీక్ష్ణఖడ్గధారాశయనంబును,మూషావస్థయు, శ్వభక్షణంబును, మూత్రపానంబును, దప్తశూలంబును, దప్తశిలయును, పురీషహ్రదంబును, శోణితకూపంబును, శాల్మల్యారోహణంబును, రక్తభోజనంబును, స్వమాంసభక్షణంబును, వహ్నిజ్వాలాప్రవేశంబును, శిలావృష్టియు, శృంఖలియును, వృశ్చికకుండంబును, సర్పకుండంబును, ముద్గరఘాతంబును, భ్రష్ట్రాకారితంబును, మొదలుగాఁ గలమహానరకంబు లనేకంబులు గల వందుతీక్ష్ణతుండంబులు, మహాగ్నివంబులు, నతిదారుణకాయంబులు గలవాయసంబులును, వికృతాకారంబు లగుఖరోష్ట్రివానరంబులుఁగల వచ్చి బిహ్మఘ్నులును, కృతఘ్నులును, బిత్రమాతృహింస

...

కులును, బాలవృద్ధస్త్రీమిత్రఘాతకులును, గోపశుహింస
కులును, జీవహింసకులును, స్త్రీరత్నహారులును, శూరనిం
దకులును, స్వామిదర్వ్యాపహారులును, అభక్ష్యభోజనులు
కూటసాక్షు లదృష్టాన్నతభాషు లశ్రుతశ్రుతవక్తలును,
స్త్రీబాలస్వహారులును, బరదారరతులు స్వదారపరివర్జకులు
ను, గోబ్రాహ్మణబాలవృద్ధపరిత్యాగులును హీనసత్త్వులు
దురాచారులు పాకభేదభోజకులు సత్యహీనులు నగుననేక
పాతకులం గనుంగొంటి నని యెఱింగించి వెండియు ని
ట్లనియె.

సీ. భూసురహత్యను ♦ జేసిననరుఁ డుంచు
ఘోరకుంభీపాక ♦ నారకమున
జనకుని హింసించు ♦ మనుజునిఁ గూల్తురు
కృమికుండములయందు ♦ యమునిభటులు
కన్యకానిందను ♦ గావించుమర్త్యులు
పురువులఁ దినుచు నె ♦ ప్పుడు వసింతు
రన్యదారాసక్తుఁ ♦ డగుపాపి యుండుఁ గుం
భీపాకనిరయదు ♦ ష్పీడఁ గొనుచు
బాలవృద్ధుల బాధించు ♦ పాతకులను
ధైలపాకమునను ద్రోచె ♦ దరు కృతాంత
భటులు క్షేత్రము సీమను ♦ బలిమిఁ గలుపు
పాపు లొనరింపుదు రభక్ష్య ♦ భక్షణంబు.

సీ. గురుతల్పగామి యగు♦నరుఁ జుంచుఁ గిరిమికుండ
మునఁ బరదివ్యము ♦ గొనినవాని
ముఖము విష్ఠారాశి♦పూరితంబుగఁ జేతు
రంతకభటులు ని♦రంతరమ్ముగ
ఘనతరరౌరవం♦బునను రజస్వలా
గామి యుండును శున♦కములు గఱవ
సంగారపంజర♦మందు దురాచార
తృణచోరుఁ గాల్చెద ♦ రినజుభటులు
కరము రత్నవిక్రయ ♦ గావించుపాపులు
కూటకాలయమునఁ ♦ గెరలు చుండు
రంతకాజ్ఞవారి ♦ సద్రిశ్యంగంబుల
వలనఁ దోర్తు రిలను♦బడఁగ భటులు.

మత్తకోకిల.

పారదారను గూడి యుండిన♦పాపచిత్తుఁడ యీతనా
పార మొందక భీతికృత్కర♦పత్రిమునఁ(?)గోయంబడ్డ
సూరసూనుభటాళిభీకర♦శూలసంహతి నొంది హా
హారవంబున ననున్నఁ గావుఁ డ♦టంచు వేదనఁ జెందెడున్.

గీ. ప్రక్కపైని భగినితోడఁ ♦ బవ్వళించి
కానికార్య మొనర్చిన♦మానవాధ
ముండు ఘనరౌరవంబున ♦ నుండుఁ డెల్ప
రానియాతన నొందుచు ♦ మౌనులార.

క. అంబరకనకాలంక్రృతు
లం బరమతిఁ దొంగిలినన♦రాధముఁ దుఱుదం
ష్ట్రింబులఁ దనరెఁసుశునకచ
యంబులచేఁ గజివఁబడు మ♦హామునులారా.

ఉ. దానము సేయుకాలమునఁ♦దాఁ జని దానికి నంతరాయమే
మానవుఁ డాచరించునొయ♦మాజ్ఞను ౙారవనారకంబునం
దా నివసించి భీకరక్రృ♦తాంతభటావళి హన్యమానుఁడై
మానికులేందుక్రిలారనిజ♦మాంసముగ్రోలుచునుండుదీనతన్.

గీ. కన్య నేనరుండు ♦ గాంచి తా మరలునో
వాఁడు ఘోరనరక♦వాసుఁ డై క్రృ
తాంతదూతనిహతుఁ ♦ డగును వియోనిని
జెందినట్టివార ♦ లుండు రచట.

క. భూసురసంఘద్రివ్యం
బాసిలి కొనువాఁడు కీట♦కాలయనరకా
వాసుండై వెత నొందుచు
నోసంయమివర్యులార ♦ యుండు యమపురిన్.

ఉ. ఎప్పు డవాచ్యవాక్యముల ♦ నెన్నెఁడువారల వాదశీలురన్
దప్పక జిహ్వ గోసి వద♦నంబున నుంతు రమేధ్యరాశి పెం
పొప్పుగ ధర్మరాజభటు ♦ లుర్విని దేవధనాపహర్త యె
ల్లప్పుఁడుఘోరనారకము♦లం బడి వేదనఁజెందుచుండెదుర్.

క. దారాత్మభవత్యాగులు
ధీరామరశూరభూమిదివిజావళినిం
బారతులు కాకభక్షితు
లై రౌరవనరకవాసు లగుదు రనిశమ్ము.

గీ. అమితగుణవతి రమ్యాంగి యైనసతిని
ఎంచి యేపాపకారి నిందించు నట్టి
మానవుం డిట్లుయంత్రింబు లోన ధర్మ
భటులచేఁ దోర్గియఁబడు మాని వర్ష్యలార.

ఉ. ధీరమనస్కులార యమ దేవభటావృత మైనదక్షిణా
ద్వారమునందు విస్మయయు తం బగునద్భుతమేనుగాంచివి
స్తారమనోవ్యథాకులతఁ దాల్చితిఁ డెల్వెదమీరలందఱున్
ధీరత నాలకింపుఁ డని తెల్పి మునీంద్రతనూజుఁ డిట్లనున్.

సీ. తాపసులార త ద్దక్షిణాద్వారంబున ననేక
పాపులు దుర్నయ పరులు గలరు
పటుతరగళపాశ బద్ధు లయోమయ
నిగళవేష్టితపద యుగులు పృష్ఠ
బాహుశిరఃపాశ బద్ధులు ఘనతర
గళదేశబద్ధశృం ఖలులు నగుచుఁ
దమరు గావించుపా పములఁ దలంచుచు
యమభటావళినిహ తాంగులై పి

పాసచే వారి శీతల♦వారి సడుగ
నగ్ని సంతప్తసీసమ♦యాంబునదిస
మీపమున కట్టిపావుల♦నేపకుండఁ
దోడ్కొనుచుఁ బోదు రంతకు♦దూత లపుడు.

ఉ. ఆదురితాత్మ లంతకభ♦టాజ్ఞను శీతలవారికాంక్షచే
నాదర మొప్ప సీసమయ♦మైనమహానదిఁ జొచ్చి తప్తసీ
సోదకపానదగ్ధవిపు♦లోదరులై దరి గానరానిబ
ల్వేదన నొందుచు న్మరలి♦వే వసియింతురు నారకంబులన్

గీ. కూటసాక్ష్యమైన♦కుటిలచిత్తుఁడు దప్త
కుంభనారకమునఁ♦ గూలి కీట
కములఁ దినుచు నంత♦కభటాళిహాన్యమా
నాంగుఁ డగుచు నుండు♦ ననుదినంబు.

సీ. జంతునిచయబాధ♦ సల్పినకూరిరుండు
శైలయంత్రిమునను♦ దా వసించు
ఘృతము దొంగిలుపాత♦కి మహోంబరీషంబు
నను గాల్పఁబడుచుండు♦ ననుదినంబు
భూసురామరనిందఁ♦ జేసినదుష్కృతి
పూతిమాషంబుసఁ♦ బొరలు చుండు
సేతుఖండంబు ర♦చించినపాపి జ
లూకాదినారకా♦నీకముల న

నేకవర్ణంబు లుండుఁ ద♦టాకకూప
నాశకుండును వాపీవి♦నాశకుండు
ఘనతమఃకూపమునఁ జిర♦కాల మమిత
యాతనలఁ జెందుఁ గుందుచు ♦ ననఘులార.

చ. సరసులఁ బాడుసేసినయ♦సహ్యమనస్కుఁడుధూమజాలయు
జ్ఞారకమందుదోర్కియుఁబమఁ♦గాసభ కెగ్గొనరించువాఁడుభీ
కరకరపత్త్రికానళివి♦ఖండితుఁడై మునివర్యులార దు
ష్కరఖరభానుసూనుభట♦సంహతుఁడై వెతఁ జెందు
చుండెడిక్.

క. ఆరామభేదనం బి
ద్ధారుణిఁ గావించువాఁడు ♦ తపనాత్మభవ
కూరిరభటపాశబద్ధుం
డై రౌరవవాసుఁ డగు మ♦హాములులారా.

క. ఫలపాదపచయభంగము
సలిపినమనుజాధముండు ♦ సస్యవిఘాతం
బలవడఁ జేసినదుష్కృతి
గలకాలము ఘోరనార♦కమున వసించున్.

క. చేలముల నలంకృతులన్
బాలను దొంగిలినపరమ♦పాతకి విష్ణా
లయమున నుండుఁ బావక
కీలలఁ ద్రోచెదరు భటులు ♦ గృహదాహకునిన్.

ఉత్సాహావృత్తము.

ధనంబుచోరవృత్తిఁగొన్న ♦ తజ్జనుండు గాలయా
తనాలి నొందు దేశికుండు ♦ దా భుజించునన్న మే
జనుండు గ్రోలు వాఁడు కీట ♦ సంఘకుండవాసుఁడౌ
మునీంద్రులార నాడువాక్య ♦ ముల్ మదిం దలంపుఁడీ.

గీ. అనఘమతులార యెవఁడు శ ♦ య్యాను హరించు
నద్దురాచార్యుఁడు కృతఘ్నుఁ ♦ డధికశోక
ములకు దరిలేక యుండెడు ♦ నలఘుపూయ
కుండమునఁ దప్తశోణిత ♦ కుండమునను.

గీ. కలహాకర్త పరోక్షద్వేగ ♦ కారి యెవ్వఁ
డద్దురాత్మ్మండు గీటకా ♦ హారుఁ డగుచు
నుండుఁ దద్ద్వారమందు న ♦ ఖండయాత
నాలి నెమ్మదిఁ గుందుచు ♦ ననఘులార.

గీ. దాఁచ నిచ్చినద్రవ్యంబుఁ ♦ దా హరించు
నెవ్వఁ డియ్యక కొను వార ♦ లెవ్వ రట్టి
కుమతిజనులను ఘనతర ♦ కూటశాల్మ
లులను బొందించి తోర్చెద ♦ రిలకు భటులు.

గీ. స్వర్ణరజతకాంస్య ♦ పాత్రిల దొంగిలు
పాపకారిఁ ద్రైల ♦ పాకమునను
గూల్తు రనుదినంబు ♦ గురుతరవిశ్వాస
హారిజిహ్వ గోతు ♦ రార్కభటులు.

సీ. ప్రతిరసద్రవ్యరా♦శిని నాశ మొందించు
కుటిలచిత్తుఁము తప్త♦కుంభనార
కములఁ గొల్పంబడి ♦ యమభటముద్గర
నిహతుఁడై వసియించు ♦ నిరయములను
జనని సహోదరిఁ ♦ దనయను గోడలిఁ
గూడినపాపాత్మ♦కుం డఖండ
కారవాదికమహా♦నారకవాసుఁడై
దరితేనితీవ్రియా♦తనలఁ జెందు

నేనరుండు సతుల ♦ నిర్వుక వరియించి
వృజినబుద్ధి నొకతె ♦ విసుచు నాన
రాధముండు భీక♦రవ్యాఘ్రిముఖమున
దీనుఁడై వసించు ♦ మానులార.

ఉ. ఏనరుఁ డాత్మవాంఛ నొక♦యిందునిభాననచెంతకేఁగి యో
మానిని నన్వరింపుమను♦మాటలమూటలమోహపెట్టి య
జ్ఞాన మెలర్ప దాని విర♦సత్వమునన్ రతికేళిఁ దేల్చు న
మ్మానవుఁ డెల్లకాలము య♦మాజ్ఞను ముద్గరపీడనొందెడున్.

గీ. ఎవఁడు బలవంతుఁడై బల♦హీనుమంది
రము హరించునో యంగార♦రాశిభవన
నారకంబున బహుయాత♦నలను జెందు
నద్దురాత్మునిఁదు చిరకాల ♦ మనఘులార.

క. మునులారా మృణ్మయపా
త్రను దొంగిలినట్టివాఁడు ♦ రౌరవనరకం
బున నుండు వేదనిందకుఁ
గొని నాలుకఁ గోతు రంత♦కునిభటు లెపుడున్.

క. జననీజనకులబాంధవ
జనముల నెవ్వాఁడు విడుచు ♦ సంయములారా
ఘనతరరౌరవనరకం
బున నాతఁ డనేకవర్ష♦ములు వసియించున్.

భుజంగప్రయాతము.

గురుస్వంబుఁ గోశంబుఁ ♦ గూర్చిరాత్మఁడై యే
నరుం డిచ్చుఁ గొంపోవు ♦ నాసామనోభీ
కరాకారయుజ్ఞార♦కావాసుఁడై యి
ద్ధరన్ మూల యీ వాఁడు ♦ ధన్యాత్ములారా.

సీ. మాలఁడై పిదప జ♦న్మాంతరంబునఁ దాను
మూషకంబై పుట్టు ♦ భూతలమున
నాచారహీన హా♦హాకారకుని సక
లప్రతిగ్రహుని శూ♦లముల: ద్రోచె
దరు భటు లోరభూ♦సుతసూతకాన్నపు
ష్టాంగుని సర్వభ♦క్షకు దురాత్మఁ
గాకగృధ్రివ్యాఘ్రి♦ఘనజంబుకాదులు
చెలఁగి సంతతము భ♦క్షించుచుండు

నేమహాత్మ్మనియన్నంబు ♦ నెపుమఁ దినుచు
వాని మది నెన్నకుండెము♦వానిఁ బట్టి
యమునిదూతలు భీకర♦వ్యాఘ్రివదన
మండుఁ బడదోర్చితురయ్య మో♦మౌనులార.

గీ. ధరణి మృగవధఁ జేసిన♦పరమపాత
కుండు పక్షివిహింసకుం ♦ డుండు శునక
కుండమునఁ దప్తశోణిత♦కుండమునను
దండధరభటనిహతుఁడై ♦ తపసులార.

క. ధారుణి మృగయాసక్తం
గ్రూరుం బరతాపకారిఁ♦ గుంభీపాకా
గారభవనాహ్వయమహా
నారకములఁ ద్రోచెదరు ఘ♦నాత్మ్మకులారా.

చ. పరధనహారి యౌ పరమ♦పాతకి దుస్సహకాలసూత్రభీ
కరనరకంబునందుఁ గల♦కాలము యాతనఁజెందుచుండు నే
నరుఁ డిలఁ బంక్తిభేదన మొ♦నర్చునొ తన్మ్మఖమందు
దూత ల
బ్బురముగ నుష్ణశర్కరను♦బోతురుహాయనిమొఱ్ఱవెట్టుఁగన్.

సీ. సతియైన యువతిని ♦ పతియగు బ్రహ్మచా
రిని జింతిలఁగఁ జేయు♦జనుల సంధ
కూపంబిసను భటు ♦ ల్గూల్చెద రన్య
తోక్తి వలికిన దుశ్చరి♦త్రులను బట్టి

తురధారచేఁ జిహ్న ♦ గోయుదు రాత్మధ
నము గూడఁ బెట్టి య♦న్యస్వహరణ
మెవరు గావించెద ♦ రిలవార లసిపత్త్రి
విపినంబున వసించి ♦ వెతలఁ జెందె

దరు ధరాసుర హత్యాది♦పరపుపంచ
పాతకంబు లొవర్చిన♦పాతకులశి
రంబులను వహ్నితప్తై♦లంబు వోతు
రంతకాజ్ఞను యమ భటు ♦ లనఘులార.

క. అని నారకవృత్తాంతము
మునిసుతుఁ డెఱిఁగించి పిదప ♦ మునిసంఘములం
గని యిట్లను మునులారా
వినుఁడీ యమదూతరూప♦విధ మెఱుఁగింతున్.

సీ. మునివరులార యేఁ ♦ గనినక్రిమంబున
నంతకభటుల వ♦ర్ణింతు వినుఁడు
గజవాహు లురుశవ♦స్కంధసమారూఢు
లజకపిమార్జాల♦కాశ్వవివిధ
మృగమేషఖరసార♦మేయవిచిత్రిమూ
షకనకులవ్యాఘ్రి♦నికరకూర్మ
కాకగృధ్రోలూక♦ఖగవాహనులు విక్ర
తాకారు లురుభుజ ♦ ల్భీకరోగ్ర

దంష్ట్రి లురుబాహుబలులు వి♦స్తారదీర్ఘు
కాయులు బిడాలవానర♦కాకముఖులు
నాగయజ్ఞోపవీతులు ♦ భోగికుండ
లశ్మశ్రీతులు భీకరులు ధర్మ♦రాజభటులు.

ఉ. శోణితలిప్తకాయు లతి♦శూరులు ధీరులు తీవ్రబాణయు
క్తూణులు బిండివాలఘన♦తోమరముద్గరపాశవిస్ఫుర
త్పాణు లహీనవేష్టితని♦తంబులు నీలనగేంద్రతుల్యు లో
మానికులేంద్రులారవిష♦మాంగులు కాలునిమాతలందఱున్.

సీ. మునులార తస్మధ్య♦మునఁ గానఁబడియెఁ దా
మ్రోపమభుజజంఘుఁ ♦ డూర్ధ్వకేశుఁ
డమితరౌద్రుం డరు♦ణాక్షుండు న్యగ్రోధ
సమపరిమాణుండు ♦ శమనవేష
ధరుఁడు పరీవాళ్య♦దనుఁడు భయావహుం
డతిదుర్నిరీక్ష్యకృ♦ష్ణాజినపరి
భాభాసమానుఁ డా♦భరణభూషితుఁడు మ
హోదండపాశాది♦హస్తుఁ డధిక
మహిషవాహుండు గొలనా♦మంబు దాల్చి
యొక్కఁ డాతఁడు యమచెంత ♦ నుండు సకల
భటుల కొజ్జయొనర్చును ♦ బరుల కితఁడె
దండధరుఁ డని తోఁప ను♦ద్దండుఁ డగుచు.

క. ఒకవేళ రణము దానవ
నికరంబులు శమనభటులు ♦ నిరుపమలీలం
బ్రికటగతిఁ జల్వఁగా నం
తకభటులు జయింపఁబడిరి ♦ దైత్యులవలస్రక్.

గీ. శమనభటులు దైత్య♦జనవినిర్జితు లయి
యమసమీపమునకు ♦ నరిగి యిట్లు
లనిరి దేవ! దాన♦వాళినిర్జితుల మై
తిమి మహాత్మ మాకు ♦ దిక్కు నీవ.

గీ. అనినఁ గాలుఁ డిట్లు ♦ లనుఁ గాలుఁ జూచి త
త్కాలమంచు దీవ్ర♦కాలపాశ
కాలదండములను ♦ గట్టి కొట్టి సురారు
లను జయించి వేగ♦రమ్మ్ర కాల.

సీ. అని యెఱుంగించిన♦యమశాసనము శిరం
బునఁ దాల్చి కాలుండు ♦ ఘనరయమున
నచలోపమానమ♦హాకాయములు గల్గి
తనరినభచర్మిదం♦తావళములు
విత్తతజవాత్యంత♦జితమనోవాయువే
గంబులై కేనుపట్టు♦ఘనహాయంబు
నిందార్మిదిసురుల న♦నేకుల నని గెల్వఁ
జాలినయమభట♦సంచయంబు

భీమకరవాలశరఖడ్గ♦తోమరపరి
ముఖఖరాయుధసాధనం♦బులను గూర్చి
కొని హతూహూథుఁడై దైత్య♦జనము లున్న
కడకుఁ దా నరుదెంచె న♦క్కాలమునను.

చ. చని చని కాంచెఁ గాలుఁ డురు♦సంగరరంగహతాధికప్రవీ
రనికరరక్తపూరవిపు♦లాస్థిసమావృతమాంసఖండభ
క్షణపరపక్షిపక్షయుగ♦సంకలితానిలవేగనీర్యదు
ద్ఘనతరధూళికాస్థగిత♦కాంతిపతంగము నాజిరంగమున్.

క. కనుఁగొని భేరీముఖవా
ద్యనినాదంబులు దలిర్ప ♦ దరి కేఁగిన న
ద్దనుజావళి యమభటులం
గని కనుఁగవ నిప్పు లొల్కఁ♦గాఁ బై బడియెన్.

శా. కల్పాంతోజ్జ్వలకీలికీలితశిఖా♦కల్పప్రభాలోచనా
నల్పద్యోతులు చంచలావళులుగా ♦ నాభీలహుంకారమ
త్యల్పాబ్దధ్వనిగాగఁ గాలుఁడురుకా♦లాంభోదకాంతిచ్ఛటా
కల్పుండై దనుజాళిపుస్సహశరా♦ఘాతంబులన్ నొంచినన్.

ఉ. దానవవీరు లంతఁ గడు♦దర్ప మెలర్పఁగఁ బోర్లిసన్నహా
బాణశితోగ్రశూలకర♦వాలముఖాయుధధారులై మహా
సేనలఁగూడివచ్చి ఘన♦సింహనినాదముల్ సొప్పఁజేయుచున్
మానమెలర్పఁగోలు నస♦మానమహాశరవృష్టి ముంపఁగన్.

సీ. పిమ్మట యమభటుల్ ♦ హుమ్మని పటుబాహా
ఘట్టనఁ జల్వి రి♦క్కసులఁ దాఁకి
గండోపలములచే ♦ గరితురగస్యంద
నములఁ జూర్ణంబుగా ♦ నలుఁగమోది
కొందలి శరహతిఁ ♦ గూలిచి కొందలఁ
గాలపాశంబులఁ ♦ గలయఁగట్టి
కొందలిమేనులు ♦ గుములుగాఁ బడఁగొట్టి
కొందలిడెందము ♦ ల్గుందఁజేసి
కొందలు ఖరాయుధముల న♦మందచక్ర
కలితదేహులఁ గావించి ♦ కాలగతికిఁ
గొందలిను బంచి యమభట♦కోటి యిటుల
సంగర మొనర్చె మనము లు♦ప్పొంగి చెలఁగ.

గీ. కాలభటకాలశరహతి♦గళదసద్భక్ష్య
వాహకలితమహాదైత్య♦దేహబృంద
మపుడు గానఁగ నద్భు సం♦ధ్యాంబుదాంత
రితనభోతల మనఁగ న♦ద్భుతము గాఁగ.

క. అప్రతిహతపరాక్రము లై
రాక్షసనాయకులు ధర్మ♦రాజభటులపై
నక్షయబాణపరంపర
లక్షణమున నై వ గాలుఁ ♦ డాగ్రహ మొప్పన్.

నాచికేతూపాఖ్యానము

చ. వడిఁ జని దైత్యనాయకుల♦పైఁ బటుశౌర్యముగల్గు సేనలం
గడుఁ బురికోల్పఁ దద్భటులు ♦ ఖడ్గపరశ్వధసాధనంబులం
దడయక దానవాలిపయిఁ♦దద్దయుఁజిమ్మఁగ దైత్యసేనవెం
బడిఁ జని ముంచె నత్తఱి న♦పారశరావళిఁ గాలుసేనలన్.

లయగ్రాహి.

పిమ్మట మొహోగ్రిసమ♦రమ్మునను గాలుఁడు ర
య మ్మెసఁగ దైత్యనిక♦రమ్ముల మహోపా
శమ్ములను గట్టి ముస♦లమ్ములమ గొట్టి నిశి
తమ్ము లగుభీకరశ♦రమ్ములను దచ్చి
ష్టమ్ములను ద్రుంచి రభ♦సమ్మునఁ గృతాంతనిక
టమ్మునకుఁ బోయి తెలు♦ప మ్మహిషవాహనుం
డమ్మనుజభక్షకచ♦యమ్ముల నసిచ్ఛదవ
నమ్మునకుఁ బంపు మని♦ షమ్మతి నొనర్చెన్.

క. కావున సంయములారా
స్థావరములు జంగమములు ♦ జలజాప్తసుతా
జ్ఞావహవృత్తిం గైకొను
నీవచనము శమనువలన ♦ నెన్నంబడియెన్.

వ. మఱియు మునీంద్రులారా శమనుం డెవ్వరివలన సేవింపం
బడుచుండు వారల నెఱుంగించెద వినుం డాత్రేయుండును,
మిత్రుండును, శౌనకుండును, గృష్ణద్వైపాయనుండును,
జాతుకర్ణుండును, బిప్పలాదుండును, మరీచుండును, గపిలుం

డును, భృగుంజును, బులస్త్యుండును, యాజ్ఞవల్క్యుండు
ను, సనత్కుమారుండును, సనందనుండును, మార్కండే
యుండును, సుమిత్రుండును, బరాశరుండును, జై మినియు
ను, హుతాశనుండును, పాకశోషణుండును, బరాయణుం
డును, రోమజంఘుండును, మొదలుగాఁ గల జితద్వంద్వ్
లు, జితక్రోధులు, జితేంద్రియులు, జితమోహులగు మ
హామును లనేకులు ధర్మాధర్మవిచారులై సమవర్తిం గూడి
యుండెదరు, దన్మధ్యంబున హారకేయూరాద్యాభరణభూ
షితుండును, శతాదిత్యసంకాశుండును, బీతకుండలధరుం
డును, నగుయమునుండు తారాగణపరివృతుం డైన చందు్ర
నిభంగి విరాజిల్లుచుండు నచ్చట రేయింబగలు భయంబు
లేక తేజోమయుంబై యుండుఁ దత్ప్రదేశంబున ఘృతక్షీర
మయంబులును, స్వాదుజలంబు లగునదంబులును, బర్వ
తోపమానంబు లగునన్నరాసులును, సకలద్రవ్యకుండంబు
లును, ధర్మపరులచే సేవింపఁబడు చుండు నని యెఱింగించి
నాచికేతుండు వెండియు నిట్లనియె.

గీ. హారకేయూరకుండలా♦ద్యఖిలభూష
ణములఁ దాలిచి సుకృతులు ♦ యమునిసన్ని
ధానమున వసియింతురు ♦ మౌనులార
వారిఁ గనుఁగొంటి నయనోత్స♦వంబు గాఁగ.

సీ. ఏనరోత్తము లన్న ♦ దాన మెనర్తురు
వారలు బహుభోజ్య ♦ భక్ష్యనిచయ
మనుభవించుచు భూరి ♦ హార కేయూరాది
భూషణనికరవి ♦ భూషితాంగు
లై చందనానులి ♦ప్తాత్మీయ దేహులై
రామామణులు దివ్య ♦ చామర్షముల
వీవంగఁ గొందఱు ♦ వెలఁదులు సేవింపఁ
గనకవస్త్రాంబులు ♦ గట్టి తప్త
కాంచనాసనశయ్యాది ♦ కమున నుండి
సృకృతీచందనాదిక ♦ సకలభోగ
ములు మనోరథములు మీఱి ♦ మోద మ్మలర
నచటఁ గ్రీడింపుచుండుదు ♦ రనఘులారా.

క. చెఱువులు నూతులు నత్యా
దరమున నేపుణ్యజనులు ♦ ద్రవ్వించెద ర
ప్పురుషులు సుగంధనిర్మల
తరజలములు దాగివుచుండె ♦ దరు యమనగరిన్.

గీ. జలము గ్రోలుచు సంలిత ♦ చంద్రవదనులఁ
గూడి క్రీడింపుచు యథేచ్ఛ ♦ తోడ నుండ
వారలకు యముఁ డభిమత ♦ వాంఛ లొసఁగు
మౌనివరులార వారల ♦ నేను గంటి.

చ. అలజడిఁ గొన్నవిప్రుల మ♦హోదరమెప్పుఁగఁదోడి తెచ్చివా
రలబలుసేద దీర్చి కుశ♦లంబును బిమ్మట స్వాగతంబునుం
దెలిసి సపర్యఁ జేసి కమఁ♦ దృప్తిగ భోజన మిచ్చినట్టివా
రలు సుఖియింతు రచ్చట ని♦రంతర మబ్జముఖీసమేతులై.

సీ. తత్కాలభోజన♦దాత సమస్తభో
గాలయం బైనస్వ♦ర్గమున నుండు
వేళయందైన నే♦వేళయందైన న
న్నమొసంగువాఁడుండు ♦ నాకమునను
ధరణీసురులకు రు♦చిరఫలంబుల నిచ్చు
వాఁడుండు దేవని♦వాసమునను
తిలదాన మిచ్చిన♦ధీరజనుఁడు హే
యాసంబుచే నేఁగు ♦ నమరపురికి

దేవవనితాకరాంభోజ♦దీప్యమాన
చామరానిలచలితకాం♦చనమయాంబ
రాంచలుం డయి రత్నసిం♦హాసనమున
నెపుడు నివసించు దివి భూమి ♦ నిచ్చువాఁడు.

గీ. ఉదకదానంబుఁ జేసిన♦సదయహృదయుఁ
డమృతపానం బొనర్చు ♦ నమరపురము
నందు వసియించు శయ్యాస♦నాళి నొసఁగు
నతఁడు దివినుండు రత్నసిం♦హాసనమున.

గీ. యతులకును బ్రహ్మచారుల ♦ కతులభక్తి
దనరఁ బరిపక్వఫలభక్ష్య♦తతి నొసంగు
వార లభయప్రదాతలు ♦ వాసవాల
యమ్మ్మున వసింతు రమితసౌ♦ఖ్యమున నెపుడు.

సీ. యజ్ఞంబు సేయించు♦ననఘు లాభరణాంబ
రము లిచ్చువా రుందు ♦ రమరపురిని
సేతుబంధన మొన♦ర్చిన మహాత్ములు పురం
దరపురి వసియింపు♦దురు నమస్త
భోగంబు లనుభవిం♦పుచు ఘృతపాయస
దానంబుఁ జేసిన♦మానవుండు
ఫలభూరుహాము విప్ర♦వరుల కిచ్చినవాఁడు
రమణీయసూర్యలో♦కమున నుండు
భూసురాళికి వైశాఖ♦మాసమునను
ఛత్రచామరదానంబు ♦ సలిపినట్టి
వాఁడు దేవసమానుఁడై ♦ వాసవాళి
యమున నివసించు ముదమున ♦ వసఘులార.

గీ. మహిఁ దటాకసభాదివ్య♦మంటపముల
సొబగు మీఱంగ నిర్మించు♦సుకృతి యిష్ట
కామధుక్పదవాసుఁడౌ♦గజరథాశ్వ
దాత దివినుండు వాహనో♦పేతుఁ డగుచు.

ఉ. దీను బహుశ్రుతుం ధరణి♦దేవు ననాథుని భక్తిఁ బ్రోచు నే
మానవుఁ డానరుం డనుప♦మానవిరించనవిష్టపంబునం
దా నివసించు విభ్రునకు♦ద్రివ్యయుతాలయ మిచ్చునేజనుం
డానరుఁడప్సరస్సహితుఁ♦డై దివియందమృతంబుగ్రోలెడున్.

గీ. ఎవ్వ రెట్టిదాన ♦ మిల నాచరించెద
రట్టిఫలము వార ♦ లందుచుందు
రనుచుఁ దెల్పి వ్యోమ♦యానస్వరూపంబు
వలుకఁ దొడఁగె మౌని♦వరసుతుండు.

సీ. హంసపారావత♦హయకేకికీరశు
నీకముఖ్యవిహంగ♦మాకరములు
తప్తసువర్ణము♦క్తామణిసిందూర
భాసమణిప్రభా♦భాసురములు
కమనీయకాంచన♦ఘుంటారవోపేత
ములు నవరత్నవి♦భూషితములు
నిత్యగీతోత్సవ♦నిరతగంధర్వాప్స
రోవనితామణీ♦సేవితములు
భానుకోటిసహస్రవి♦భావిభాస
మానములు బహువర్ణవి♦మానములు య
మాలయంబుసఁ గలపు మ♦హాత్ములారా
వాని గణియింప విధికైన ♦ వలను గాదు.

గీ. ఆపురంబున నున్నపు♦ణ్యాత్ము లంత
కాజ్ఞఁ దప్పుప్పకంబుల ♦ నధివసించి
సకలలోకవిచిత్రిద♦ర్శనకుతూహా
లాత్ము లై చరియించెద ♦ రనఘులారా.

క. ఆదండధరునిపురిఁ దటి
పాదపసుమభాసమాన♦పటిమళయుతశీ
తోదకహిమవాలుక పృ
ణ్యోదక యనులక్షణాఢ్యమున ♦ నొకనది దివ్యా.

సీ. ఆనదీతటముల ♦ హాటకోపమమూలు
పారావతపరిభా♦భాసురములు
సురుచిరమాయూర♦శుకపికకాంతులు
కుంకుమోదకరుచి♦సంకులములు
లాక్షారసపరిభా♦రాజమానంబులు
హారినీలరుచినిక♦రాస్పదములు
రమణీయతరనవ♦రత్నసమూహంబు
లలఘుసౌధంబులు ♦ గలవు వాని

నడుమ రాజిలు విపులవ♦నంబు నాగ
గరుడగంధర్వయక్షకిం♦పురుషకిన్న
రాప్సరోజనసిద్ధవి♦ద్యాధరాది
స్తవితముఁ గాంచితిని ముని♦శ్రేష్ఠులారా.

గీ. ఆవనంబున ధర్మిష్ఠు ♦ లైనవారు
లందఱు వసించి సంతతం ♦ బమ్మితనన్ని
భంబు వుణ్యోదకానలి ♦ లంబు గోర్చి
చును రమించెద రయ్య యో ♦ మునిఘులార.

గీ. కాన నెట్టిమహాత్ముల ♦ కైన శమన
సదనమున కేగకుండుట ♦ శక్య మగునె
మున్ను యమపురము కేగి ♦ చన్నపిదప
నెట్టిలోకంబులకు నైన ♦ నేగవచ్చు.

క. అన విని మౌనులు మునిసుతుఁ
గని యిట్లని పల్కి రంత ♦ కాలయమున కో
జనలోకంబున కంతర
మును దుష్కృతి సుకృతిమార్గ ♦ములు దెల్పు మనన్.

సీ. మునిసుతుఁ డిట్లని ♦ యెను మునివరులార
షష్టియోజనసహ ♦ స్రంబు గలదు
యమలోకమనుజలో ♦ కములకు నంతరం
బేమార్గములను దు ♦ ష్కృతులు సుకృతు
లంతకుపురమున ♦ కరిగెద రవి యేను
గాంచితి మీ కెఱుఁ ♦ గంగఁ జెప్పె
దను వినుం డియ్యెడ ♦ ధరణీసురఘ్నులు
గోవధకారులా ♦ కుటిలమతులు

కంటకాకీర్ణదుర్గమా♦ర్గములు శమన
దూతఘనపాశబద్ధులై ♦ పాతకములఁ
దలఁచుచును దుస్సహాహారయా♦తనల మొల్లి
లిచుచు యమలోకమునకుఁ బో♦యెదరు వేగ.

గ. తల్లిదండ్రుల భ్రాతృబాం♦ధవుల ధవుల
గురులఁ గన మాదరింపని♦కుటిలచిత్తు
లంతకాలయమునకు దు♦రంతధూమ
మార్గమున నేఁగుదురు మహా♦మానులార.

క. తనయేలిక కాప్తజనం
బున కపకారంబు సలుపు♦పురుషాధముఁ డే
గును దప్తవాలుకాయుత
ఘనతరమార్గమున నంత♦కాలయమునకున్.

సీ. కన్యామణుల నింద♦గావించువారలు
భూసురధనమున ♦ కాససేయు
పాపచిత్తులు మద్య♦పాయులు దేవస్వ
వృత్తిహారులు బాల♦వృద్ధదీన
ధనము దొంగిలినట్టి ♦ మనుజాధములు క్షేత్ర
దారాపహర్త ల♦ధర్మమతులు
నిత్యదయాశౌచ♦సత్యహీనులు దురా
చారులు సర్వభ♦క్షకులు శమన

భటమహాకాలపాశని♦బద్ధు లగుచు
రక్షకులు లేక పూర్వక♦ర్మముల మదిఁ ద
లంపుచును బోయెదరు ధర్మ♦రాజపురికి
దుర్గమం బగుఘనతమో♦మార్గమునను.

గీ. పిదప సుకృతుల సరణుల ♦ వేఱు వేఱఁ
దెల్పెద వినుండు మీర ల♦తిప్రియత్న
మున మహామునులార శ♦మనవినిర్మి
తంబు లై యొప్పు బంచవి♦ధంబు లగుచు.

గీ. ప్రథమ మగుమార్గ మతివిని♦ర్మలజలంబు
రెండవది తోయతుల్యమై ♦ యుండు సలిల
మగ్నమై ఫలవృక్షావ♦లగ్న మగుచుఁ
దనరు మూడవమార్గంబు ♦ దపసులార.

గీ. మానులార యన్న♦పానాఖ్యమునఁ జతు
ర్థాయనంబు దనరు♦నాయతనని
భం బనంగ నొప్పు ♦ బంచమమార్గంబు
సుకృతిజనులసరణి♦నికర మిదియ.

క. ఈసరణులచే ధర్మ్మని
వాసమునకుఁ బోయి పుణ్య♦వంతులు విపులో
ల్లాసమున భోగపరులై
యోసంయమివర్యులార♦యుండెద రచటన్.

వ. అని యివ్విధంబున సుకృతిదుష్కృతిమార్గంబు లెఱింగించి

న మునీంద్రులు భయచిత్తులై నాచికేతున కిట్లనిరి.

ఉ. ఓమునిరాజపుత్త్రి భవ♦దుక్తులఁ భీతి వహించె నెమ్మనం
బే మొనరించుకార్యమది ♦ యెయ్యది తెల్పుములోకభీతిక్ర
ద్భీమపరేతనాయకుని♦తీవ్రిముఖం బది యెట్లుసూతుమో
పేరిమ నెఱుంగఁ దెల్పుమని♦వేఁడినమౌనితనూజుఁడిట్లనున్.

గీ. మౌనివరులార వరసభా♦మంటపమున
ధర్మ్మవిదు లగుమునులమ♦ధ్యమున ధర్మ్మ
రాజు తారావృతుండైన ♦ రాజుభంగి
కొలువుదీరిచి యున్న న♦క్కొలువునకును.

క. శారదనీరదసారద
హారదరతుషారహార♦హారశరవరపా
టీరనిభాంగుఁడు గానవి
శారదుఁ డగునారదుండు ♦ సయ్యన వచ్చెన్.

ఉ. వచ్చినమౌనిఁ గాంచిసమ♦వర్తి మహార్ఘ్యముపాద్యమాసనం
బిచ్చి కరంబుమొగ్గిక్కు లిడి♦యిట్లనుస్వాగత మేమమహాత్మయా
పచ్చయమెల్లఁబోయెను భ♦వత్కృపచే గృతినై తిఁ
గాంచితిఁ
ద్వచ్చరణారవిందములు ♦ నారద గానకళావిశారదా.

గీ. సంయమీ నాదుజన్మంబు ♦ సఫల మయ్యె
ఫలిత మయ్యెను మత్క్రియా♦పరికరంబు
నేఁడు భవదీయపదనలి♦నీరజంబు

వలనఁ బొవసమయ్యె మ♦న్నిలయమహా.

గీ. పొనివరభవధీప్సితం♦బొనతిమ్మ
వేగమె యొనర్చెదను భవ♦దాగమనము
మమ్మఁ బోషించుటకుఁ గాదె ♦ మతియుతుండు
సేయుఁగద భక్తిచేఁ ద్వదీ♦ప్సిత మనంగ.

క. యమవాక్యము విని సురసం
యమి యిట్లను నీ వతిప్ర♦యత్నమ్మున స
ర్వమునిప్రదర్శనీయుఁడ
వు మహాత్ముఁడ వర్కపుత్రి ♦ పూతచరిత్రా.

ఉ. స్థావరజంగమాత్మకము ♦ సర్వజగంబున కొజ్జసేయఁగా
నీవు మహాసమర్థుఁడ వ♦నింద్యచరిత్రుఁడ విద్ధవేదవా
క్యావళిబోధితుండవు మ♦హోర్కసముద్యతివవ్యయుండవున్
గావున ధర్మ ని ర్బొగడఁ♦గా నహీనాశున కైన శక్యమే.

సీ. అని యివ్విధంబున♦నమరసంయమి సూర్య
సుతుఁడు సంభాషించు♦చును వసింప
గాంచనమణిమయ♦ఘంటానినాదనా
దితదిక్తటంబును ♦ విత్తదేవ
దుందుభిఘోషం బ♦నుందచామరకేతు
మండిత మొక్కవి♦మాన మెక్కి
ఐరావతారూఢుఁ♦డై దేవనాథుండు
విద్యాధరులు బుష్ప♦వృష్టిఁ గురియ

భూరిమణిమయభూషణ♦భూషితాంగి
యై గగనవీథిచే వాయు♦వేగ మలర
వచ్చుసాధ్వీమతల్లి యై ♦వస్వతుండు
చూచి గద్దియవలనఁ దా ♦ లేచి చనియె.

క. చని తూసాధ్వీమణి గ
న్నొని వందన మాచరించి ♦ కోమలియాజ్ఞం
గొని మురల వచ్చి సింహా
సనమునఁ గూర్చున్నపంక♦జాప్తసుతునితోఁ.

ఉ. నారదుఁ డిట్లు వల్కెను మ♦నంబున విస్మయముప్పతిల్లఁగా
నీరజబంధుపుత్త్రుఁడ వ♦నింద్యచరిత్రుఁడ వీవు దక్షిణా
శారమణుండ విజ్ఞగము ♦ సర్వము త్వద్వశవర్తి యయ్యెఁగా
ధీరజనాగ్రగణ్య యమ♦దేవ పురందరతుల్యవిక్రమా.

గీ. ఇట్టిత్రిలోక్యనాథుండ ♦ వీవు పుష్ప
కంబు గన్నొని సింహాస♦నంబు డిగ్గి
యేఁగుటకుఁ గారణం బేమి ♦ యెవఁతె వ్యోమ
యానమందున్న భామిని ♦ భానుతనయ!

వ. అని యివ్విధంబునం దెలియ నడిగిన నారదునకు ధర్మరా
జిట్లనియె.

ఈ. ఓనారదపుణ్యా
ఖ్యానం బిది వినుము భక్తి ♦ గడలుకొనంగా
మేను వివరింతు గుహ్యము

జ్ఞానపరీద మఘహరంబు ♦ జనశుభకరమ్ము.
గీ. మున్ను తేరితాయుగంబున ♦ మునికులేంద్రి
జనకుఁ డనుభూవరుఁడు గలఁ ♦ డనఘమూర్తి
యజ్ఞదానాదితత్పరుం ♦డనుపమాన
ధర్మగుణనిధి నిత్యస♦త్యవ్రతుండు.
గీ. ఆనరాధిపుఁ డొక్కిం♦తమైనఁ గోరిక
మాత్మ నుంచక యేలురా♦జ్యంబునందుఁ
బుడమి ఫలియించె బహుసస్య♦పూర్ణ యగుచు
దంపతుల్ ఫలయుక్తులై ♦ పెంపు గనిరి.
ఉ. ఆతనిరాజ్యమందునఁ బ♦యఃపరిపూర్ణము లయ్యె గోవ్రజ
త్యాతురభావ మించుకయు♦న్నైన జనావళి గానరాదు వి
ఖ్యాతవినోదులై సురవ♦రార్చనతత్పరులై మహావ్రత
వ్రాతసమేతులై నరులు ♦ వర్ధిలుచుందురుదేవసంయమీం
గీ. ఆజనకభూవరునికాంత ♦ యధికశాంత
దేవభూసురగురువరా♦తిథిసమర్చ
నాభిరత ప్రియవాదిని ♦ యధికధర్మ
వతియుఁ బతిభక్తిమతియు నై ♦ యతిశయిల్లు.
గీ. ఆర్తుఁడైన ధవుండు దా ♦ నార్త యగుచు
దుస్థుఁడై యున్న మిగుల సం♦తుష్ట యగుచు
నుండుఁ బతి భుజియింపఁ దా ♦ నొగి భుజించు
భర్త పవళింపఁ బిమ్మటఁ ♦ బవ్వళించు.

క. ఏవంవిధసాధ్వీగుణ
పావనమతి జనకరాజ♦సతిసతి మృతయై
యీవిధమున సురయానము
చే విబుధనుతాంఘ్రి యగుచుఁ ♦ జెలఁగుచుఁ దిరుగున్.

క. ఈవనితఁ జూచి శంకిలు
దేవవిభుఁడు శాపభీతి ♦ దీప్యత్సమనఃశ్రీవత్సము గురియింతు ర
హా విద్యాధరులు దేవ♦యానముమ్మోఁదక.

క. కావున నారద యేను భ
యావహమతి దీని కెదురు♦నరిగితి నిక్కం
బీవనిత యతిపతివ్రత
పావనగుణ యనుచు యముఁడు ♦ వలుకుచునుండన్.

సీ. ఆకాలమున భటు ♦ లర్కజుకడ కరు
దెంచి యిట్లని విన్న♦వించి రధిప
పాపు లనేకులు♦వచ్చి రెఱిఁగింపు
తద్దండనంబన ♦ ధర్మరాజు
దూతలార తదీయ♦దోషానుగుణనర
కాసీకమునఁ జేర్పుఁ ♦ డనఁగ వార
లట్లు కావింపఁగ ♦ నచ్చటఁ గనుగొంటి
నస్థిభక్షకుల జ♦ర్మాశనులను

శునకఖరమాంసభక్షకు♦లను మహోగ్ర
రక్తపానులఁ బూయక♦ద్దమతలస్థు
లను మహాతప్తసీసాంబు♦లను బిపాసఁ
గ్రోలువారల బహుపాప♦కుటిలమతుల.

గీ. సతుల వధియించి నట్టిదు♦ష్కృతిఁ బుళిందుఁ
డగుచు ధాత్రిని జనియించు♦నద్దురాత్మ
నకుఁ గిరాతులచే మని♦నాథులార
చావు గలుగును వలవదు ♦ సంశయంబు.

సీ. గురుతల్పగామి యై♦కుటిలచిత్తుఁడు జీవ
యోనిశతంబుల ♦ నుద్భవించి
పిమ్మట వ్యాధుఁడై ♦ యిమ్మహి జనియించు
గోవధఁ జేసిన♦క్రూరజనుఁడు
కాకయోనిని బుట్టి ♦ భీకరకర్ణశూ
లంబులచే మర♦ణంబు నొందు
జనకుఁ గూల్చినదురా♦చారుండు మాతంగుఁ
డగు నద్దురాత్మున ♦ కగును మృత్యు
వవనిదూరత్వమున మాతృ♦హత్యఁ జేసి
నట్టిపాతకి స్థావరం♦బై జనించు
చర్మకుండయి మిత్రవి♦శ్వాసహారి
శూలరోగంబుచే నీగ్లు ♦ సుజనులార.

గీ. భ్రాతృహత్యఁ జేయు♦పాతకి బహుజీవ
యోనులందుఁ బుట్టి ♦ యుగ్రపాత
శూలహతినిఁ జెందు ♦ సోదరి నణఁచిన
వాఁడు మేచ్ఛుఁడగుచు ♦ వసుధఁ బుట్టు.

గీ. వాఁడు మృతిఁ జెందు వ్యాఘ్రింబు♦వలనఁ గన్ని
యలను శిశువుల నడఁచిన♦యట్టిపాపు
లిలను బుల్కసులై జని♦యింతు రట్టి
వారలకుఁ దలగొట్టుచే ♦ వచ్చుఁ జూవు.

గీ. మార్జాలమును జంపు♦దుగ్ధనాథమునకు
శార్దూలజన్మంబు ♦ సంభవించు
పశుహత్యఁ జేసిన♦పాపులు పుల్కసు
లై జనియించెద ♦ రవనిధేను
వును వివత్సను జేయు♦జనుఁము మేషం బయి
పుట్టును గోడలఁ♦గొట్టువాఁడు
సారంగమై భువి♦జనియించు సుతహత్య
సలిపినజనుఁడు గీ♦శత్వమొందు

వవనిసురజనఘాతుకుఁ ♦ డగు నపుంస
కుండు మణులను దొంగిలు♦కుటిలచిత్తుఁ
డిలను ఖద్యోతమై జని♦యించుఁ గనక
హారి గర్దభమై పుట్టు ♦ ననఘులార.

పదపద్యకావ్యాలు
తెలుగు

భీష్మ చరిత్ర

వెన్గన్న, దగ్గు

బెజవాడ, వాణీ ముద్రాక్షరశాల యందు
ముద్రితం 1926

ఇది భీష్మ చరిత్ర.

98 పే

డెల్లపు డుద్భవించు నతి♦హీనముగాఁ బశుయోనులందునా
పల్లవనాభి మున్నుచును ♦ బాపులు బుట్టుము రీగతిం ధరన్.

చ. అని బహుపాపజన్మముల♦నన్నిటి నీగతిఁ దెల్పి వారి కి
ట్లనియెను నాచికేతుఁ డన♦ఘాత్మకులార సహస్రభోజనం
దను నల నారదుం డమగు♦ధన్యచరిత్రిము వింటి నేను గా
వున నెటిఁగించెదన్వినుఁడ♦భూతమహాద్భుతమావహిల్లఁగన్

క. నారదుఁ డిట్లను భానుకు
మారా నీదేహ మెన్న ♦ మహితాదితోఁ
దారరుచిఁ దేజరిల్లఁగ
నేరీతి మొగంబు వన్న♦హీనతఁ జెందెఁ.

గీ. ఏమికారణంబొ యెఱిఁగింపు ♦ మన విని
కాలుఁ డిట్టు లనియెఁ ♦ గడు రవాస్య
మపరికాశ్య మేరి♦కైన నీ వడిగిన
పగ్గి విను తదుత్త♦రంబు మౌని.

సీ. ఏనరు లజకేన♦వేశభక్తులు మహా
ధ్వరకర్మకర్తలై ♦ ప్రబలువార
లతులపాతివ్రత్య♦యుత లేతలోదరు
లిల శతాయుష్మంతు ♦ లేమనుజులు
ఆత్మతనుత్యాగ♦మర్థించి గంగాప్ర
వేశంబు గావించు♦విమలబుద్ధు

లేమహాత్ములు వారి ♦ నెంతయుఁ గన్గొన
కునికిమదాానన ♦ మొప్పుఁ గృష్ణా
* వర్ణమై యని తెల్ప దే ♦ వర్షి యెట్టి
కర్మమునఁ జెందుదురు నర ♦ కముల నమర
భావ మేకీయఁ గాంచెద ♦ రీవివేక
మివ్విధిని డెల్పు నాకు ది ♦ నేశపుత్త్రి.

వ. అని యివ్విధంబునం బ్రార్థించిన నారదునకు ధర్మరా
జిట్లనియె.

చ. వ్రతములొనర్చువారలుప ♦ వాసములంగృశియించువారుసం
తతనియమంబులం జలుపు ♦ ధన్యులుగాంతురు దేవభావమం
చితమతిచే నరుంధతి వ ♦ సిష్ఠు వటంబును లోఁ దలంచును
న్నతు లొకవేళ సాదువద ♦ నంబు గనుంగొనరయ్యనారదా.

క. ఏపారుభక్తిచే సూ
ర్యోపాసనఁ జేయుమాన ♦ వోత్తములు సతీ
శ్రీపతిభక్తులు సేరరు
నాపురి కేకాలమందు ♦ నారదమౌనీ.

గీ. మాసపక్షోపవాసులౌ ♦ పకొనివరులు
పరమచాందాయణవ్రత ♦ పరులు సత్య
వాక్యనిరతులు గారు మ ♦ద్వశులు నాదు
దేశ మెన్నఁడు చూడరు ♦ దివ్యమౌని.

---

* వర్ణమైయ్యెను—అని పూర్వముద్రణము.

గీ. ఏమహానుభావు ♦ లీశుపూజఁ దిరాత్ర
మైనఁ బంచరాత్రి ♦ మైన నుపవ
సించి సల్పుచుండు ♦ రంచితంబుగ వారు
మధ్వశగులు గారు ♦ మౌనినాథ.

సీ. గౌరీసపర్యను ♦ గావించువారలు
గలనైన నరకవ ♦ ర్గమును గనరు
వార్తాకభక్షార ♦ ఫలము లొదుంబర
మభిరతిఁ గ్రోలని ♦ యట్టివార
లధ్వరకర్తలు ♦ నస్మదీయాసన
మెన్నఁడుఁ గన్గొన ♦ రిది నిజంబు
మానవు లేమిధ ♦ ర్మమున దేవత్వంబు
గొనియెద రాధర్మ ♦ మును వచింతు

వినుము నారద యవిముక్త ♦ మును బ్రభాస
మును గనుంగొను మానవు ♦ లనఘమైన
దేవభావంబు గాంతురు ♦ దివమునను వ
సించెదరు జాహ్నవీతురు ♦ క్షేత్రగతులు.

గీ. పుష్కరపరివాస ♦ ముల నమరేశ్వర
క్షేత్రదర్శనంబుఁ ♦ జేయుజనులు
దేవభావ మమర ♦ దివిని గ్రీడింతురు
సుందియుంబు వలదు ♦ డెందమునను.

గీ. ఎవరు సంతతము మ♦హేశమహాకాళ
దర్శనమున మిగుల ♦ ధన్యు లగుదు
రమరభావ మమర ♦ నధివసింతురు వారు
శంకుకర్ణ కాల♦సలిలములను.

గీ. చంద్రివర్ణంబు గాంచిన♦జనులు దేవ
భావమున నుండుదురు రుద్ర♦పాదకనఖ
లేశ్వరులఁ జండముండుల♦నెలమిఁ గాంచు
మనుజు లండెవ రమరత ♦ *మౌనివర్య.

సీ. ఏమానవులు హాట♦కేశునిఁ గరకంఠ
గజదంతమును ‡గరిఁ ♦ గాంత్రు వార
లమరత్వ మందుదు♦రరుదుగ వైకుంఠ
శిఖరేశు నెవ్వఁడు గాం♦చినసుమతియు
దేవభావమును జెం♦దిరమేశపదమున
వసియించు జాహ్నవీ♦ద్వారమునను
సేతుసాగరమునఁ ♦ జెలఁగి స్నాన మొనర్చు
వారు సెందుదురు దే♦వత్వ మెవరు
మహిని మంత్రివాద♦మయ లోషధులసిద్ధు
లమరభావ మమర ♦ నామహీను
భావు లుండు రరయ ♦ వారల కిలఁ బువ
స్సంభవంబు లేదు ♦ సంయమీంద్ర.

---

*మౌనులార!—
‡కరిగాంచు—
} అని పూర్వముద్రణము.

క. ధర గంగాద్వారంబున
వరచంద్రేశ్వరమునందుఁ♦బంచత్వము నే
నరు లొందుదు రామనుజు ల
మరభావముఁ గాంతు రమర♦మానివరేణ్యా.

వ. మఱియు సిద్ధక్షేత్రంబున నానాపుణ్యోదకంబుల మృతు లగువార లమృతత్వంబు గాంతురు. చంద్రద్వీపంబున మదీయభూమిం గనుఁగొనువా రమృతత్వంబు గొందురు. చంద్రద్వీపంబును కిష్కింధాపర్వతంబును గనువార లమర త్వంబు నొందుదురు. వారలకు మదీయనిగ్రహంబు లే దని యెలుంగించిన నారదుంబు ధర్మరాజా యనేకధర్మం బుల మత్ప్రార్థితంబు లెఱుంగఁ దెల్పితివి నా కొకసంశ యంబు వొడమెఁ గాంతలధర్మంబులను వార లొనర్చు వ్ర తంబులను వేర్వేర నెఱుంగింపవలయు ననియడిగిన నా ర దునకు ధర్మరా జిట్లనియె.

క. నారద యేధర్మంబుల
నారులు నిరతంబు పూని♦నాకంబున నెం
తే రతి నుండుదు రట్టియు
దారసుధర్మములు దెల్పె♦ద న్వీను నిరతిన్.

క. ఏసతులు పూనుదురు ధా
త్రీసురగురుదైవభక్తి♦దృఢతరరక్తిన్

జేసి నిరంతర మాసతు
లోసంయమి దివమునందు♦నుండుదు రెపుడు.

గీ. ఆత్మభర్త తుష్టుఁ♦డై యున్న సంతుష్ట
యార్తుఁ డైన మిగుల♦నార్తి యు నగు
నట్టికామినికి సు♦రాలయం బగు గమ్య
మని తలంపు సంది♦యంబు వలదు.

క. ఏలలనామణి పతి కను
కూలయుఁ బ్రియవాదినియు న♦గుం దమితో స
ద్బాలారత్నమునకు వే
యేలా దుర్లభము ధాత్రి♦నెద్దియుఁ గలదే.

క. ఏకాంతభర్తృవాక్యము
నైకొను దైవతముగాఁగఁ♦గాంచుఁ బ్రిమోదం
బేకలికి వచ్చు పతిఁ గని
యాకామిని దివి వసించు♦నని యెఱుఁగింపఁ.

క. నారదుఁ డిట్లనియెను సా
ధ్వీరమణీవార్త♦దెల్పి♦తివి వింటి నిఁకం
గారుణ్య మెసఁగ గతవర
నారీధర్మములు దెలియ♦నాకుం జెపుమా.

చ. అన విని కౌలుఁ డిట్లను సు(శ్రీ)రర్షివరా గతభర్త యైనకా
మిని జితకోప యై రిపుల♦మిత్రులపై సమబుద్ధిఁ జేసి ధ

ర్మనిరతచిత్త యై సునియ♦మవర్జిత దానములందు సంతతం
బనితరబుద్ధి నిల్పి శుచి♦యైవసియించుట మేలు భూస్థలిన్.

గీ. భూసురాతిథిదేవతా♦పూజలందు
స్నానసంకల్పములయందు ♦ సంతతంబు
శ్రద్ధ గలిగి చరించిన♦రమణహీన
కాంతలకు నాకలోకసౌ♦ఖ్యంబు గలుగు.

గీ. పతలోదరి నిజభర్త ♦ నెవుసు ద్వేష
బుద్ధి నప్రియతరవాక్య♦ములను బలుకు
నట్టికాంతకు నారకం ♦ బగు గృహంబ
రెండవది యగుఁ గాలుని♦దండనంబు.

క. నారీధర్మము లివి యని
నారదునకుఁ దెల్ప విని మ♦నంబున ముద మిం
పారఁగ శమనాజ్ఞం గొని
ధీరోత్తములార మౌని ♦ దివికిం జనియెన్.

క. అని యమనారదవాదము
మునులకు నమ్మునిపుత్తుండు ♦ ముదమునఁ దెల్పన్
విని యుబ్బుచు నమ్మౌనులు
చనిరి నిజాశ్రమములకును ♦ జనవరమౌళీ.

సీ. వెండియు నాచికే♦తుండు మునీంద్రుని
ద్దాలకుఁ గని పల్కె ♦ దయవలిర్ప

కాశ్మీమంబులలో గృహస్థాశ్మీమంబు మే
లరయఁగ సకలదే(?)వర్షిభూసు
రాతిథిపిత్రపూజ ♦ లాచరింపఁగ బౌల
వృద్ధులఁ బోషింప ♦ వివిధభూత
తృప్తిఁ జేయంగ న♦దియె మూలకారణం
బఖిలకర్మాధార ♦ మనుచు మౌను
లనిగి కావున సకలవ♦ర్ణాశ్మీములు
లోపల గృహస్థుఁ డతిపవి♦త్రుండు వానిఁ
బోల రెట్టిసుకృతులును ♦ భూతలమున
ననిన నుద్దాలకుఁడు విస్మ♦యంబు నొందెఁ.

క. అని వైశంపాయనుఁ డ
జనమేజయనృపున కిట్టి♦సత్కథ దెలియ
వినుపించి చనె నిజాశ్మీమ
వనభూమికి నాత్మశిష్య♦వరపరివృతుఁ డై.

క. ఈకథఁ జదినవారికిఁ
బాకటబహుపుత్రపౌత్ర♦రాజ్యసుకీర్తుల్
శ్రీకైవల్యాప్తియుఁ
జేకుఱు నిహపరములందు ♦ సిద్ధము దలఁపన్.

ఉ. పండితసత్కవీంద్రజన♦పద్మనభోమణి సర్వమేదినీ
మండలనాయకోత్తమసు♦మంత్రిశిరోమణి కీర్తినిర్జితా

ఖండలతుండికాండశశి•కాంతమణీ జనదేవతామణీ
చండతరప్రభాతరణి • సద్గుణి వేంకటరాయధీమణీ.

మంగళమహాశ్రీ యనువృత్తము.

శ్రీకర జయాస్పద వి•శేషకవిపోషణ య
శేషగుణభూషణ మహావి
ద్యాకమల లోకహిత•దాన నగవర్యఘన
ధైర్య మృగరాజశౌర్యా
నాకపతిభోగ నలి•నానన ధనాధిపస
(?)మానఘనసంపద దయావా
ర్ధీ కమలలోచన సు•ధీ సచివసత్తమ వి
స్తీర్ణ జితకర్ణ గుణపూర్ణా.

గద్య. ఇది శ్రీరఘురామపదారవిందమరందపానమధుపాయ
మానమానస శారదానుగ్రహకటాక్షప్రసాదలబ్ధసరస
కవితాధురీధురంధర మల్లికార్జునపౌత్ర వేంకటనా
యక తనూభవ మల్లికార్జున యశోధారేయ
మిక్కిలి మల్లికార్జున నామధేయ ప్రణీతం
బైన నాచికేతూపాఖ్యానం బనుమహా
కావ్యంబునందు తృతీయాశ్వా
సము సంపూర్ణము.

శ్రీగోపాలకృష్ణపరబ్రహ్మణేనమః.